ఈ సంచికలో ....

కథలు

4. రాబందుల వేట — వి. సాయిబాబు.
26. గవ్వలాట — ఏ. పి. మోహన్‌రావ్.
42. మాయదారిలోకం — శ్యాంబాబు.
64. చిత్రమైన హత్యలు — సుజనశ్రీ.
90. నమ్మక ద్రోహి — వి. ఎస్. తెన్నేటి.
124. ప్రాణమున్న శవాలు — దివాకర్ల సన్యాసిరాజు.
156. వాంగ టోకెన్లు — శ్రీరాజ్.
180. పరలోకప్రాప్తి — రమణశ్రీ.

శీర్షికలు

13. అపరాధ పరిశోధన పోటీ - 90
23. పాఠకుల ప్రశ్నలు?
25. హోమ్ డెలివరీ.
35. ఈ నెల జోక్స్ — ఇమంది పార్వతి
54. సప్లిమెంట్ పోటీ-14 (ఫలితాలు)
59. మీ తీర్పు ఏమిటి?
73. అపరాధపరిశోధన పోటీ-88 (ఫలితాలు)
79. హంమేషా-హంగామా.
119. ఈ నెల జోక్స్-ఎన్. రాజు.
152. పాఠకుల పరిశోధన పోటీ.
175. లాయరు సలహాలు.
191. క్రైమ్‌లో తమాషాలు.
197. ముఖచిత్ర వ్యాఖ్యల పోటీ.
198. లేఖలు.

ఇంకా — చంద్ర కార్టూన్లు, చెప్తా వినండి,
జోక్స్, మరెన్నో ఆకర్షణలు!!

రాబందుల వేట

సాయిబాబు

స్టేషన్ నుండి బయటకొచ్చాను. రివ్వుమంటూ నాముం దొచ్చి ఆగిందో ఆటో. చేతిలోని సూటుకేసుల్ని సీట్లో పడేసి నేను కూలబడ్డాను.

డ్రైవర్ నావంక చూచాడు, ఇంజన్ స్టార్టుచేసి. "సత్యన్నారాయణపురం" అన్నాను.

ఆటో ముందుకు పరుగుతీస్తుంది.

నా ఆలోచనలన్నీ మా అన్నయ్య రవీంద్ర మీదున్నాయి. మా తల్లిదండ్రులు నా చిన్నప్పుడే అస్తమించారు. మా తండ్రి బ్రిటిష్ హయాంలో తిరుగుబాటునాయకునిగా పని చేసి, వాళ్ళ ఉచ్చుల్లో చిక్కకుండా తప్పించుకుంటూ బ్రిటిష్ వాళ్ళను దోచుకొనే పెద్ద బందిపోటు దొంగగా మారాడు.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రభుత్వం ఆదరించి పిలుస్తుందేమోనని, ఎదురుచూచాడు. ఊహూ! ఆదరించక పోగా బందిపోటు అంటూ తరిమికొట్టి కాల్చిపారేసింది. ఆ వార్త విని మా తల్లి గుండాగి చనిపోయింది. మేమిద్దరం దిక్కులేనివాళ్ళయ్యాము. ఆ తరువాత పొట్టకోసం దొంగలుగా మారాము.

ఇరవైయేళ్ళ వయస్సు అప్పుడు నేను స్మగ్లర్స్‌తో చేతులు కలిపి బొంబాయిలో స్థిరనివాస మేర్పరచుకున్నాను. స్మగ్లింగ్ వ్యాపారంలో నేను క్రిందనుండి పైకివచ్చాను.

ఇప్పుడు 'మిసా' చట్టం బడా స్మగ్లర్స్‌ని బొక్కలోకి తోస్తుంటే నేను మెల్లగా జారుకున్నాను.

నేను స్మగ్లింగ్ చేస్తూ పెద్దవాడ్ని అయితే మా అన్న రవీంద్ర మటుకు ఒకడి క్రింద కిరాయి రౌడీగా పనిచేస్తున్నట్లు తెలిసింది.

అందుకే నేను విజయవాడ చేరుకున్నాను. నేను స్మగ్

లింగ్‌లో సంపాదించిన డబ్బుతో ఏదైనా నిజాయితీ వ్యాపారం చేసుకుంటూ బ్రతకాలనుకున్నాను.

ఇకనుండి వాడు, నేను దర్జాగా బ్రతకాలి.

"సార్! ఏ వైపు పోనివ్వమంటారు" ఆటో డ్రైవర్ పిలుపుతో తేరుకొని "రైల్వేకాలనీ వైపు పోనివ్వు" అన్నాను.

పదినిముషాలలో మా అన్నయ్య ఉంటున్న ఫ్లాటు దగ్గరాగింది. దిగి డబ్బులిచ్చి పంపేసి సూటుకేసులను పుచ్చుకొని తలుపు దగ్గరకొచ్చి చూచాను.

తలుపుకు తాళంవేసియుంది. అది 'టైగర్' తాళం. రాయి పుచ్చుకుని గట్టిగా కొడితే దెబ్బకు వూడిపడుతుంది.

ఆ పనిచేస్తే ఎవరైనా ఏమన్నా అనుకుంటారేమోనని చుట్టూచూచాను. మా అన్నయ్య వుంటున్న ఫ్లాటు అన్నిటి కంటే దూరంగా ఎకాకిలాగుంటాన ఆ వైపు ఎవరు రావటం లేదు. అందులోను చీకటి పడుతూంది.

సూటుకేసులు ప్రక్కనపెట్టి, రాయి తీసుకొచ్చి నేననుకున్న పనిచేసాను. తాళం వూడింది.

తలుపుతీసి లోనకు అడుగుపెట్టాను. చీకటిగా వుంది. లైటు స్విచ్చి వెదికి నొక్కాను.

ఆ వెలుగులో బెడ్ మీదున్న దృశ్యాన్ని చూచి నిర్ఘాంత పొయ్యాను.

2

శవాకారంలో గుర్తించలేనట్లు పడియున్నాడు రవీంద్ర. మొఖం నల్లని రక్తపు పెచ్చుల్తో వుంది. చనిపోయి నాలుగు రోజులై వుండాలి. కుళ్ళువాసన రాకుండా ఖరీదైన సెంటు గుమ్మరించా రెవరో?

దగ్గరకెళ్ళి శవాన్ని పరీక్షించాను. ఏ విధమైన కత్తి, బులెట్ గాయాలులేవు. దెబ్బల వాపులు కనిపించాయి. బహుశ ఆహారపానీయాలు ఇవ్వనందునగాని చనిపోయి వుండాలి. వాడ్ని అంతగా చిత్రహింసలు పెట్టిన ఆ రాబందు లెవ్వరు? దేనికోసం వాళ్ళు అంతగా బాధించారు వాడ్ని.

రవీంద్రను చిత్రహింసలు పెట్టిన ఒక్కొక్క రాబందు పీకల్ని నులిపిపారెయ్యాలని పిడికిలి బిగించాను.

అంతలో నా ముక్కులు బిగదీసుకుపోయాయి. నాకున్న జబ్బు ఇది. ముక్కుల్లో టాన్సిల్స్ వుండటాన అప్పుడప్పుడు శ్వాస పీల్చుకోలేకపోతాను ముక్కు ద్వారా.

సూట్‌కేసులోనుండి రెండు పిల్స్ తీసి వేసుకుని విస్కీ త్రాగాను.

కొంతసేపటికిగాని ముక్కు ద్వారా శ్వాస తీసుకోలేకపోయాను.

తెల్లవారిందాక మా అన్నయ్య శవం దగ్గరే మౌనంగా గడిపాను. తరువాత దహనక్రియలు జరపటానికి తగిన ఏర్పాటు కోసం బయటకు నడిచాను.

3

"మీరేనా రవీంద్ర తమ్ముడు?" తియ్యని కంఠంతో పద్దెనిమిది, ఇరవై ఏళ్ళ వయస్సు మధ్యనున్న యువతి అంది. చూడ్డానికి నాజూకుగా, అందంగా వుంది.

"అవును" అన్నాను, ఆ యువతిని నిశితంగా పరిశీలిస్తూ.

"రవీంద్రని ఇంత త్వరగా అతని శత్రువులు చంపుతారని నేననుకోలేదు" చేతిగుడ్డతో కండ్లు వత్తుకుంటూ అంది.

ఆ యువతికి మా అన్నయ్య శత్రువు లెవరో తెలుసన్న మాట.

"రవీంద్ర శత్రువు లెవరో నీకు తెలుసా?" జేబులో నుండి సిగరెట్ తీసి వెలిగించాను.

"ఉహూ!" అని తలాడించింది.

''మరి 'రవీంద్ర శత్రువులు' అని ఎలా అన్నావు?'' పొగ పీలుస్తూ అడిగాను.

ఆ యువతి నా వంక చూచి చెప్పసాగింది.

"రవీంద్ర నాకు సినిమా థియేటర్‌లో పరిచయమయ్యాడు. మా పరిచయం గాఢంగా పెనవేసుకుపోయింది. నా కుటుంబ బాధల్ని గురించి తెల్సుకొని, జాలిపడి ప్రయివేటు స్టోర్‌లో సేల్స్‌గరల్‌గా పని ఇప్పించాడు. టౌన్ చివరనున్న పెద్ద భవనంలోనికి అప్పుడప్పుడు వెళుతుంటాడు. ఒక రోజు ఆ వేపునుంచి వస్తున్న నన్ను కల్సి 'ఈ వైపు మరెప్పుడు రామాకు, నీలాంటి అమాయక యువతులు ఇటు వస్తే రాబందులు తన్నుకుపోతాయి' అంటూ నన్ను హెచ్చరించి, త్వరలో వాళ్ళ అంతు తేలుస్తానంటూ గొణుగుతూ వెళ్ళిపోయాడు.

అతనన్న మాటలు నా కర్థం కాలేదు. కాని ఒకటి మటుకు నాకు స్ఫురించింది. రవీంద్రకు గిట్టరానివాళ్ళున్నారని నేను నిర్ధారణకొచ్చి నేను నా పని మీద వెళ్ళిపోయాను. ఇప్పుడింత ఘోరం నేను చూడాల్సి వస్తుందని నేనూహించలేదు" అని మండుతున్న రవీంద్ర చితివైపు చూస్తూ నిలబడింది.

"నీ పేరేమిటి?" అన్నాను సిగరెట్ పీకను విసిరివేస్తూ.

"రోజా" అంది.

అప్పుడప్పుడు కలుస్తుండమని చెప్పి, మా అన్నయ్య

దహనక్రియలకు తోడ్పడిన వ్యక్తులకు తగినంత డబ్బు ఇచ్చి, స్మశానంనుండి బయటకు వచ్చాను.

సరాసరి రవీంద్ర వుంటున్న ఫ్లాటుకొచ్చి, గది అంతా చెక్ చేసాను. బీరువా వెనుక వైపు డబుల్ బారెల్ రైఫిల్ కనిపించింది. తూటాల బాక్సు బీరువాలో దొరికింది. పాయింట్ ఫైవ్ రివాల్వర్ కూడా బట్టలక్రింద కనిపించింది. మాగజైన్‌లో నాలుగు బుల్లెట్స్ వున్నాయి.

రివాల్వర్‌ని కోటు జేబులో వేసుకొని, రైఫిల్ తూటాలతో లోడ్‌చేసి పరుపు క్రింద దాచాను.

గదికి తాళం వేసి, సెకండుహాండ్‌లో కొన్న 'జావా' మోటార్ బైక్ మీద టౌన్ చివరకు బయలుదేరాను, ఆ రాబందులను వెంటాడటానికి.

4

మోటార్‌బైక్‌ని చెట్లచాటున స్టాండువేసి, అరణ్యం లాగున్న చెట్లను తప్పించుకుంటూ భవనం వైపు వెళ్ళాను.

ఆ భవనం జమీందారుల భవనంలాగుంది. అది ఎత్తు ప్రదేశం మీదుంది. భవనం ముందు పచ్చికతో కప్పిన ఎగుడు దిగుడు దిబ్బల మీద ఇద్దరు వ్యక్తులు 'ఆల్సేషియన్ డాగ్'తో ఆటలాడుతున్నారు. ఆ భవనం సరిహద్దు ప్రాంతంలో అక్కడక్కడ కాపలా కాస్తున్న వ్యక్తులు నా కళ్ళబడ్డారు. నాకు ముందు పది గజాల దూరంలో చెరువులోకి రాళ్ళు విసురుతున్న వ్యక్తి కనిపించాడు. భవనం వైపు పరుగు తీయాలంటే ఆ వ్యక్తిని ముందు దెబ్బ తియ్యాలి.

తగిన ఆయుధంకోసం చుటూ కలియచూచాను. రెండు

అడుగుల కొయ్యముక్క కనిపించింది. దాన్నందుకుని, చెట్లు చాటుచేసుకుంటూ నడిచి, లేడిమీదకు దూకే చిరుతలా వంగి వేగంగా ఆ వ్యక్తి వైపు పరుగుతీశాను.

అడుగుల శబ్దానికి వెనక్కి తిరగబోయిన ఆ వ్యక్తి మెడమీద కొయ్యముక్కతో బలంగా బాదాను. చిన్నగా మూలిగి ఎగిరి నీళ్ళలో పడ్డాడు.

అదే వేగంతో రాకెట్‌లా భవనం వైపు పరుగెత్తాను.

దాదాపు భవనం దగ్గరకు చేరుకునేసరికి ఇద్దరు వ్యక్తుల్లో ఒకడు అరుస్తూ నా వెంటబడ్డాడు.

నేను మరింత వేగం హెచ్చించి భవనం తలుపులు తీసుకొని లోనకు జొరపడ్డాను. ఎటుపోవాలో తెలియక ఓ గదిలోకి వెళ్ళి తలుపుచాటున నక్కాను. చేతిలోవున్న కొయ్యముక్కను మరింతగా బిగిసిపట్టుకున్నాను, అవసరమైతే ఎదుర్కోటానికి.

నన్ను తరుముతూ వచ్చిన వ్యక్తి నా గురించి చెప్తున్నాడు.

"ఎలాగున్నాడు?" అని ఓ కంఠం అడిగింది. ఆ కంఠాన్ని ఎప్పుడో విన్నట్లుంది.

"సన్నగా, పొడుగ్గా ఉన్నాడు ఖాన్‌సాబ్."

ఖాన్?....యస్. మా అన్నయ్యతో తరుచుగా తిరిగేవాడు చిన్నప్పుడు. నేను బాగా పరిచయమే. 'ఇక ధైర్యంగా వాళ్ళ ముందుకు వెళ్ళొచ్చు' అనుకుని తలుపు చాటునుండి బయటకొచ్చి ప్రక్కగదిలోకి వెళ్ళాను.

"హల్లో ఖాన్ హౌ ఆర్ యూ?" అన్నాను ఖాన్ భుజం మీద తట్టి.

నన్ను తరిమిన వ్యక్తి నన్ను చూపించి "ఇతనే" అంటూన్నాడు.

ఖాన్ నన్ను గుర్తుపట్టాడు. కాని మాట్లాడలేకపోయ్యాడు. చిన్నగా నవ్వాడు.

ఆ గదిలో నలుగురు వ్యక్తులు 'బిలియర్డ్స్' ఆడుతున్నారు.

నేను అటువెళ్ళి సిగరెట్టు వెలిగించుకొని సోఫాలో కూర్చున్నాను.

గడ్డం మీసాలు పెరిగియున్న వ్యక్తి జాన్ అని, ఆ భవనానికి యజమాని అని గ్రహించాను. మిగతావాళ్ళు నగరంలో పేరుమోసిన వాళ్ళని తెలుసుకున్నాను.

నన్ను రవీంద్ర తమ్మునిగా తెల్సుకొని వాళ్ళు బిత్తర పోవటం నేను గ్రహించాను. నా గురించి ఇదివరకు వాళ్ళు మా అన్నయ్య ద్వారా వినివుండాలి.

అందరు పలకరింపుగా నవ్వారు.

నేను సీరియస్‌గా అన్నాను. "మా అన్నయ్యని చంపిం దెవ్వరు."

"మీ అన్నయ్యని చంపేంత ధైర్యవంతులు ఇక్కడ వున్నారా? అతని ఆరోగ్యం బాగోలేక చనిపోయి వుండాలి, అని మేమనుకుంటున్నాం" జాన్ వెకిలిగా నవ్వుతూ అన్నాడు, కొన్ని నిముషాల తరువాత.

"వాడు అనారోగ్యంతో చనిపోలేదని, ఎవ్వరో చిత్ర హింసలు పెట్టి చంపారని నాకు తెల్సు. వాడ్ని చంపిన రాబందుల పీకలు కత్తిరించి, వాళ్ళ నెత్తురులో స్నానం చేస్తా"నంటూ ప్రతిజ్ఞ చేస్తుండగా గుప్పున సెంటువాసన నాశికలకు తగిలింది.

ఆరోజు మా అన్నయ్య శవంమీద గుప్పురించిన సెంటు

ఇదేనని కనిపెట్టాను.

బాగా త్రాగిన యువతివచ్చి నా ప్రక్కన కూర్చుంది. ఆ యువతినుండే సెంటువాసన వస్తుందని గ్రహించాను.

ఈ యువతిని ఓ పట్టుపట్టితే నిజం బయటకు రావచ్చు అనుకుంటూ బయటకు నడిచాను, అందరికి "బ్యాడ్ డే" చెప్పి.

5

కాటిదగ్గర నక్కలా అర్ధరాత్రివరకు సెంటుపూసుకున్న యువతికోసం కాచుకున్నాను.

ఒంటిగంట ప్రాంతంలో ప్లిమత్‌లో బయటకొచ్చింది. మోటార్ బైక్ మీద వెంబడించాను.

పావుగంట తరువాత గాంధినగరంలోని తన బిల్డింగ్ లోనికి వెళ్ళింది.

ఐదునిముషాలు అక్కడ తచ్చాడాను. ఆ బిల్డింగ్‌లో ఇతరులెవ్వరు లేరని నిర్ధారణకొచ్చి, బైక్‌ను గోడవారగా పెట్టి, లోనకు జొరపడ్డాను.

అప్పుడే బాత్‌రూంనుండి బెడ్‌రూంలోకి వచ్చింది, నైట్‌గౌన్ వేసుకుంటూ. నన్నుచూచి భయంతో బిగుసుకుపోయింది.

"గుడ్‌నైట్ యంగ్‌లేడి. నాపేరు నాగరాజు. రవీంద్ర తమ్ముడ్ని" అంటూ పరిచయం చేసుకున్నాను.

ముఖంలోని భయాన్ని నవ్వుతో కప్పిపుచ్చుతూ "రండి" అని ఆహ్వానించింది.

నేను గోడవారగానున్న కుర్చీలో కూర్చున్నాను.

నైట్‌గౌన్ బటన్స్ పెట్టుకుంటూ అంది, "ఏం? పని మీద వచ్చారు."

అపరాధ పరిశోధన పోటీ-90

ఈ క్రింద కొన్ని ప్రశ్నలు, వాటి పక్కనే జవాబులు కూడా ఉన్నవి. మీరు సరియైనదని వూహించిన జవాబును, నెంబరు వారీగా ఒక (పోస్టుకార్డు సైజు) తెల్లకాగితంపై వ్రాసి, దానితో 75 పైసలు విలువగల పోస్టలు స్టాంపులు జతపరిచి పంపండి. ఆల్ కరక్టుగా పంపినవారికి ఒక్కొక్కరికి ఒక ఏడాదిపాటు పత్రిక లేదా సప్లిమెంట్ ఉచితంగా పంపుతాము.

దీనిలో ఎవరైనను పాల్గొనవచ్చును. ఒక్కొక్కరు మూడు కూపన్లకు మించి పంపరాదు. ప్రతి కూపనుకీ 75 పైసల పోస్టలు స్టాంపులు జతపరచాలి. స్టాంపులు వేటికీ అతికించకూడదు. ప్రతి కూపను వెనుక మీ పూర్తి చిరునామా, హోం. డె. సభ్యులైతే వారి నెంబరుకూడా స్పష్టంగా వ్రాయాలి.

మీ కూపనులు 30-1-'76 తేదీలోగా మాకు చేరాలి. ఫలితాలు మార్చి '76 నెల సంచికలో ప్రకటిస్తాము. *

1. గత నెలలో జల ప్రళయం తాండవం చేసిన పట్టణం ఇది__? (మద్రాసు, పాట్నా)

2. ఇతడు దేశానికి 'వెన్నెముక' అంటారు__? (రైతు, సిపాయి.)

3 ప్రజలలో శాంతిభద్రతలు గాపాడటంలో వీరి పాత్ర చాలా వుంటుంది__? (పోలీసులు, రాజకీయ నాయకులు.) 4. ప్రజలకు అక్కరలేనివి చెప్పేవాడు__? (పిచ్చివాడు, మూర్ఖుడు.)

5. దురాశాపరుల దుర్నీతులను బైలైపోయేది ? (ప్రజలు, దేశం.)

"మిమ్మల్ని చంపేద్దామని."

షాక్ తిన్నదానిలా వెనక్కు జరిగింది.

"నేనేం తప్పుచేసాను."

"మా అన్నయ్యని చంపిన వాళ్ళల్లో నీవు వున్నావు. దానికి నిదర్శనం నీ సెంటు" అంటూ శవంమీదున్న సెంటు గురించి చెప్పాను.

"నో, నేను లేను. జాన్ మురా.... ఉహూ నాకేం తెలియదు."

కుర్చీలోనుండి లేచి ఆ యువతి చెయ్యి మెలితిప్పాను. బాధతో గింజుకోసాగింది.

"నిజం చెప్పు లేదా చెయ్యి విరిచేస్తాను" అరిచాను.

"చెప్పుతా! జాన్ భవనంలో రహీద్ నా దగ్గరకొచ్చి సెంటు బాటిల్ ఇవ్వమన్నాడు. ఎందుకని నేనన్నాను. అండర్ గ్రౌండ్‌లో రవీంద్రగాడు చచ్చి మూడ్రోజులైంది. శవం వాసన వస్తూంది. శవం మీద సెంటు గుమ్మరించి వాడి ఇంట్లో పడేసి వస్తాం అని సెంటు బాటిల్ తీసుకుని వెళ్ళిపోయాడు. ఆ తర్వాత నాకేం తెలియదు," అంది.

ఆ యువతి చెయ్యి వదిలేసాను. ఆవిడ నిజం చెప్పుతుందని అనుకున్నాను.

"రహీద్ ఎక్కడుంటాడు?"

"హోటల్ శ్రీ ఏస్‌లో" అంది.

"ఎలా గుర్తుపట్టటం?"

"హోటల్‌లో ఎవర్ని అడిగినా చెప్పుతారు."

"నీ మాట అబద్ధమైతే మళ్ళీ నిన్ను వెంటాడి చంపుతాను" అని హెచ్చరించి బయటకు వచ్చేసాను.

తరువాత 'శ్రీ ఏస్' చేరుకుని, రహీద్ గురించి

కౌంటర్‌లో అడిగాను.

ఒంటరిగా కూర్చొని త్రాగుతున్న వ్యక్తిని చూపించాడు, కౌంటర్‌లోని వ్యక్తి.

తలూపి రహీద్ వైపు నడిచాను.

"రహీద్" పిలిచాను.

నావైపు చూచి అవునన్నట్లు తలూపాడు.

"నీతో రహస్యంగా మాట్లాడాలి."

కుర్చీలోనుండి లేచి హోటల్‌పైకి నడిచాడు. హోటల్ పైన ఎవరూ లేరు.

చెప్పు అన్నట్లు నావైపు చూచాడు.

నేనెవ్వరో చెప్పాను. వాడికి గుండాగినంత పనయ్యింది.

హోటల్ పైనుండి మెట్లవైపు పరుగెత్తబోయాడు. కాళ్లు మెలికవేసి పడగొట్టాను.

"రవీంద్రని చంపింది నువ్వేనా?"

భయంతో వణికిపోతూ అన్నాడు: "మాబాస్ రవీంద్రని బంధించి హింసించమంటే నేను, ఖాన్ గల్సి అతన్ని బంధించాము. దెబ్బలవల్ల చనిపోయి వుండాలి. నన్ను చంపకు....వాళ్ళు చెయ్యమన్నట్టు చెయ్యడం నా పని."

"మా అన్నయ్యను చంపటానికి తగిన కారణ మేమిటి?"
జేబులోనుండి బటన్‌నైఫ్ తీసి బ్లేడు తెరిచాను.

దాన్ని చూచి వణికిపోయాడు.

"అది నాకు సరిగ్గా తెలియదు. బిజినెస్ మాగ్నట్ నాగభూషణంగారి విషయంలో జోక్యం చేసుకున్నాడంటా"
మోకాళ్ళమీద కూర్చొని క్షమించమంటూ అరవసాగాడు.

నాలో కోపం, కసి తారస్థాయి నందాయి. అరుస్తున్న

వాడి నోరు మూసి, నైఫ్‌తో చకచకా నాలుగుపోట్లు పొడిచాను. గుండె పట్టుకుని, గ్రుడ్లు తేలేసి వెనక్కి పడి ప్రాణాలు వదిలాడు.

నైఫ్ కంటిన రక్తాన్ని వాడి చొక్కాకు తుడిచి హోటల్ నుండి బయట కొచ్చాను.

6

మరునాడు రాత్రి ఎనిమిదింటికి నాగభూషణం ఇంటికి బయలుదేరాను. బిజినెస్ మాగ్నెట్ నాగభూషణం అడ్రస్ కనుక్కోటానికి నేనంత కష్టపడ నక్కర లేకపోయింది.

నాగభూషణం ఇంటి దగ్గరకు చేరుకున్నాను.

ఆధునికమైన పెద్ద బిల్డింగ్ అది. లోన చాలాకార్లు పార్కుచేసి వున్నాయి.

లోన ఏదో పార్టీ జరుగుతుందిలాగుంది. మ్యూజిక్, అరుపులు వినిపిస్తున్నాయి.

సిగరెట్ త్రాగుతూ ఓ ప్రక్కగా నిలబడ్డాను.

కొంతసేపు గడిచిన తరువాత పెద్దసైజు కారు వచ్చి ఆగింది. అందులోనుండి ఎర్రగా దబ్బపండులాగున్న నడి వయస్కుడు దిగాడు. అతని భార్య కాబోలు అతనితో పాటు దిగింది.

బిల్డింగ్‌లోనికి అడుగు పెట్టటంతోనే పెద్దగా తిట్టుతూ, అరవసాగాడు.

నేను బిల్డింగ్ దగ్గరకు చేరుకుని వినసాగాను.

"పదినిముషాలు కొంపలో లేకపోతే చాలు. ఈ వెధవ మందను వేసుకుని ఇంట్లో గోల" అంటూ కూతుర్ని సంబోధిస్తూ అరవసాగాడు.

బహుశ కూతురు సొసైటీ లైఫ్‌కి అంకితమైన ప్రాణి

కాబోలు అనుకున్నాను.

పదిహేను నిముషాలు అరవగా లోననుండి జంటలుగా యువతి యువకులు బయటకొచ్చి, గొణుగుతూ తమ కార్లెక్కి వెళ్ళిపోసాగారు.

అర్ధగంట తరువాత ఆ బిల్డింగ్ ప్రశాంతంగా వుంది.

నేను మరో సిగరెట్టు పెదవుల మధ్య ఇరికించి లోనకు నడిచాను.

సోఫాలో కూర్చున్న నాగభూషణం భార్య నన్ను చూచి "ఎవరు కావాలి?" అడిగింది.

"నా గ భూ ష ణ ం కావాలి" అన్నాను సోఫాలో కూర్చుంటూ.

"ఎందుకు?" అంది.

"బిజినెస్ వ్యవహారాలు మాట్లాడాలి" సిగరెట్ వెలిగించుకుంటూ అన్నాను.

ఆవిడ గొణుక్కుంటూ వెళ్ళి చెప్పింది.

నాగభూషణం వచ్చాడు. నా కెదురుగా నిలబడి "ఎవరు నువ్వు? నాతో ఏమిటి పని?" అంటూ చిరాకుగా అరిచాడు.

నేను చిరాల్న లేచి "నాగభూషణం.... రవీంద్ర హత్య విషయంలో నీచేయి వుంది. నేను ఎవర్నో నీకు తెలియాలి అంటే.... జాన్‌కి ఫోన్‌చేసి కనుక్కో...." అని నాగభూషణం చెంపను డప్పులాగా వాయించి "పరిచయస్థుడిగా నా మొదటి బహుమానం" అంటూ బయటకొచ్చాను.

నాగభూషణం చెంపపట్టుకొని, ఫోన్‌చేయటం గమనించి నవ్వుకున్నాను.

ఇకనుండి నేను వళ్ళు దగ్గరపెట్టుకొని సంచరించాలి. నిద్రపోతున్న రాబందును లేపాను.

7

ఆ మరుసటిరాత్రి ఇద్దరు రౌడీలు నేనుంటున్న గదిలోనికి అడుగుపెట్టారు.

అడుగుపెట్టిన వాళ్ళు శిలాప్రతిమల్లా నిలబడిపోయారు, నా చేతిలోని డబుల్ బారల్ రైఫిల్ చూచి. నేనంత క్విక్ గా అలర్ట్ గా వుంటానని వాళ్ళు వూహించి వుండరు.

రైఫిల్ తిప్పి వాళ్ళ కడుపులో నాలుగు పోట్లు పొడిచాను శాంపిల్ గా. వాళ్ళు కిక్కురుమనకుండా బయటకు నడిచారు.

మరుసటి ఉదయం నదివైపు వెళ్ళి డీజెల్ లాంచీ ఎక్కి అమరావతి వెళ్ళి, చీకటి పడేవేళకి అదే లాంచీలో తిరిగి వచ్చాను.

ఎందుకయినా మంచిదని కొంతసేపు ఆగి వెళ్లుదామను కొని లాంచీలోనే సిగరెట్టు వెలిగించుకుని కూర్చొన్నాను.

లాంచీ మనుషులు లాంచీని వడ్డున కట్టేసి వెళ్ళి పోయారు.

అర్ధగంట ఆగి ఇక ప్రమాదమేమీ లేదనుకుని దిగ టానికి సిద్ధమయ్యాను.

"ధన్" మంటూ బులెట్ నా ప్రక్క నుంచి దూసుకు పోయింది. ఎగిరి ప్రక్కనపడి జేబులోనుండి రివాల్వర్ తీసాను.

"మిస్టర్ నాగరాజు! మర్యాదగా లొంగిపో, మా బాస్ క్షమించి వదిలేస్తాడు. లేకపోతే మీ అన్నకు పట్టిన గతే నీకు పడుతుంది" ఆ గొంతు ఖాన్ గాడిది. వాడ్ని ఆఖర్ని చిత్రవధ చేసి చంపాలి అనుకున్నాను.

ఎంతకి సమాధానం చెప్పకపొయ్యేసరికి కోపంతో లాంచీ మీద కాల్పులు సాగించారు. బులెట్స్ చెక్కలో

దూరసాగాయి. నేను మౌనంగా రివాల్వర్ పట్టుకుని కూర్చున్నాను. వున్న రివాల్వర్‌లో నాలుగు బుల్లెట్స్ వున్నాయి. వాటిని వృధా చేయటం నా కిష్టంలేదు.

ఓ రౌడీ లాంచీ ప్రక్కనుండి నక్కి, నీళ్ళల్లోకి దిగి ఈదుతూ వచ్చి లాంచీ ఎక్కి నిలబడ్డాడు. దొంగ చాటుగా వచ్చి నన్ను దెబ్బతీయాలని వాళ్ళ పథకం. నేను అలాంటి వాటిల్లో ఢక్కా, ముక్కా తిన్న రకం.

గురిచూచి ట్రిగ్గర్ నొక్కాను. గుండు దూసుకెళ్ళి వాడి గుండెలో దిగబడింది. అరుస్తూనే నీళ్ళల్లో పడ్డాడు.

మిగతావాళ్ళు భయపడ్డారు. నన్ను గెలవటం అసంభవం అనుకొని తమ కార్లో కూర్చొని, వద్దనున్న నా మోటర్ సైకిల్ని నీళ్ళలోనికి త్రోసి, బాక్ చేసుకుని వెళ్ళిపొయ్యారు.

మోటార్‌సైకిల్ లోతుగా వున్న నీళ్ళలో పడి మునిగి పోయింది.

నేను కసిగా పండ్లు నూరాను.

8

సాయంత్రం ఆరుగంటలైంది.

నాగభూషణం కట్టిస్తున్న ఏడంతస్థుల హోటల్ దగ్గర కెళ్ళాను. చివరి అంతస్థులో ఎవరితోనే మాట్లాడుతున్నాడు. నన్ను చూచి దిగసాగాడు.

నేను వేగంగా ఐదో అంతస్థు చేరుకునేసరికి నాగ భూషణం నాకు ఎదురుపడ్డాడు. నన్నుచూచి ఆగాడు.

"పెద్దమనుష్యుల్తో మాట్లాడుతున్నాను. వాళ్ళ దగ్గర నన్ను కొట్టి అవమానిస్తావేమో నని వస్తున్నాను" అని సిగార్ వెలిగించుకొని "నీ అన్నయ్య నాతో చెడుగా ప్రవ ర్తించి ప్రాణాలు కోల్పోయాడు. నీవు అలా కాకుండా లక్షరూపాయలిస్తాను. తీసుకొని వెళ్ళిపో."

"నాగభూషణం....నన్ను డబ్బుతో కొని, నన్ను ఏమా ర్చుదామనుకుంటున్నావేమో? అదేం కుదరదు. మా అన్న య్యను పొట్టను పెట్టుకున్న రాబందుల ప్రాణాలు తియ్యందే నేను నిద్రపోను. ఇక డబ్బుకు నాకు కొదవలేదు. నేను బడా స్మగ్లర్ని. నాతో కయ్యం పెట్టుకున్న ఆఫీసర్స్ని ఎందర్నో యీ చేతుల్తో పాతిపెట్టాను. మా అన్నయ్యని చంపటానికి తగిన కారణం చెప్పు," అన్నాను కోపంగా.

"నా విషయంలో తలదూర్చి నన్ను బ్లాక్ మెయిల్ చేస్తుంటే.... నేను, జాన్ కల్సిచేసే వ్యాపారం గురించి పోలీసులకు చెప్పుతానంటూ" అంటూ వివరంగా చెప్పాడు.

నేను శ్రద్ధగా విన్నాను.

అంతా చెప్పి తిరిగి అన్నాడు.

"నాగరాజూ, మా విషయంలో జోక్యం కల్గించుకో కుండా వుండు. మాతోపాటే....నీకు అన్నయ్య లేడనుకో" అని నాగభూషణం అంటుంటే మండిపోయింది నాకు. పిడికిలి బిగించి కడుపులో గుద్దాను.

"యూ బ్లడీ రాస్కెల్! మా అన్నయ్యని చంపించింది గాక నన్ను లోబరుచుకో చూస్తావా?" అంటూ కొట్టిన దెబ్బ లకు స్పృహ కోల్పోతున్న నాగభూషణాన్ని ఎత్తిపడేసాను క్రిందకి.

ఐదో అంతస్థునుండి అరుస్తూ రోడ్డుమీద పోతున్న కారుమీద పడ్డాడు. ఇక అతన్ని బ్రతికించటం దేవుడితరం కూడా కాదు, అనుకుంటూ దిగి జనంలో కల్సిపోయాను.

అప్పటికే పోలీసులు, అంబులెన్స్ అక్కడకు వచ్చాయి. పోలీసులు బిల్డింగ్ మీదకు పరిగెత్తసాగారు.

తర్వాత సిటీకి వచ్చి పోలీసులకు ఫోన్ చేసి, జాన్

భవనం గురించి చెప్పి, చేతినిండా పని తగులుతుందని హెచ్చరించి నా ఫ్లాట్‌కు వెళ్ళాను.

9

మరుసటి ఉదయం పేపర్లో పోలీసులు జాన్ని అరెస్ట్ చేసి వ్యాను ఎక్కించటం....అతని ముఠా పట్టుబడటం....దొంగనోట్లు....దొంగ బంగారం....వ్యభిచారం చేస్తున్న పెద్దమనుషుల వివరాలు....మత్తుపదార్థాలు.... బ్లూఫిలిమ్స్ మొదలగు ఫోటోలతో నిండి వుంది పేపరు.

ఆ పేపరు చదివి బిగ్గరగా నవ్వుకున్నాను. అయితే ఖాన్‌గాడు పోలీసులకు చిక్కలేదన్నమాట.

ఖాన్‌గాడి కోసం ఆ రోజు విజయవాడలో గాలించాను.

రాత్రి ఏడు గంటలకు బార్‌లో కనిపించాడు. నన్ను చూచి పరుగు తీశాడు.

నేను పెద్దసైజు జిన్ బాటిల్‌కొని వాడివెంట పడ్డాను.

వాడు కృష్ణా బారేజ్ వైపు వెళ్ళాడు. ఇసుకలో దిగి నడవసాగాడు. ఎక్కువగా త్రాగివుండడంవల్ల పడిలేస్తూ పోతున్నాడు.

బారేజ్‌కి రైలు బ్రిడ్జికి మధ్య ఇసుకలో కూలబడి శరుణ పాతాలు వల్లించసాగాడు, నా కాళ్ళు పట్టుకొని.

నేను కోటులోనుండి బాటిల్ తీసాను. కొంచెం త్రాగి. ఖాన్ నోటికి అందించాను. కొంచెం త్రాగి చాలన్నట్లు తలూపాడు. నేను బలవంతంగా త్రాగించాను, బాటిల్ మొత్తాన్ని. ఊపిరి ఆడక కక్కసాగాడు. వాడ్ని నీళ్ళవైపు తీసికెళ్ళి నీళ్ళలో తల ముంచాను. ఉక్కిరి బిక్కిరియై తన్నుకోసాగాడు.

వాడితలను నీళ్ళనుండి బయటకు తీసాను. గాలి

పీల్చుకుని స్థిమితపడేలోపు సీసాతో తల మీద బాదాను. తల పగిలి నెత్తురు కారసాగింది. వాడి తలతోపాటు నా చేతి లోని సీసా కూడ పగిలింది కత్తుల్లాగా. నా అదృష్టానికి మురిసిపోయి కత్తుల్లాంటి గాజు సీసాతో వాడి గుండెలో కసిగా ఇష్టమొచ్చినట్లు పొడిచాను.

ఖాన్‌గాడి ప్రాణాలు ఎగిరిపోయాయి. నా కసి చల్లారింది.

రైలుబ్రిడ్జి వైపు తిరిగి హుషారుగా నడవసాగాను.

జేబులోని రివాల్వర్ బరువనిపించింది. తీసి నీళ్ళలోకి విసిరాను. అంతలో నా ముక్కులు బిగదీసుకుపోయాయి. జేబులు వెదికాను. పిల్స్‌సీసా లేదు.

నాకు శ్వాస ఆడటం లేదు. ముక్కుద్వారా నోటితో పీల్చసాగాను. కళ్ళు తేలిపోసాగాయి. స్పృహ తప్పి అలాగే పట్టాలమీద పడిపోయాను. ఎక్కడో లీలగా రైలు కూత వినబడింది. ★

క్రొత్తగా పెళ్ళయిన యువకుడు, ఒక ముసలాయనతో గర్వంగా చెప్పుతున్నాడు-

"మా ఆవిడ నవ్వితే, బుగ్గలు సొట్టలు పడతాయండీ!"

"మా ఆవిడ నవ్వితే ముఖమంతా సొట్టలు పడతాయి తెలుసోయ్!" అన్నాడా ముసలతను తాపీగా.

—వి. సౌందర్‌రాజన్, తాడేపల్లిగూడెం.

పాఠకుల ప్రశ్నలు

ఎస్. కమలాకరరావు, నిజామాబాద్.

మీ బుట్టాసురుడు ఇకమీదట నా ఉత్తరాలు మ్రింగితే, ముక్కలు ముక్కలుగా నరికి, మూటకట్టి, మూసీనదిలో పారేస్తాను—?

ఆ పనేదో వాడే చేస్తున్నాడు కదా! ఆమాత్రం దానికి మీరు ఇంతదూరం రావాలా?

మిస్. శ్యామలాజ్యోతి, కందకుర్తి.

అన్నయ్యా! వెంకటేశ్వర దేవుడిని దర్శించటానికి వెళ్ళుతున్న ప్రజల సంఖ్య రోజు-రోజుకి పెరిగిపోతుంది. భక్తుల సంఖ్య ఎక్కువవుతున్నట్టా? లేక పాపాత్ములు ఎక్కువవుతున్నట్లా?

రెండూ కాదు. ప్రజలు పెరిగే తమ కష్టాలను కనీసం ఆ దేవుడైనా వింటాడేమో, మొరపెట్టుకుందామని వెళ్తున్నారు.

ఎస్. రామచంద్రాచారి, ఖుదావందపూర్.

రూపవతి—గుణవతి. వీరిలో ఎవరిని పెళ్ళిచేసుకోవాలి?

రూపం వుంటే చాలదు, గుణం కావాలి. గుణంలేని ఇల్లాలు ఆ సంసారాన్ని నరకప్రాయం చేస్తుంది. రూపం లేనంతమాత్రాన సంసారజీవితానికి వచ్చేనష్టం ఏమీ లేదు.

శాంతిశ్రీ, రుద్రంపూర్.

శ్యామ్‌జీ! నాగరికత దశలో కూడా మానవుడు ఇంకా అనాగరికంగా ప్రవర్తిస్తాడట. ఎలాగో వివరించండి?

ఎదుటివాడి బాధను తన వినోదంగా మార్చుకుంటున్నాడు నేటి నాగరికుడు. అంతకంటే నిదర్శనం ఏం కావాలి!

ఏ. ఎన్. ముకుల్, విశాఖపట్టణం-14.

శ్యామ్‌జీ! నేను ఒక కథ, కొన్ని జోక్స్ పంపించాను. కథ తిరిగి వచ్చింది. కాని జోక్స్ రాలేదు—?

కథలు త్రిప్పిపంపడం జరుగుతుంది. కాని జోక్స్, అలా పంపడం కుదరదు. జోక్స్ ప్రచురణ కాకపోతే సరాసరి 'చెత్తబుట్ట'లోకే వెళ్తాయి.

టి. ఎస్. ఎన్. రావ్, రూర్కెలా.

శ్యాంగారూ! తియ్యగా మాట్లాడుతూ వెనక గోతులు తీసే మనుష్యులతో ఎలా మెలగాలి?

చేతనైతే వారి గోతులలో వారినే పడేటట్లు చేయాలి. లేకపోతే ఆ గోతులకు బహుదూరంగా పారిపోవాలి.

ప్రేమ్-వీణా వినయకుమారి, రుద్రంపూర్.

ప్రేమకు నిజమైన నిర్వచనం ఏమిటండీ?

ప్రేమను మీలోనే దాచుకున్నారు. మీకే తెలియని నిజం నాకెలా తెలుస్తుంది.

కలువశ్రీ, కందుకూరు.

నేను సంవత్సరంపాటుగా ప్రతి పోటీలో పాల్గొంటున్నాను. కాని నేనింతవరకు ఒక్క బహుమతి కూడా గెలుపొందలేదంటే నాకే ఆశ్చర్యంగా వుంది—?

మీ మాటలు మాకూ ఆశ్చర్యంగానే వున్నాయి. పోటీలలో వందలాది పాఠకులు పాల్గొంటున్నారు. అందరికీ బహుమతులొస్తే అది పోటీ ఎలా అవుతుంది? ★

"హోమ్ డెలివరీ"

"హోమ్ డెలివరీ"సభ్యులకు నెలనెలా పత్రిక మరియు సప్లిమెంట్ రెండూ కలిపి రు. 5/- లకే వి. పి. ద్వారా పంపబడతాయి. నేడే మీరూ సభ్యులుగా చేరండి.

1. 'హోమ్ డెలివరీ' సభ్యత్వము పొందటానికి మీరు రు. 3/-లు పంపవలసి వుంటుంది. పైకం మనియార్డరు ద్వారాగాని, పోస్టలు స్టాంపులుగాని పంపవచ్చును. సొమ్ము చేరగానే మీకు సభ్యత్వము కార్డు అందజేయబడుతుంది.

2. సభ్యులకు పత్రిక మరియు సప్లిమెంట్ రెండూ కలిపి రు. 5/- లకే ప్రతినెలా వి. పి. పి. ద్వారా పంపబడతాయి. మీ ఇంటిదగ్గరనే పోస్టమెన్‌కు రు. 5-20 పై. లు (మనియార్డరు రుసుముతో సహా) చెల్లించి, కాపీలు పొందవచ్చును. కాపీలు మీకు త్వరితంగా, గ్యారంటీగా చేరుతాయి. పోస్టులో పోయే సమస్య ఎంతమాత్రం లేదు.

3. కాపీలు మీకునెలనెలా రెగ్యులర్‌గా పంపబడతాయి. ఎప్పుడైనా వి. పి. త్రిప్పితే మీ సభ్యత్వం రద్దవుతుంది. మీ చిరునామా మారినప్పుడల్లా ముందుగా తెలుపవచ్చును.

4. సభ్యులకు ఏవైనా పాత కాపీలు కావలిస్తే వాటి అసలు ధరకే వి.పి.ద్వారా పంపుతాము. ఎక్కువకాపీలు కావలసిన వారికి కొంత కన్సెషన్ కూడా లభిస్తుంది.

5. చిన్నచిన్న ఏజంట్లు, లైబ్రరీలు కూడా యీ స్కీమ్ ద్వారా తమకు కావలసినన్ని కాపీలు తెప్పించుకోవచ్చును. సభ్యత్వ రుసుము ప్రతి సెట్టుకు రు. 3/-లు చొప్పున పంపాలి. ఇప్పటికే వందలాది పాఠకులు సభ్యులుగా చేరారు. మీరూ చేరండి.

రాత్రి పన్నెండయింది.

రోడ్లు నిర్మానుష్యంగా వున్నాయి. అక్కడక్కడ వీధి దీపాలు మాత్రం వెలుగుతున్నాయి. ఒకటీ, అర, రిక్షాలు సవారీల్ని వేసుకొని రివ్వుమని నడిరోడ్డున దూసుకుపోతు న్నాయి. వీధుల మొగలలో పాన్ దుకాణాలు మాత్రం తెరచివున్నాయి.

బీటు కానిస్టేబుల్ కామేశం లాఠీ ఊపుకుంటూ నడు స్తున్నాడు. మనుషులంటే కామేశానికి భయంనాస్తి. భూతా లంటే జాస్తి.

"బాబోయ్! నన్నన్యాయం చేశారయ్యోయ్!! నా డబ్బంతా కాజేశారయ్యోయ్!!!" ఏడుస్తూ, అరుస్తూ, వీధిలో దొర్లాడు తున్న మనిషికేసి నడచాడు కామేశం.

"ఏయ్! ఏయ్! ఎవరునువ్వు? ముందు పైకిలే!" అరచాడు కామేశం అధికారికంగా.

దొర్లాడుతున్న మనిషి లేచి నిలుచున్నాడు. కామేశాన్ని చూచి బిక్కచచ్చిపోయి మౌనంగా చూడసాగాడు.

"ఏమయింది?" అడిగాడు కామేశం.

"నా డబ్బు కాజేశారు!" చెప్పాడతను.

"ఎవరు?"

"తెలీదు. జూదానికి రమ్మన్నారు. వెళ్ళాను. ముందు గెలిచాను. తర్వాత ఓడిపోయాను" ఏడుస్తూ చెప్పాడు.

"ఎంతపోయింది?"

"పదివేలు!"

అంత మొత్తం మాట వినగానే కామేశానికి గుండె గుభిల్లుమంది. ఆ ఏరియా అతనికి తెలుసు. అక్కడక్కడా గాంబ్లింగ్ డెన్‌లున్నాయి. ఈమధ్య ఐదారుసార్లు రైడ్

చేశారు. కానీ ఎవ్వరూ చిక్కలేదు. ఆ ఇల్లు చూపించమని అడిగి, వెళ్ళి జూదగాళ్ళను పట్టుకొని తన్ని డబ్బు ఇప్పిద్దామనుకున్నాడు ముందు. మళ్ళీ కాస్త అనుమానం వేసింది. అలాంటి చోట్లకు ఒంటరిగా వెళ్ళడం ప్రమాదమని తెలుసుగూడా. కాసేపు తటపటాయించాడు. ఆ తర్వాత ఒక నిర్ణయానికి వచ్చి, "నాతో స్టేషనుకురా! అంతా ఇన్‌స్పెక్టరు గారితో చెప్పు, కావలసిన సాయంచేస్తారు!" అన్నాడు.

కామేశం, ఆగంతకుణ్ణి వెంటబెట్టుకొని వెళ్ళాడు. ఇన్‌స్పెక్టర్‌గారు, ఎవరితోనో ఫోన్లో మాట్లాడుతూ వున్నాడు. ఫోన్ పెట్టాక, కామేశం అంతా చెప్పాడు.

"నువ్వెళ్ళు. ఇతని సంగతి నేను చూస్తాను!" అన్నాడు ఇన్‌స్పెక్టర్.

కామేశం లాఠీ ఊపుకుంటూ వెళ్ళిపోయాడు.

ఇన్‌స్పెక్టర్ అతని కథంతా ప్రశ్నల వర్షం కురిపించి రాబట్టాడు. ఆగంతకుడు తనది వరంగల్లనీ, పేరు యాదగిరనీ, ఆ వూళ్ళో పేరు పొందిన జూదగాడ్ననీ హైద్రాబాద్‌లో ఎక్కువ డబ్బుపెట్టి ఆడుతుంటారనీ తెలుసుకొని, ఒక లక్ష అన్నా పోగుచేసుకుందామన్న ఆశతో వచ్చాననన్నాడు.

"పేకాటేనా మీరాడింది?" అడిగాడు ఇన్‌స్పెక్టరు.

"కాదు సార్! గవ్వలాట."

"వాళ్ళు నిన్ను మోసంచేశారని ఎలా చెప్పగలవ్?"

"నేనెప్పుడు గవ్వలువేసినా రెండూ, మూడు పడుతున్నాయి. వాళ్ళు ఎవరువేసినా, పన్నెండుకు తగ్గకుండా పడతాయి.

నేను వెలుపలి గళ్ళలో వుండగానే, వాళ్ళు పంటగడి చేరిపోతారు. ఆటకు వెయ్యిరూపాయలు పెడతారు. ఆఖరిలో.

నిలిచిన మనిషి మిగిలిన ముగ్గురికీ తలో వెయ్యి ఇవ్వాలి. అలా నాలుగు ఆటల్లో నా దగ్గరున్న మొత్తం డబ్బు కాజేశారు" చెప్పాడు.

"ప్రతి ఆటా అలానే జరిగిందా?"

"ఆఁ!"

"వాళ్ళెవరో నీకు తెలుసా?" అడిగాడు ఇన్‌స్పెక్టర్.

"తెలీదు!" అన్నాడు యాదగిరి.

"నన్నక్కడకు తీసుకెళ్తావా?" అడిగాడు ఇన్‌స్పెక్టర్.

తలూపాడు యాదగిరి.

ఇద్దరూ జీపెక్కి వెళ్ళారు. కామేశం కూడా కలుసుకున్నాడు బీట్లో. ముగ్గురూ తిరిగారు, కాని యాదగిరి గుర్తుపట్టలేకపోయాడు ఆ స్థలం. అందరూ తిరిగి వచ్చేశారు.

*　　　*　　　*

ఆ రాత్రి స్టేషనులో పడుకున్నాడు యాదగిరి. నిద్రపట్టలేదు. పోయిన డబ్బే గుర్తుకు రాసాగింది. అరగంటలో తన్ను పాపరుచేసి నిలబెట్టిన ఆ ముఠాపైన ఎలాగైనా కక్ష తీర్చుకోవాలన్న కసి పెరిగిపోయింది.

తెల్లారాక లేచి తిన్నగా ఇన్‌స్పెక్టర్ ముందు నిలుచున్నాడు యాదగిరి.

"ఏమిటి?" అడిగాడు ఇన్‌స్పెక్టర్.

"వాళ్ళను పట్టుకోవాలి సార్ మీరు!" అన్నాడు.

"నువ్వు చూపిస్తేగదా పట్టుకొనేది?"

"సాయంత్రం నాతో మారువేషం వేసుకుని రండి. అక్కడికి వెళ్దాం" అన్నాడు యాదగిరి.

"అలాగే!" అన్నాడు ఇన్‌స్పెక్టర్.

మూర్తి ఉద్యోగంలో చేరి రెండేళ్ళయింది. మనిషిని

మించిన ధైర్యం, సాహసం వున్నాయి. అందులోనూ బ్రహ్మచారీ యువకుడు కావటంవల్ల తెగింపు ఎక్కువ.

ఇంట్లో అరగంటసేపు తంటాలుపడి సిక్కులా తయారయినాడు. ఇనుప పొన్ను వేసిన చేతికర్ర, కుడిచేతికి కడియం తగిలించుకున్నాడు. లావుపాటి తలపాగా చుట్టుకున్నాడు. గడ్డం పెట్టుకున్నాడు. స్టేషనుకొచ్చాక, అతని క్రింద పనిచేసే పోలీసులే అతన్ని పోల్చుకోలేకపోయారు.

యాదగిరిని వెంటబెట్టుకుని బయలుదేరాడు. ఇద్దరూ అంతకు ముందు రాత్రి వెతికిన ప్రాంతంలోకి వచ్చారు.

యాదగిరి పాన్ దుకాణం వద్దకెళ్ళి సిగరెట్లు కొన్నాడు. పాకెట్ తెచ్చి ఇన్‌స్పెక్టర్ మూర్తికి అందించాడు.

"వాళ్ళెవరన్నా కనుపించారా?" అడిగాడు మూర్తి.

"లేదు సార్! వస్తారు. ఇక్కడే కలిశారు నిన్న" అంటూ చుట్టూ గమనించి చూడసాగాడు యాదగిరి.

ఒక ముసలతను మూలనుండి యాదగిరి వేపు వచ్చి "క్యాభాయ్! నిన్న ఎలా వుండింది లక్!" అడిగాడు.

"నిన్న బాగులేదు."

"మళ్ళీ వచ్చావేం?"

"నా స్నేహితుడు వచ్చాడు ఊరినుంచి. తనో చెయ్యి చూస్తానన్నాడు. తీసుకొచ్చాను. రాత్రి నన్ను తీసుకెళ్ళిన ఇల్లేదో గుర్తు చిక్కలేదు. వెతికి వెతికి విసిగిపోయి వచ్చి ఇక్కడ నిలుచున్నాం" అన్నాడు యాదగిరి.

"ఐ సీ! నీ దోస్త్ ఎక్కడ?" అడిగాడతను.

యాదగిరి సిక్కు రూపంలో వున్న మూర్తిని చూపించాడు.

"ఏమాత్రం వుంది పైసా నీ దోస్తీ దగ్గర?" అడిగాడు అతను.

"తెలీదు! మనీ ఎక్కువే వుండి తీరాలి!" అన్నాడు యాదగిరి.

"అయితే రండి!" అంటూ ముసలతను, ఇద్దర్నీ వెంటబెట్టుకుని ఒక సన్న సందులోకి వెళ్ళాడు. పాత ఇంటి ముందు నిలబడి తలుపు తట్టాడు. మూర్తి చుట్టుప్రక్కల గమనించి, గుర్తుంచుకొనే ప్రయత్నం చెయ్యసాగాడు.

ఎవరో వచ్చి తలుపు తెరిచారు. ముగ్గురూ లోనికి వెళ్ళారు. చీకట్లో సన్న సందులో నడిచారు. ఇంటి వెనక వేపుకు వెళ్ళారు. ఆ గోడల్నూ, కట్టడాల్ని చూచి, ఆ యిల్లు ఎవరో నవాబుకు సంబంధించిన పాత మేడనుకున్నాడు మూర్తి. ఒక చిన్న రూమ్‌లోకి వెళ్ళారు. దాంట్లోంచి క్రిందకు మెట్లున్నాయి. దిగి వెళ్ళారు. అక్కడో విశాలమైన గది వుంది. ఐదారుగురు ఖరీదయిన దుస్తుల్లో పట్టు పరుపులపైన కూర్చుని గవ్వలాట ఆడుతున్నారు.

ముసలతను యాదగిరిని, మూర్తిని అక్కడ వదిలేసి వెళ్ళిపోయారు.

ఆ జట్టు, మూర్తిని జూచి హుషారుగా తలో పెగ్గు త్రాగారు.

ఆట ప్రారంభమయింది. యాదగిరి పైసలు లేకపోవడం వల్ల, ఆడకుండా మూర్తి కానుకుని కూర్చున్నాడు. ఆడుతూనే మూర్తి చుట్టూ గమనించాడు. ఎదురుగుండా గోడలో చిన్న రంధ్రం. దానిలో బిగించిన భూతద్దంలాంటిదేదో కనుపించింది. అదేమయివుంటుందాని ఆలోచించాడు. వ్వలు వేసే వంతు మూర్తికొచ్చింది. రెండు చేతుల్తో

కుదిలించి వేశాడు నేలపైన. కుడిచెయ్యి నేలకు తగిలింది. అతని చేతిని ఏదో శక్తి నేలవైపుకు లాగినట్లు ఫీలయి నాడు. అలా రెండుసార్లు జరిగింది. రెండుసార్లు పందెం రెండుకన్నా ఎక్కువ పడలేదు. మిగిలిన ముగ్గురూ ఆ రెండో రౌండ్లలో పన్నెండుకు తక్కువ వెయ్యలేదు.

మూర్తికనుమానం ప్రారంభమయింది. ఆట న్యాయంగా జరుగుతున్నది కాదని ఊహించాడు. ఆట ఓడిపోయాడు. తలా ఐదొందలు ఇచ్చాడు. పర్సు ఖాళీ అయింది.

"మరో ఆటకు డబ్బుందా?" అడిగారు జూదగాళ్ళు.

"లేదు! చెక్కుబుక్కు తెచ్చాను" అన్నాడు మూర్తి.

"చెక్కులు తీసుకోము. క్యాష్ కావాలి!" అన్నారు వాళ్ళు.

"సారీ! ఐతే రేపు వస్తాను క్యాష్‌తో" అంటూ లేచాడు. యాదగిరి కూడా లేచాడు.

జూదగాళ్ళలో ఒకతను, ఇద్దర్నీ మరో దారివెంట తీసు కెళ్ళి వీధిలో వదిలేశాడు.

స్టేషను కొచ్చాక ఆలోచిస్తూ కూర్చున్నాడు మూర్తి. అతనికేమీ తోచలేదు. వాళ్లు ఆ గవ్వల్ని తమ యిష్టం వచ్చినట్లు ఎలా వెయ్యగలుగుతున్నారన్నది అతనికి అంతు బట్టలేదు.

మరుసటిదినం పదిగంటల ప్రాంతంలో ప్రఖ్యాతడిటెక్టివ్ సుధాకర్ బంగళాకు వెళ్ళాడు మూర్తి. అతనివెంట యాద గిరి వున్నాడు.

జరిగిందంతా పూసగ్రుచ్చినట్లు చెప్పాడు మూర్తి సుధా కర్‌కు. అంతా విన్నాడు సుధాకర్. అతను మెదడుకు పదునుపెట్టాడు. ఎంత ఆలోచించినా ఏమీ అర్థంకాలేదు.

రాత్రికి యాదగిరిని వదిలేసి సుధాకర్, మూర్తి ఆ గాంబ్లింగ్ డెన్‌కు వెళ్ళేందుకు నిశ్చయం చేసుకున్నారు. చుట్టూ తగిన పోలీసు బందోబస్తు చేసేందుకు కూడా తీర్మానించారు.

* * *

మూర్తి, సుధాకర్, మారువేషాల్లో చీకటి పడగానే బయలుదేరారు డెన్ ప్రాంతానికి.

పాన్‌షాపు దగ్గర అంతకుముందు కలిసిన ముసలతను మూర్తిని జూచి గుర్తుపట్టాడు. ఇద్దర్నీ వెంటబెట్టుకొని వెళ్ళాడు. వాళ్ళననుసరించి మఫ్టీ పోలీసులుగూడా కదిలారు.

సుధాకర్ చేతిలో బ్రాండ్‌కేస్ వుంది. దాన్ని ప్రక్కన పెట్టుకొని కూర్చున్నాడు.

గవ్వల ఆట ప్రారంభమయింది. మొదటి ఆట సుధాకర్ గెలిచాడు. రెండో ఆట ప్రారంభమయింది. మిగిలినవాళ్ళ తమ కాయల్ని చకచక నడపసాగారు. పందెంలో పెద్ద మొత్తాలు పడుతున్నాయి. వాళ్ళు వేసేప్పుడు చేతికర్ర నేలపైనపెట్టి లేవదీసేందుకు ప్రయత్నించాడు. పైకి వెంటనే రాలేదు. ఆ రహస్యం అర్ధమయింది సుధాకర్‌కు. నేల క్రింద పవర్‌ఫుల్ అయస్కాంతం పెట్టివుండాలనుకున్నాడు. గవ్వల్లో కూడా ఇనుపరజనులాంటిది వుండి వుండాలనిపించింది.

ఎదురుగుండా గోడలో కనుపించిన రంధ్రం వైపు చూశాడు. మూర్తికి కళ్ళతోనే సైగ చేశాడు. అతను లేచి ఆ గోడ చివర్నున్న గుమ్మంగుండా లోనికి వెళ్ళాడు. రెండు నిముషాల్లో చొక్కా కాలరు పట్టుకుని ఒక మనిషిని లాక్కొచ్చాడు వెలుపలకు.

"సార్! వీడు ఆ రంధ్రం దగ్గర కూర్చుని ఏదో మిషను మీటలు నొక్కుతున్నాడు. అక్కడ్నుంచి మీ ఆట కనుపిస్తోంది" అన్నాడు మూర్తి.

సుధాకర్ లేచాడు. మిగిలిన ముగ్గురూ తమ కర్రలు పైకి లేపారు. బాండ్‌కేసి తెరచి అందులోంచి రివాల్వరు తీశాడు సుధాకర్.

"కదిలారంటే కాల్చేస్తాను" అన్నాడు సుధాకర్.

పోలీసులంతా లోనికొచ్చారు. అందర్నీ అరెస్టుచేశారు. సుధాకర్ దగ్గరుండి నేలంతా త్రవ్వించాడు. క్రింద పెద్ద పెట్టిలాంటిదుంది. దానిపై మూత ఎలక్ట్రిక్ మాగ్నెట్ ప్లేటు వుంది. ఆ పెట్టెకు రకరకాల వైర్ల కనెక్షను లున్నాయి. అవి గోడలో రంధ్రం వున్న భాగం దగ్గరకు కనెక్టుచేసి వున్నాయి. అక్కడున్న స్విచ్‌లు చూశారు.

"ఏమిటిసార్ ఇదంతా?" అడిగాడు మూర్తి.

"కరెంటు పంపినప్పుడల్లా అయస్కాంతవలయాలు ఏర్పడతాయి. గవ్వలు బోలుగా వున్న వైపు ఇనుప రజను కూర్చి వుంచారు. నేలమీద పడగానే ఆ అయస్కాంత శక్తి గవ్వల్ని బోరగింతలా పడేట్లు చేస్తాయి. అందుకే ప్రతిసారీ వాళ్ళకు పన్నెండుకు తక్కువ పందెం పడడం లేదు. మనం వేసేటప్పుడు స్విచ్ ఆన్ చేస్తారు" అన్నాడు సుధాకర్.

"అందుకే నా చేతికర్ర అతుక్కుపోయినట్లయింది" అన్నాడు మూర్తి.

"వీళ్ళు అసాధ్యులు. పెద్ద పెద్ద ఏర్పాట్లు చేసుకొని వున్నారు. పాపం ఎంతమంది పాపర్లయినారో!" అన్నాడు.

అందర్నీ అరెస్టుచేసి వెలుపలకు లాక్కుపోయారు. ★

ప్రణయ జోక్స్

—ఇమంది పార్వతి

తండ్రి కొడుకు వైఖరిచూసి మండిపడుతూ—

"ఏంరా! హైదరాబాదు 'ఇంటర్వ్యూ' కెళ్ళి.... ఏ(విటీ అమ్మాయిని తీసుకొచ్చావ్?"

కొడుకు కాస్త కాలరు సర్దుకొని—

"మీరేగా 'విజయలక్ష్మి'ని వరించి తిరిగి రమ్మన్నారు. ఈవిడ పేరు విజయలక్ష్మి నాన్నారూ! కావలిస్తే ఆమె సర్టిఫికెట్స్ చూసుకోండి!"

* * *

ఓ పాటల పిచ్చి పచ్చి సోమరిపోతు మాస్టారు పిక్‌నిక్‌లో పిల్లలతో—

"అల్లి బిల్లి పిల్లలాలా!
ఇలా రండి!!!
మీరు తెచ్చినవన్నీ....
ఇక్కడ పెట్టి వెళ్ళండి!!" ఆశగా చూస్తాడు.

పిల్లలంతా—
"కళ్ళి బొళ్ళి మాస్టరుగారూ....
మిమ్మల్నేండీ!

ఈ రాళ్ళు రప్పలు తెచ్చామండీ
మీకేనండీ!"

దాంతో మాస్టారుగారు నిలువుగుడ్లు వేశాడు.

* * *

వైకుంఠ ఏకాదశి రోజున లక్ష్మీదేవి, విష్ణుమూర్తికి త్రిలోకవాసులు అర్పించిన పాయసం అందిస్తూ—

లక్ష్మి:- నాథా! ఇది మీ భక్తులు ప్రేమతో మీకు అర్పించుకొన్నది. ఉపవాసాన్ని పరిత్యజించి మీ భక్తులను పునీతులుగా చేయండి!

విష్ణువు: లాభంలేదు లక్ష్మీ! లాభంలేదు! ఆ పాయసం భూలోక వాసులయితే పంచదారలో కల్తీ.... పాతాళ లోకాని దయితే అబ్బ....బ్బ....బ్బ ఒట్టి మట్టికంపు! ఇక, సుర లోకాని దయితే నీకు తెలియందేముంది లక్ష్మీ.... నిరంతరం మత్తుగా.... చిత్తుగా త్రాగి మిగిలిన ఎంగిలి పాయసం మన మొహాన కొట్టుంటారు లక్ష్మీ! ఇహ నువ్వు ఎంత తొందరగా వంట నేర్చుకుంటే అంతమంచిది.

* * *

ఓ క్రొత్త ఛాందసుడు మాడ్రన్ సంపాదకునితో—

"హెయ్యా! సంపాదకులుంగారూ!

మీ పాదుకల కివే వందనములు!

నేను చేసేను కావ్య రాజములు!

ప్రచురించమని చేస్తోన్నానివే నీరాజనములు!!

సంపాదకుడు తలనెప్పి మాత్రమింగి నీళ్ళు త్రాగుతూ-

"భయ్యా! కవులుంగారూ!

నమోవాకములు!!

మీకు సాటి మీరే!

మీ 'రచన' అర్థము చేసుకొన గలిగినవాడిట లేరే!

మాపై దయుంచి ఇంటికి తిరిగిపోరే?"

* * *

దేవలోకంలో నారదుడు ఫుట్‌బాల్ ఆడుతోన్న వినాయకుని చూచి—

"వినాయకా! వినాయక చవితి వెళ్ళాక నెలరోజులయినా కనీసం బాహ్య ప్రపంచంతో పనిలేకుండా కొండంత బొజ్జతో గుర్రుపెట్టి నిద్రపోయేవాడివి. ఇప్పుడెలా 'ఫ్రీ'గా ఫుట్‌బాల్ ఆడగలుగుతున్నావ్?"

"ఇది బంతికాదు నారదా! భూలోకం! నన్ను పూర్తిగా మరిచిపోయేరు. ఈమధ్య మరీన్నూ. ఓ రికార్డింగ్ డేన్సు ల్లేవు. లైట్ మ్యూజిక్ లేదు. పోనీ 'స్టార్ నైట్' ఉన్నా బావుండేది. ఏదీలేదు. ఇహ తింటానికి ఫలహారం సంగతి

ప్చ్! ఏం చెప్పమంటావ్ నారదా, నా గాథ!" అంటూ నిట్టూర్చాడు వినాయకుడు.

* * *

ఓ ఉద్యోగం లేని భర్త, భార్యతో కవిత్వ ధోరణిలో కాఫీ కోసం-

"ఓహో.... లలనా!

కమలనయనా!

నా మనసే దాచగలనా!

నీ కాఫీ త్రాగలేనా"?

భార్య విసుగ్గా—

"ఆహా నాథా!

మధుర బాధా!

వేస్కో- వంటింట్లో పోదా!"

పాపం, ఆ నిరుద్యోగి మరి కిక్కురుమనలేదు.

* * *

ఓ డిటెక్టివ్ 'మాసపత్రిక' కార్యాలయంలోకి హఠాత్తుగా ఒకడు జొరపడి....

ఒకడు:- సార్ నేనో డిటెక్టివ్‌ని! ఉద్యోగం లేక ఊరూరూ తిరుగుతున్నాను. మీరు ఉఁ అంటే!....

మానేజర్:- ఉఁ.... ఊఁ అంటే?

ఒకడు:- మీరు ఇంతకు ముందేం చేసారో.... ఇపుడేం చేస్తున్నారో ఇక ముందేం చేస్తారో ఇట్టే కనిపెట్టేస్తాను సార్!

మానేజర్:- అయితే నేను 'గెటవుట్' అంటానని మీరు ఈపాటికి కనిపెట్టేసే ఉండాలే!

* * *

ఓ పోస్ట్‌మేన్ తను కాజేసిన 'లవ్‌లెటరు' తీరిగ్గా ఇంట్లో కూర్చొని దొంగచాటుగా చదువుతూంటాడు.

"ఓహోహో.... నా ప్రేమ రాణీ!

వలపుల పూఁబోణీ!

రాత్రికి వస్తాను నీ కోసం!

మరి నువురాకుంటే చస్తాను ప్రేమకోసం!"

వంటగదిలోనుండి అప్పుడే వచ్చి అంతా విన్న అతని భార్య—

"మానూ.... పోస్ట్‌మానూ!

ఎలా ఉంది నీ మేను?

ప్రేమలో పడ్డావా పోనుపోను!

నేనలాంటి దాన్ని కాను!

నిజం చెప్పేదాకా ఊరుకోను!"

అనేసరికి ఆ చెంపా, ఈ చెంపా వాచిపోయేలా లెంపలు వేసుకున్నాడా పూర్‌మాన్.

*　　　*　　　*

కార్యం గదిలో భర్తకు ఏదో అనుమానం వచ్చి, భార్యతో—

భర్త:- ని....ని....నిన్ను 'కాంతం' కంపెనీలో చూసేను కదా?

భార్య:- (నవ్వుతూ) బావుందండీ! కాంతం కంపెనీలో ఉన్నది మా చెల్లెలు. 'రాజ్యలక్ష్మి' కంపెనీలో చూసుంటారు. గుర్తు తెచ్చుకోండి!....

*　　　*　　　*

దేవతలంతా సమావేశమయ్యారు. విష్ణుమూర్తి అల్లంత దూరాన వస్తోన్న నారదుని చూసి అడిగాడు-

"నారదా! భారతదేశంలోని 'వింతలూ - విశేషాలూ' వగైరా వినిపిస్తే! అంతా వింటారు" అని.

నారదుడు విచారవదనారవిందంతో ఇలా చెప్పసాగాడు.

"నమో నారాయణా!

భారతావనిలో—

లేదు నీకు పారాయణా!

ఈ మధ్యే 'యమర్జన్సీ' అక్కడ—

పట్టిందీ 'బ్లాక్ కరెన్సీ' అంతటా!

ఇందిరమ్మ సందేశం!

వింటున్నది 'ఆ' దేశం!

మూఢనమ్మకాలు విల్!

కష్టానికే 'కేష్' బిల్!

తీరిగ్గా తినేందుకు!

రానివ్వదు 'నిను' ముందుకు!

అందుకే ఓ నారాయణా!

లేదు నీకు పారాయణా!!!

★


మరణమృదంగం

సీరియల్

(గతసంచిక తరువాయి)

28

రాత్రి ఏడు గంటలకల్లా భోజనాలు ముగించారు విజయ్ బృందం, ఊకుచెట్ల గుబురుల్లోనే.

వేగిన మాంసం, ఎగ్‌సాండ్ విచెస్, టిన్డుమాంగో పల్ప్, చివరగా కాఫీ....భోజనాలు పూర్తయాక కారు బోనెట్లమీద కూర్చుని సిగరెట్లు కాల్చుతున్నారు అందరూ విజయ్ తప్ప.

సాయంత్రం చీకటిపడే ముందు, అరగంట వ్యవధిలో రెండు జీపుల్లు, ఓ కారు రోడ్డుమీద ప్రయాణం చేసాయి.

"ఉదయం వెలుతురు రాగానే మనం మళ్ళీ ప్రయాణం మొదలు పెట్టాలి. రాత్రికి పూర్తి విశ్రాంతి తీసుకోండి. ఈ చెట్ల మధ్య మనం వున్నామని ఎవరైనా వూహించడం కష్టం. ఎవరన్నా వచ్చినా పర్వాలేదు. నేను వాళ్ళ కోసం ఓ సర్ప్రయిజ్ డిఫెన్స్ ఏర్పాటు చేశాను" అన్నాడు ముఖర్జీ సిగరెట్ ఆర్పేసి.

"ఏమిటది?" అడిగాడు విజయ్.

ఊకుచెట్ల మధ్య కట్టిన వలలు చూపించాడు ముఖర్జీ. "విశాల్, నేను చెరొక వలలో పడుకొంటాము రాత్రికి. నువ్వు కాంతి కార్లకి ఎడంగా స్లీపింగ్‌బాగ్స్‌లో నిద్ర పోండి. మీ ఇద్దరి మధ్యా మా ఇద్దరి స్లీపింగ్ బాగ్స్‌లో ఏమయినా సామాన్లు కుక్కి డమ్మీలుగా పెడతాను. ఎవ రయినా మన మీదకు దాడికి వస్తే నలుగురం నిద్ర పోతు న్నామనుకొంటారు."

అరగంట తర్వాత రోజంతా ప్రయాణంతో అలసి పోయిన నలుగురూ సుఖనిద్రలోకి జారిపోయారు.

హఠాత్తుగా మెలకువ వచ్చింది విజయ్‌కి. కదలకుండా పడుకొని చెవులు రిక్కించుకొని విన్నాడు. అంతా నిశ్శబ్దం.

మళ్ళీ నిద్రలోకి జారిపోతుండగా వినిపించింది అదే శబ్దం. ఎండుటాకు మీద బరువైన వస్తువు పడినప్పుడయ్యే శబ్దం. ఊపిరి బిగబట్టి వింటున్నాడు విజయ్.

ఈసారి మరింత దగ్గరగా వినబడింది, ఎవరో కదుల్తు న్నారు తన తలవైపు చెట్లమధ్యలో. జాగ్రత్తగా నెమ్మదిగా చప్పుడు చెయ్యకుండా, ప్రతి అడుగూ జాగ్రత్తగా వేస్తూ కదుల్తూవుండాలి. ఎవరు?

నిముషాలు గడుస్తున్నాయి. గుండెలు దడదడ మంటు న్నాయి....విజయ్ కదల లేదు. అలాగే చెవులు రిక్కించి వింటున్నాడు. ఎలాంటి శబ్దమూ లేదు. అయినా తనకు తెలుసు ఎవరో నిశ్శబ్దంగా తమను గమనిస్తున్నారని.

మెల్లిగా కళ్లు తెరచి చూశాడు. ఎదురుగా కార్లప్రక్క నుండి రెండు ఆకారాలు కదుల్తున్నాయి. అంతా చీకటి. స్పష్టంగా తెలియడం లేదు. చెట్ల ఆకుల మధ్యనుండి పడు తోన్న నక్షత్రాల వెలుతుర్లో ఆకారాలు మాత్రం కదులుతు న్నాయి.

రెప్ప వెయ్యకుండా వాటివంకే చూస్తున్నాడు. ఏదో పురుగు ముఖం మీద ప్రాకుతోంది. చెయ్యి తీసి పురుగును విదిలించుకోవాలి. అయినా కదలలేదు విజయ్. కదిలితే వాళ్ళకు మేలుకొన్నట్లు తెలుస్తుందేమోనని. కళ్ళు తెరుచు కొని ఆకారాలవంకే చూస్తున్నాడు.

ముఖర్జీ ఏం చేస్తున్నట్లు....మెలకువ రాలేదేమో....ఏం

చేస్తారు వీళ్ళు? ఆ రెండు ఆకారాలు మెల్లిగా చప్పుడు చెయ్యకుండా విజయ్, కాంతి పడుకొన్న చోటికి వచ్చాయి. ఇద్దరు కాదు మరో యిద్దరు వెనుకనుండి వచ్చారు. ఒకడి చేతులో ఏదో తళుక్కుమనడం గమనించాడు విజయ్. నలుగురు.... మొత్తం నలుగురు.

ముఖర్జీ ఏం చేస్తున్నట్లు గట్టిగా అరుద్దామనిపించింది విజయ్‌కు. బలవంతం మీద ఆ కోరికను అణచుకొన్నాడు.

విజయ్ విన్న శబ్దాన్ని ముఖర్జీ కూడా విన్నాడు. విజయ్‌కన్నా ముందే నలుగురు వ్యక్తుల్ని గమనించాడు.... వాళ్ళను గమనించగానే రెండు వలల మధ్య కట్టిన సన్నని దారాన్ని లాగాడు. విశాల్ కూడా మేలుకొన్నాడు. నిముషంలో పరిస్థితి అర్థమయింది.

ముఖర్జీ చేతిలో ఆటోమాటిక్ పిస్తోలు తయారుగా వుంది. నలుగురు ఆగంతకులూ నాలుగు స్లీపింగ్ బాగ్స్ చుట్టూ నిలబడ్డారు. ముఖర్జీ కళ్లు చికిలించుకొని అటే చూస్తున్నాడు.

ఒక ఆగంతకుడి చేతిలో టార్చిలైటు వెలిగింది.

"గెటప్! యు బాస్టర్డ్" అరిచాడు వాడు విజయ్ డొక్కలో తంతూ.

మిగతా ముగ్గురి చేతుల్లో టార్చిలూ వెలిగాయి. వాళ్ళ చేతుల్లో పిస్తోళ్లు గమనించాడు ముఖర్జీ.

"బాస్! రెండు బాగ్స్‌లో మనుషులు లేరు" అరిచాడు ఒకడు ఉర్దులో.

"వాట్!" విజయ్‌ని లేపిన వాడి టార్చి రెండు డమ్మీ స్లీపింగ్ బాగ్స్‌వైపు తిరిగింది.

ముఖర్జీ చేతిలో పిస్తోలు పేలింది.

ఢాం! ఆగంతకుడి చేతిలో టార్చి బద్దలయింది. గిర్రున

వెనక్కి తిరిగి ప్రేల్చాడు.

"డోన్ట్ మూవ్ జంటిల్‌మన్! ఎటు కదిల్నా ప్రాణాలు పోతాయి" అన్నాడు ముఖర్జీ గట్టిగా పైనుండి.

నాయకుడి చెయ్యి ముఖర్జీ వున్న వైపు తిరిగింది. డాక్టర్ విశాల్ సందేహించలేదు. పిస్తోలు కాల్చాడు.

నాయకుడు రెండడుగులు వెనక్కి దూకి కుప్పలా కూలి పోయాడు. మిగిలిన ముగ్గురూ చెట్లవైపు పరిగెత్తారు. ఆ తర్వాత రెండు నిముషాలపాటు పిస్తోలు చప్పుళ్ళు. అరుపులు, మూలుగులు, చెవులు చిల్లులుపడేలా మ్రోత. కాంతి ఎప్పుడు లేచిందో తెలియదు. పిస్తోలు శబ్దం విని చూశాడు. స్లీపింగ్ బాగ్‌లోకే బోర్లా తిరిగి కాలుస్తోంది.

రెండు నిముషాల తర్వాత తాము తప్ప ఎవ్వరూ పిస్తోళ్ళు పేల్చడం లేదని గ్రహించివుండాలి. ముగ్గురూ పిస్తోళ్ళు కాల్చడం ఆపుజేశారు.

కాస ప్రక్కగా ఎవరిదో మూలుగు వినబడుతోంది. పారిపోయిన ముగ్గురిలో ఒకడిదయి వుండాలి.

డాక్టర్ విశాల్ మెల్లిగా చెట్టు దిగి వచ్చాడు.

"విశాల్! వాచవుట్!" అరిచాడు ముఖర్జీ.

రెండు పిస్తోళ్ళు ఒకేసారి ప్రేలిన శబ్దం.

"అమ్మా!" అని కేకపెట్టారు ఎవరో చెట్ల మధ్యనుండి.

డాక్టర్ విశాల్ క్రిందపడి క్షణంపాటు కదలకుండా వుండిపోయాడు.

"డాక్టర్! ఆర్ యు ఆల్ రైట్?" అరిచింది కాంతి.

"ష్యూర్! ఓ. కే!" అన్నాడు విశాల్ దుమ్ము దులుపుకొని లేచి నిలబడుతూ.

ముఖర్జీ క్రిందికి దిగి వచ్చాడు. కాంతి గబగబా గాస్

లైట్లు వెలిగించింది.

నలుగురు ఆగంతకుల శరీరాలు కార్లకు దగ్గరకు లాక్కొచ్చి పడేశారు.

"టు డెడ్! మరో ఇద్దరు గాయపడ్డారు" అన్నాడు ముఖర్జీ వాళ్ళవంక చూస్తూ.

డాక్టర్ విశాల్ గబగబ గాయపడినవాళ్ళను పరీక్ష చేశాడు. బలిష్టంగా కండలు తిరిగివున్నారు వాళ్ళు.

ఒకడికి గుండు పొట్టలో దిగింది. చాలా రక్తం పోయుండాలి. షర్టంతా రక్తంతో తడిసిపోయింది. స్పృహ పోయివుండాలి. కళ్ళు మూసుకొని వున్నాడు. బలంగా ఉచ్ఛ్వాస నిశ్వాశాలు పీలుస్తున్నాడు.

"బెల్లీ వూండ్! బ్రతికే అవకాశం లేదు. చాలా రక్తం పోయింది" అన్నాడు విశాల్ పెదవి విరిచి. అన్నట్టుగానే మరో రెండు నిముషాల్లో అతని ప్రాణం పోయింది.

రెండవవాడు మాత్రం మెలకువగానే వున్నాడు. అతను కళ్ళప్పగించి అలానే చూస్తున్నాడు. కుడిచేయి మాత్రం ముక్కలయి రక్తం కారుతోంది. బహుశా పిస్తోలు పట్టుకున్న చేతికి తగిలివుండాలి గుండు.

అతని కాళ్ళు రెండూ తాడుతో కట్టేశాడు ముఖర్జీ. బాగా వున్న చేతిని వెనక్కి విరిచి మరో తాడుతో కాళ్ళకు ముడి వేశాడు. డాక్టర్ విశాల్ గాయమైన చేతికి ఫస్టెయిడ్ బాక్స్ లోనుండి బాండేజ్ తీసి డ్రెస్సింగ్ చేశాడు.

డ్రస్సింగు పూర్తవగానే ముఖర్జీ వాడి ముందుకొచ్చి నిలబడ్డాడు. మిగతా ముగ్గురూ వాడినే పరీక్షగా చూస్తూ నిలబడ్డారు.

"ఎవరు నువ్వు?" అడిగాడు ముఖర్జీ.

అతని కళ్ళు నిప్పులు కక్కుతూ చూశాయి. తుపుక్కున ఉమ్మాడు ముఖర్జీ ముఖంమీద.

29

నీటిలోనుండి పైకొచ్చిన విక్రాంత్‌కు అంతా చీకటిగా అనిపించింది. ఇంకా దూరంగా ఎక్కడో తుపాకులు పేలుతున్న చప్పుళ్ళు, శబ్దాలు వినిపిస్తున్నాయి.

తల తిరుగుతున్నట్లు, కళ్ళు తిరుగుతున్నట్లు అనిపించ సాగింది. కుడిచేయి అంతా తిమ్మిరెక్కి కదలలేకుండా వుంది. చల్లటి గాలి ముఖానికి తగలగానే కాస్త శక్తివచ్చి నట్లయింది.

ఈదడానికి శక్తి లేదు. ప్రాణమంతా లోతుగా ఎక్కడో వున్నట్లు వుంది. శరీరాన్ని నీటిమీద తేలనిచ్చి అలాగే ప్రవాహానికి కొట్టుకుపోసాగాడు. పూజారీ, ఖాన్‌లు ఈ నది ఒడ్డునే ఎక్కడో తనకోసం కాచుకొని ఉంటారని తెలుసు. కాని ఈదడానికి క్షణక్షణానికి శక్తి పోతోంది.

బహుశా మిషిన్‌గన్ బుల్లెట్టు కుడిభుజం మీద తగిలి వుంటుంది అనుకొన్నాడు మనసులోనే.

హఠాత్తుగా నీటి ఒరవడి వేగం పెరిగింది. బహుశా ఎక్కడో దగ్గర్లోనే నీరు చాలా పల్లంలోకి ప్రవహిస్తూ వుండి వుండాలి. లాభంలేదు. ఒడ్డుకు ఈదడానికి ప్రయత్నించా డతను. లేకపోతే ఈ ప్రవాహ వేగానికి తను తట్టుకోలేడు.

అతి కష్టంమీద ఈదే పొజిషన్‌కు మారాడు. ప్రవాహం ఇంకా వేగం పుంజుకొంది. నీళ్ళు సుళ్ళు తిరుగుతున్నాయి. లాభంలేదు. అయిపోయింది....ఈదలేను అనుకున్నాడు. శక్తినంతా కూడదీసుకొని రెండు బారలు వేశాడు. స్పృహ పోతోంది. చచ్చిపోతున్నాను అనుకున్నాడు.

ఏదో గాలిలో తేలుతూ వచ్చి మీద పడింది. మెడ చుట్టూ బిగుసుకొంటోంది. అప్పుడు తట్టింది విక్రాంత్ కి తన మెడచుట్టూ వున్నది తాడని. అతి కష్టంమీద ఓ చెయ్యిని త్రాటి ముడిలోకి పోనిచ్చాడు.

ఎవరో లాగుతున్నారు త్రాటిని....స్పృహ పోయింది విక్రాంత్ కి.

మళ్ళీ మెలకువ వచ్చేటప్పటికి తెల్లవారిపోయింది. తలంతా భారంగా....నొప్పిగా ఉంది. పళ్ళంతా నొప్పులు. భుజం మీద నొప్పి....చెప్పలేని బాధ. బాధగా మూల్గాడు.

"హౌ ఆర్ యు బాస్?" పూజారి కంఠం అది.

అంత బాధలోనూ క్షణంసేపు చెప్పలేని ఆనందం వేసింది విక్రాంత్ కి. బలహీనంగా నవ్వాడు. తన ముఖం లోకే ఆత్రుతగా చూస్తోన్న పూజారిని చూసి....

"డోన్ట్ వర్రీ మిష్టర్ విక్రాంత్! యు ఆర్ సేఫ్" అన్నాడు ఖాన్.

పూజారి సహాయంతో మెల్లిగా లేచి కూర్చున్నాడు. అప్పుడు గమనించాడు తను వున్నది ఓ కొండ గుహలోనని.

పూజారి రెండు కాప్సుల్స్ తీసి విక్రాంత్ కి ఇచ్చాడు. వాటర్ బాటిల్ లో నీళ్ళతో వాటిని మింగాడు. అయిదు నిముషాల్లో గొప్ప రిలీఫ్ గా వున్నట్లు తోచింది.

"భుజంలో దిగిన బుల్లెట్ ను ఆపరేట్ చేసి తీశాడు ఖాన్. చాలా రక్తం పోవడంవలన బహుశా నీరసంగా వుండి వుంటుంది. రెండు మూడు రోజుల్లో పూర్తిగా కోలుకో గలుగుతావు" అన్నాడు పూజారి ధైర్యం చెపుతున్నట్లు.

"థాంక్యూ!" అన్నాడు విక్రాంత్ నీరసంగా.

"బహుశా రెండు రోజులవరకూ మనం ఈ గుహ

వదలడానికి వీల్లేదనుకొంటాను. గాయందేం కాంప్లికేషన్ లేదు. బహుశా నీటిలో వున్నప్పుడు తగలడంవలన బుల్లెట్ వేగం తగ్గి వుండాలి. అంచేతే భుజం కండరంలో ఆగిపోయింది. మిషన్‌గన్ బుల్లెట్ డైరెక్టుగా తగిలినట్లయితే నిన్ను చూడగలిగి వుండేవాళ్ళం కాదు" అన్నాడు ఖాన్.

"నన్ను నీటిలోంచి ఎలా బయటికి తీశావు?" అడిగాడు విక్రాంత్.

"పాకిస్తాన్ శిబిరానికి రెండు మైళ్ళ ఇవతల ఒడ్డుకు చేరాము మేము. అప్పుడు గమనించాము నువ్వు మాతో యీదుతూ రాలేదని. బహుశా బుల్లెట్ తగిలి గాయపట్టమో, మరణించావేమో అని అనుమానం వచ్చింది. అప్పుడు ఖాన్‌కు ఓ ఐడియా తట్టింది. మేమున్న ప్రదేశానికి కొస్త దిగువలో నది లోతుతగ్గి ఒక జలపాతంగా మారే ప్రదేశం వుంది. నీటిలోవచ్చే దేదయినా అక్కడ పైకి కనిపించే అవకాశం వుంది. అంచేత వెంటనే అక్కడికి పరిగెత్తాము. నా కాన్వాసు బ్యాగులో తాడు తీసి సిద్ధంగా వుంచాను. ఈలోగా నీటిమీద తేలుతూ, జలపాతం వైపు కొట్టుకుపోతూ కనిపించావు నీవు. వెంటనే బయటికి లాగి ఈ గుహలోకి చేర్చాము" అన్నాడు జరిగిన సంఘటన వివరిస్తూ పూజారి.

"అయామ్ వెరీ లక్కీ" అన్నాడు విక్రాంత్ చిన్నగా నవ్వుతూ.

"రియల్లీ....! నీ గాయంవలన మనం మరో రెండు రోజులు అదనంగా ఆగిపోవాలి ఇక్కడ. రక్తం చాలా పోవడంవలన చాలా నీరసంగా వుంటుంది నీకు. పైగా రాత్రి జరిగిన సంఘటనవలన ఈ రోజంగా ఈ ప్రాంతాన్ని

దువ్వెనతో దువ్వుతారు పాక్ సైనికులు. అంచేత వెంటనే గుహ వదలి వెలుగులో బయటికి వెళ్ళడం మంచిది కాదు మనం" అన్నాడు ఖాన్.

మనసులోనే జరిగిన దినాలు లెక్కవేసుకొన్నాడు. "అప్పుడే మనం అనుకున్న గడువులో ఎనిమిది రోజులు గడిచిపోయాయి. మరో వారం రోజుల్లో చమన్ వెళ్ళి తిరిగిరాగలమా?"

"చమన్ ఎంతోదూరంలో లేదు ఇక్కడికి. దాదాపు ఆరుమైళ్లు వుంటుంది. రెండుగంటల ప్రయాణం. నీకు నడవడానికి తగిన శక్తి రాగానే బయలుదేరుదాం" అన్నాడు ఖాన్.

"నో! ఈరోజు రాత్రికే బయలుదేరాలి మనం. ఇటీజ్ ఇంపార్టెంట్. ఆరుమైళ్లు నడవగలను నేను" అన్నాడు విక్రాంత్ దృఢంగా.

ఖాన్ చిన్నగా నవ్వాడు. "ఐ లైక్ యువర్ స్పిరిట్! సాయంత్రం ఆలోచిద్దాం" అన్నాడు.

30

ముఖంమీద పడిన ఉమ్మిని అరిచేత్తో తుడుచుకుని తీక్షణంగా చూశాడు ముఖర్జీ. అదే అరచేతిని వెనక్కి త్రిప్పి బలంగా అతని ముఖంమీద కొట్టాడు.

"ఎవరు నువ్వు?" అదే స్వరంతో అడిగాడు.

"నే నెవర్నని చెపితే నీకేం తెలుస్తుంది?" అన్నాడతను ముఖర్జీవైపు అసహ్యంగా చూస్తూ.

"మైత్రి! ఏదేశం నీది?" మళ్ళీ అడిగాడు.

"పాకిస్థాన్!" అన్నాడతను గర్వంగా.

పాకిస్థాన్ అనగానే ముఖర్జీ ముఖం క్షణంసేపు బిగుసు

కొంది. "ఆ చచ్చినవాళ్ళ జేబులు వెతకండి!" అన్నాడు మిగిలినవారితో.

నాయకుడి జేబులో ఉర్దులో వ్రాసిన డైరీ తప్ప మిగిలిన వాళ్ళ జేబుల్లో ఏమీ లేవు. డైరీని పేజీలు త్రిప్పి కాంతికి ఇచ్చేశాడు.

"ఎందుకు మామీద దాడి చెయ్యడానికి ప్రయత్నం చేశారు?" అడిగాడు.

"దాడి చెయ్యడానికి కాదు. మిమ్మల్ని చంపడానికి.... క్షణం ఆలస్యం అయితే మీరందరూ శాశ్వతంగా నిద్ర పోయివుండేవాళ్లు ఈసరికి" అన్నాడతను.

"ఎందుకు మామీద కక్ష? మేమేం చేశాం మిమ్మల్ని?" అన్నాడు ముఖర్జీ, అతని కళ్ళలోకి సూటిగా చూస్తూ.

అతను మాట్లాడలేదు. బాధగా కళ్ళు మూసుకున్నాడు.

"మా ప్రశ్నలకు సమాధానాలు చెపితే నీదారిన నిన్ను పోనిస్తాను. లేదా నీ దగ్గర్నుండి జవాబు వచ్చేవరకూ, కండకండలుగా కోస్తాను" అన్నాడు ముఖర్జీ పాకెట్ నైఫ్ తీసి.

అతను బలహీనంగా, అసహ్యంగా నవ్వాడు. "యు డర్టీ ఇండియన్ బాస్టర్డ్స్" అన్నాడు కసిగా.

ముఖర్జీ మాట్లాడలేదు. జేబులో నుండి పాకెట్ నైఫ్ తీసి అతని చొక్కాని పరపర చింపేశాడు. గాసులైటు లాంతిలో అతని బలిష్టమైన శరీరం చెమటలు కక్కుతోంది.

ముఖర్జీ కత్తి మొనను అతని చెవి క్రింద ఆనించాడు. అతని శరీరం మీద చమటలు ధారలుగా కారుతున్నాయి. చూడలేకపోయాడు విజయ్.

"ముఖర్జీ! స్టాపిట్!" అరిచాడు విజయ్.

ముఖర్జీ చటుక్కున విజయ్ వైపు తిరిగాడు. "జస్ట్ షటప్! నీకు సంబంధంలేని విషయాల్లో జోక్యం కల్పించుకోకు" అన్నాడు తీవ్రంగా.

మాట్లాడవద్దన్నట్లు విజయ్‌కు సైగ చేశాడు డాక్టర్ విశాల్. విజయ్ భుజాలెగరేసి కారు బానెట్ మీదకు ఎక్కి కూర్చున్నాడు తనకేమీ పట్టనట్లు.

ముఖర్జీ తిరిగి అతని వైపు తిరిగాడు మళ్ళీ. కత్తి మొన చర్మంలోకి దిగేట్లు నొక్కాడు. చర్మం చీలి రక్తం పొంగింది మొనవున్న చోట.

"చెపుతావా? ఇలాగే గొంతులోకి దించనా?" అన్నాడు ముఖర్జీ కత్తిని మరింత లోతుకు దించుతూ.

చెవికింది చర్మం చాలా సున్నితం కావడంవలన, అటుగా చాలా నరాలు తలలోకి వెళ్ళడం వలన ఏమాత్రం దెబ్బ తగిల్నా చాలా బాధ పుడుతుంది. బాధతో విల విల్లాడసాగాడతను. తల అటూ ఇటూ వూపుతూ గింజుకోసాగాడు.

"ఇప్పుడు చెప్పు మమ్మల్ని చంపాలని రావడంలో మీ వుద్దేశ్యం ఏమిటి?" అడిగాడు ముఖర్జీ కసిగా.

"స్టాపిట్! చెపుతాను" అరిచాడు అతను.

అందరూ క్షణంసేపు కళ్ళార్పకుండా అతన్నే చూస్తూ వుండిపోయారు. దాహం అన్నట్లు సైగ చేశాడు అతను. వాటర్ కాంటీన్‌లో నుండి ఓ గుక్క త్రాగనిచ్చి, నీళ్ళు తీసేశాడు.

"విషయమంతా చెపితే నన్ను చంపకుండా వదిలి పెడతారా?" అడిగాడతను దీనంగా.

సప్లిమెంట్ పోటీ-14 [ఫలితాలు]

నవంబర్ '75 నెల "సప్లిమెంట్ పోటీ_14"కి సరియైన జవాబు :

86	83	85	84	82

పై విధంగా సరియైన జవాబు ఒకే ఒక్కరు వ్రాశారు. వీరికి ఫిబ్రవరి '76 నెలనుండి ఒక ఏడాది పాటు "సప్లిమెంట్" ఉచితంగా పంపగలము.

బహుమతి పొందిన విజేత :

శ్రీ ఉప్పల గణేష్,
కేరాఫ్—వి. వాణీకాంత శెట్టి,
మాధవ బజార్,
పోస్టు—రాజాం,
శ్రీకాకుళం జిల్లా.

"తప్పకుండా....మొదటినుండీ జరిగిన విషయాలన్నీ చెప్పు" అన్నాడు ముఖర్జీ.

తర్వాత అతను చెప్పిన విషయాన్ని చెవులు రిక్కించి, వూపిరి పీల్చకుండా విన్నారు నలుగురూ.

"మొట్ట మొదట ప్రొఫెసర్ కుచల్ ఫార్ములా గురించి ఇరాన్‌లో జరిగిన సైంటిస్టుల కాన్ఫరెన్స్‌లో తెలిసింది మాకు. మొదటిరోజు కాన్ఫరెన్స్ అయిం తరువాత డిన్నర్ సమయంలో ఓ పాకిస్థానీ ప్రొఫెసర్‌తో ఎక్సరేలేజర్ కని పెట్టడానికి వున్న పాజిబిలిటీ గురించి చర్చించాడు కుచల్. దానికి కారణం ఆ ప్రొఫెసరూ, కుచల్ ఇద్దరూ కేంబ్రిడ్జిలో సహాధ్యాయులు. సైంటిస్టులకు 'సైంటిఫిక్ బ్రదర్ హుడ్' అనేది ఓ టుంటుందని మరచిపోకండి. అంచేత లేజర్‌లో స్పెషలిస్ట్ అయిన పాకిస్థానీ ప్రొఫెసర్‌తో కుచల్ అలాంటి లేజర్ కనుగొనడం సాధ్యమా అని అడిగాడు.

సంభాషణలో, ఆ తర్వాత జరిగిన చర్చలో తన తండ్రి ఎప్పుడో బ్రిటిష్‌వాళ్ళ కాలంలో ఎక్సరేని ప్రతి బింబించే ప్రయత్నాలు చేసినట్లు మాట జారాడు కుచల్.

అలాంటి సైంటిఫిక్ డిస్కవరీలో వున్న ప్రయోజనాన్ని వెంటనే గ్రహించాడు మా ప్రొఫసర్. ఈ విషయాన్ని వెంటనే తెలియజేశాడు మాకు. మేము వెంటనే కుచల్‌ని విజయ్‌ద్వారా సబ్‌స్టిట్యూట్ చేసి కుచల్‌ని ఎత్తుకు పోయాము. మా అనుమానం ఏమిటంటే కుచల్ అప్పటికే ఆ ఎక్సరేలు ప్రతిఫలించడం కనిపెట్టి, లేజర్ తయారుచేసే ప్రయత్నంలో వున్నాడని.

ఎందుకంటే మా దేశంలో ఇలాంటి సైంటిఫిక్ డిస్క

వరీలను కనుక్కొన్న వెంటనే బయటపెట్టకుండా ఏదన్నా ప్రజాసమస్యలు వచ్చినప్పుడు ప్రజాభిప్రాయాన్ని తమ కనుగుణంగా మార్చుకోవడం కోసం మా ప్రభుత్వం ఉపయోగిస్తూ వుంటుంది. పోంఖరన్‌లో మీ అణుబాంబు ప్రయోగం కూడా అంతేకదా.

అంచేత కుచల్‌ని అపహరించి అతని దగ్గరనుండి ఎలా అయినా ఆ రహస్యాన్ని వెళ్ళగక్కించాలని మా ప్రయత్నం. కుచల్‌ని జయప్రదంగానే అపహరించాము మేము. అయితే దురదృష్టం మా పక్షాన వుండడం వలన కుచల్‌ని తీసుకొని వెళుతున్న మా కారు ఓ లారీకి గుద్దుకొని యాక్సిడెంట్ అవడంతో కుచల్‌తోపాటు మా ఏజంట్లు ఇద్దరూ మరణించారు.

ఈలోగా మాకు ఆశ్చర్యం కలిగించిన పని ఒకటి చేశారు మీరు. మేము డమ్మీ కుచల్‌గా వుంచిన విజయ్‌ను తీసుకొని టెహరాన్ వదలి బయలుదేరారు మీరు. టెహరాన్ వరకూ మిమ్మల్ని వెంబడించిన మాకు మీ ఎత్తేమిటో అర్థమయింది. కుచల్ తండ్రి తాతలు చాలాకాలం పిషిన్‌లో వున్నారని మాకు తెలుసు. కాని మీరు జహీదాన్ వచ్చే వరకూ కుచల్ తన తండ్రి ఎక్స్‌రే ప్రతిబింబం గురించి చెప్పిన మాటలకు అర్థం తెలియలేదు మాకు.

మీరు పిషిన్ వెళుతున్నారనీ, పిషిన్‌లోని కుచల్ తాతగారి ఇంట్లో ఎక్కడో ఆ పరిశోధనా వివరాలు వున్నాయనీ అర్థమయింది మాకు. అంచేతే మీ అందర్నీ చంపేసి, ఆ ఇంటికి వెళ్ళి ఆ కాగితాలు వెదికి తీసుకోవాలని మా ఆలోచన" అన్నాడు అతను జరిగిన విషయమంతా చెపుతూ.

"కాని మీరు కుచల్‌ని ఎత్తుకుపోయి, విజయ్‌ని కుచల్‌గా

అతని స్థానంలో ఎందుకు వుంచారో అర్థంకాలేదు" అన్నాడు ముఖర్జీ సిగరెట్ వెలిగించి.

అతను ముఖర్జీ వదుల్తోన్న సిగరెట్ పొగవైపు ఆశగా చూశాడు. ముఖర్జీ మరో సిగరెట్ వెలిగించి అతని నోట్లో పెట్టి కాసేపు కాల్చాక తీసి ఆర్పేశాడు.

"అవును! అది పూర్తిగా మాకు అర్థంకాలేదు. ఇస్లామాబాద్‌లో మా పై అధికారులు తయారుచేసిన పథకం అది. విజయ్‌ని కుచల్‌గా ప్రవేశపెట్టడంవలన ఇండియన్ ఇంటెలిజెన్స్ వాళ్ళు అసలు విషయాన్ని వెంటనే తెలుసుకోలేరని ఈలోగా విజయ్‌ని చంపేస్తే ప్రొఫెసర్ కుచల్ చనిపోయాడని భావిస్తారని వాళ్ళ ప్లాను. అందులో భాగంగానే విజయ్‌ని బంద్‌షాన్ నేచర్ పార్క్‌కి పిలిపించి చంపడానికి ప్రయత్నంచేశాము. కాని అతని అదృష్టం బాగుండి తప్పించుకొన్నాడు" అన్నాడతను.

"అయితే విజయ్‌ని నేచర్ పార్క్‌లో చంపడానికి ప్రయత్నం చేసింది మీరేనన్నమాట. కాని అతను మీరు పిలవగానే నేచర్ పార్క్‌కి వస్తాడని ఎలా తెలుసు మీకు?" అడిగాడు ముఖర్జీ.

"దటీజ్ సింపుల్! తనకు క్రొత్తగా వచ్చిన వ్యక్తిత్వం తనది కాదని విజయ్ తెలుసుకోగానే, అది అలా ఎందుకు జరిగిందని తెలుసుకోవడానికి ప్రయత్నం చేస్తాడు. మిస్టీరియస్‌గా వుండే ప్రతి విషయం అతనికి ఆసక్తి కలిగిస్తుంది. అంచేతే అతను నేచర్ పార్క్‌కి వెళ్ళాడు" అన్నాడు డాక్టర్ విశాల్.

"ఎగ్జాట్లీ" అన్నాడతను భారంగా కళ్ళు మూసుకుంటూ.

"మరొక్క విషయం చెప్పాలి నీవు. ఈ కుచల్ ఫార్ములా విషయం మీకుగాక మరెవరికయినా తెలుసా?" అడిగాడు ముఖర్జీ.

"ఏమో! చెప్పలేను ఇస్లామాబాద్‌లోని మా శాఖ అనేక మిత్రదేశాల గూఢచారుల్తో కలిసి పని చేస్తుంటోంది. తెలిస్తే ఎవరికన్నా విషయం తెలిసే అవకాశం వుంది" అన్నాడతను.

నలుగురూ ముఖాలు చూచుకున్నారు. తూర్పున వెలుగు రేఖలు కనిపిస్తోన్నాయి.

"థాంక్యూ ఫ్రెండ్! అన్నమాట ప్రకారం నిన్ను ప్రాణాలతో వదిలిపెడతాను. నిన్ను ఇలాగే బంధించి రోడ్డు మీద వదిలి ముందుకు వెళ్ళిపోతాము. నీ అదృష్టంకొద్దీ సాయంత్రం లోపల ఎవరో ఒకరు ఇటు రాకపోరు" అన్నాడు మిగతావాళ్ళను సర్దుకోమని సైగచేస్తూ.

(సశేషం)

మేజిస్ట్రేటు:- నీవు కన్నం వేసిన కొట్టులో జొరబడింది, సిగరెట్ల కోసమన్న మాట! అయితే మరి గల్లా దగ్గరకు ఎందుకు వెళ్ళినట్టు?

ముద్దాయి: ఆ సిగిరెట్ల ఖరీదు గల్లాపెట్టెలో వేద్దామని!

—జి. వి. గాంధీ, హైద్రాబాదు-1

(బహుమతి రు. 50/- లు నగదు)

1

జిల్లాదాటి బియ్యం రవాణా నిషిద్ధమైనది ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం. దీనికి ప్రత్యేక పర్మిట్ కావాలి.

ప్రకాశం జిల్లాలో వున్న తన సోదరుడికి బస్తా బియ్యం పంపడానికి పర్మిట్ కోసమై పాపారావు నెల్లూరు డి. ఆర్. ఓ. కు అర్జీ పెట్టాడు. ఎంత కాలానికి పర్మిట్ రాకపొయ్యేసరికి, పాపారావు డి. ఆర్. ఓ. బంగళాకు వెళ్ళి, ఆఫీసరుకి వందరూపాయల లంచం ఆశ చూపాడు.

నిప్పులాంటి డి. ఆర్.ఒ. లంచం నిరాకరించడమేకాక, ఫిర్యాదుచేయటంతో పాపారావును ప్రాసిక్యూట్ చేశారు.

కోర్టులో పాపారావు తాను లంచం ఇవ్వ ప్రయత్నించినట్టు ఒప్పుకోక తప్పలేదు. కాని ఆఫీసరు లంచం తీసుకోలేదు కదా, నాది నేరమెలా అవుతుంది? నన్నెందుకు శిక్షించాలి? అని ప్రశ్నించాడు.

జడ్జి చిరునవ్వు నవ్వాడు. ఏం తీర్పు వస్తుందంటారు?

2

జిల్లా కలెక్టరు రంగనాథం కొత్తగా బదిలీ అయి నెల్లూరు వచ్చాడు. అర్జంటుగా ఇల్లుకావాలి.

టవునులో పెక్కు భవనాలకు యజమాని అయిన వీరయ్య కీ సంగతి తెలిసింది. తన తాలూకు బంగళా ఒకటి మూలప్పేటలో వుందని, దానిని దొరగారికైతే 50 రూపాయిల అద్దెకే ఇవ్వగలనని కలెక్టరు కాంప్ క్లర్కుతో చెప్పాడు.

వీరయ్య తాలూకు కేసు ఒకటి కలెక్టరువద్ద పెండింగులో వుంది. అదీ అసలు రహస్యం. మామూలుగా అయితే ఆ ఇంటికి 200 రూపాయిల అద్దె వస్తుంది.

కలెక్టరు ఆ ఇంటిలో ప్రవేశించిన తర్వాత సి. బి. ఐ. దర్యాప్తు ప్రారంభించి కలెక్టరుపై కేసు దాఖలు చేశారు.

వీరయ్య తనకు 50 రూపాయిలకే ఇల్లు ఇచ్చాడని, తన తప్పేమీ లేదని కలెక్టరు వాదించాడు. మీరెలా తీర్పు ఇస్తారు?

3

రంగనాయకులు, రామనాథం ప్రాణస్నేహితులు. రామనాథం భార్య శోభని పెద్ద అందగత్తెగా చెప్పుకుంటారు.

రంగనాయకులు కన్ను ఆమెపై పడటం, ఒకానొక సందర్భంలో ఆమెను ఒంటరిగా కలుసుకుని లొంగదీసుకుని, అనుభవించటం జరిగింది.

రంగనాయకులుని ప్రాసికూ్యట్ చేశారు. తనొక్కడి పైనే కేసు బనాయించటం అన్యాయమని, శోభనికూడా ముద్దాయిగా చేర్చాలని రంగనాయకులు వాదించాడు. అలా చేయకపోవటం రాజ్యాంగంలో 14వ ఆర్టికల్‌కి విరుద్ధమన్నాడు. న్యాయమూర్తిగా మీ నిర్ణయం ఏమిటి?

* * *

[పై మూడు కేసులకు మీ తీర్పు ఏమిటో వివరంగా ఒక పోస్టుకార్డు సైజు తెల్లకాగితంపై వ్రాసి, యీ నెల 20 వ తేదీలోగా మాకు చేరేటట్లు పంపండి. హోం. డె. సభ్యులు తమ చిరునామాతోపాటు సభ్యత్వము నెంబరు వ్రాస్తే చాలు. ఇతరులు తమ జవాబుతో 30 పైసలు పోస్టలు స్టాంపులు జతపరచాలి. సరియైన తీర్పు చెప్పిన పాఠకుల పేర్లు మార్చి '76 నెల సంచికలో ప్రకటిస్తూ, అత్యుత్తమ తీర్పు నిచ్చిన ఇద్దరు పాఠక న్యాయనిర్ణేతలకు ఒక్కొక్కరికి రు. 25/-లు చొప్పున నగదు బహుమతి పంపగలము. —ఎడిటర్.]

నవంబర్ '75 నెల మీ తీర్పు?

(1) జనార్దన్‌కు నష్టపరిహారం లభించదు!

వ్యాపారరీత్యా జరిగిన పోటీలో కలిగిన నష్టంపై చర్య తీసుకొనే అవకాశం లేదు. అందువలన రాజు, రవి, సుందర్‌లు జనార్దన్‌కు నష్టపరిహారం చెల్లించ నవసరం లేదు.

(2) పంకజంపై దావా గెలవదు!

అవినీతికరమైన పనులవల్ల కలిగిన నష్టానికి పరిహారం లభించదు. మధు ఓడిపోతాడు.

(3) దానయ్య నష్టపరిహారం చెల్లించాలి!

ఇతరుల ఆస్తిని రక్షించే సదుద్దేశ్యముతోనైనా ట్రెస్ పాస్ పనికిరాదు. ఇక్కడ దానయ్య ధాన్యాన్ని రతన్‌లాల్ ధాన్యాగారానికే చేర్చినా, రతన్‌లాల్ ఆ ధాన్యాగారాన్ని మరోపనికి నిర్దేశించి ఉండే అవకాశం ఉంది. కావున దానయ్య, రతన్‌లాల్‌కు నష్టపరిహారం చెల్లించవలసే వుంటుంది.

పై విధంగా అత్యుత్తమ తీర్పు నిచ్చిన యీ క్రింది ఇరువురు పాఠక న్యాయనిర్ణేతలకు ఒక్కొక్కరికి రు. 25/-లు చొప్పున నగదు బహుమతి యీ నెలాఖరులోగా అందజేయబడుతుంది.

(1) శ్రీ సి. ఎస్. ఆర్. మూర్తి, బి.ఏ., ఎల్.ఐ.సి. ఆఫ్ ఇండియా, కాకినాడ.

(2) శ్రీమతి కొల్లా అరుణ, కేరాఫ్ - కె. వి. ఎస్. అప్పారావు, ఎమ్.ఇ. (రీడర్, ఆంధ్రా యూనివర్సిటీ) 21-35-10, బురుజుపేట, విశాఖపట్టణం-1.

సరియైన తీర్పు చెప్పిన ఇతర పాఠకులు :

1. విజయా సుధాకర్, మహబూబ్‌నగర్. 2. కె. వి. ప్రసన్నం, సునాబేడ. 3. పి. బ్రహ్మాజీరావు, విశాఖ పట్టణం. 4. కె. విమల, కాకినాడ. 5. ఎన్. రాజు, రుద్రంపూర్, 6. మందలపు రోశయ్య, బండ్లవారిపాలెం. 7. ముద్దా రమేశ్, కాకినాడ. 8. కోనే నాగవెంకట ఆంజనేయులు, విశాఖపట్టణం. 9. కుమారి శమంతకమణి, మద్రాసు. 10. ఐ. హేమప్రభ, బేగంపేట.

11. వై. శశిరేఖాదేవి, బెంగుళూరు. 12. కొడమటి సాంబశివరావు, ఏలూరు. 13. కేశిరాజు క్రిష్ణ, దొడ్డిపట్ల. 14. శివాజీరావ్, దొడ్డపనేని. 15. ఎమ్. మాధవరావు, కొత్తగూడెం. 16. బి. భవానీప్రసాద్, అహమ్మదాబాద్. 17. పేరిశెట్టి హనుమంతరావు, అకివీడు. 18. జి. ప్రియదర్శిని, పేరాల. 19. పి. వి. శేషసాయి, బుచ్చిరెడ్డిపాలెం. 20. ఎన్. వాసుదేవాచార్, బెంగుళూరు.

21. ఎన్. సత్యానంద్, బెల్లంపల్లి. 22. కోకా అన్నపూర్ణ, ఖైరతాబాద్. 23. నీలం సరోజిని, తెనాలి. 24.

వి. కామేశ్వరరావు, అమలాపురం. 25. కె. సత్యనారాయణగౌడ్, చించోలి. 26. డి. అచ్చన్న, టిటిలాఘర్. 27. సి. హెచ్. గంగారాజం, బొంబాయి. 28. సి. హెచ్. రాజభుజంగరావు, మంథిని. 29. హవంతీ రఘువిమల్ ప్రసాద్, బోర్గాం. 30. వి. గోపాలశర్మ, వరంగల్.

91. చెరుకుమల్లి భాస్కరరావు, హైద్రాబాదు. 32. కోవసీమ సుశీల, చిలకలూరిపేట. 33. బి. రజనీకాంత, నేలకొండపల్లె. 34. వి. భాస్కరశర్మ, కొత్తగూడెం. 35. బొల్లాప్రగడ సుబ్రహ్మణ్యం, విశాఖపట్టణం. 36. కె. చందర్‌రావు, హైద్రాబాదు. 37. కటారి శ్రీరాములు, నూజివీడు. 38. వి. నరసింగరావు, కల్చేరు. 39. జి. నిర్మలాదేవి, అదిలాబాద్. 40. సి. కె. లీలారాణి నిజామాబాద్.

41. బి. లక్ష్మిజయప్రద, ముట్లూరు. 42. దివాకర్ల సన్యాసిరాజు, కంటాబంజి. 43. వై. ఎస్. వై. మూర్తి, పెదపల్లి. 44. జెళ్ళపల్లి క్రిష్ణారావు, గుంటూరు. 45. చోడిశెట్టి శ్రీనివాసరావు, కాకినాడ. 46. వల్లూరి సూరిబాబు, నూతక్కి. 47. జంపాల కిశోర్, తెనాలి. 48. ఎమ్. ఏ. గోపాల్, కూచనపల్లి. 49. కాళంగి మురళి, గుంటూరు. 50. బి. అచ్యుతరామరాజు, గిరిడి.

51. కాసారపు సంజీవయ్య, జగిత్యాల. 52. జి. విశాలాక్షి, హనుమకొండ. 53. ఎల్ రామగోపాల్, నెల్లూరు. 54. మేడిసెట్టి రమేష్‌బాబు, ఖమ్మం. 55. పి. గోపాలరావు, నెల్లూరు. 56. కె. అనంతరెడ్డి, నెల్లూరు. 57. బి. ఎల్. నిర్మల, మచిలీపట్టణం. 58. కె. స్వాతి, గోషామహల్. 59. కె. వి. ఆర్. స్వామి, తుని. 60. ఇ. గోపాలక్రిష్ణ, కర్నూలు. —తదితరులు.

★

చిత్రమైన పెళ్ళిలు
సస్పెన్స్



అరేబియా సముద్రంలోని లక్ష ద్వీపాల్లో పక్షిద్వీపం అతి చిన్నదైన ద్వీపం. అయితే జియాలజిస్టులు, భూగర్భ తత్వవేత్తల దృష్టిలో అది అతిముఖ్యమైనది. వాళ్ళ అంచె నాల ప్రకారం ఆ ద్వీపం చాలా పురాతనమైనది.

ఒకానొకప్పుడు ఆ ద్వీపం భారత భూభాగంలోనిదే. ఉత్తరోత్తరా సముద్రం పొంగి, చుట్టూరా ఉన్న భూమిని కబళించివెయగా, అది చిన్న ద్వీపంగా మాత్రమే మిగిలి పోయింది. అందుకే అప్పుడప్పుడు భూగర్భ శాస్త్రజ్ఞులు మాత్రం ఆ ద్వీపానికి రావటం కద్దు.

పక్షి ద్వీపంలో జనాభా ఎనిమిది వందలుంటారేమో! ఇంకా నాగరికత అక్కడికి ప్రాకలేదు. అన్నీ తాటాకు గుడిసెలే. ఆ ద్వీపానికంతా పెద్ద అయిన నాయకుడిది మాత్రం మట్టిమిద్దె.

ఆ దీవిలో చూడ ముచ్చటైన వాటిల్లో మొదటిది చర్చి, రెండవదీ ఆఖరుదీ శ్మశాన వాటిక. అక్కడి ప్రజలు చని పోయిన వారి శవాల్ని భూమిలో పూడ్చి పెడతారట.

ఆ దీవిలోని కొన్ని ప్రదేశాల్లో సాయిల్ సాంపిల్స్ కోసరం నేను వెళ్ళటం తటస్థించింది. ఒక బోటులో గంట ప్రయాణించిన తర్వాత పక్షి ద్వీపాన్ని చేరుకోగలిగాను. ఆ బోటులోని వ్యక్తిని సాయంత్రంవరకూ నా కోసం వేచి ఉండమని చెప్పి, బక్షీస్ వాడి చేతిలో ఉంచి నేను తీరం మీదకు అడుగుపెట్టాను.

ద్వీపంలో నివాసి అయిన బోటువాని బంధువు సాయంతో నేను వచ్చిన పనిని గంటలోనే పూర్తి చేసుకున్నాను. ఆ తరువాత చర్చిని సందర్శించి, శ్మశాన వాటికవైపు మరలాను.

ఆ శ్మశాన వాటిక చాలా చిన్నది. ఆశ్చర్యంగా చూస్తున్న నన్ను అక్కడి కాపరి పలకరించాడు.

"ఏమిటి సార్! ఆశ్చర్యంగా చూస్తున్నారు?"

"ఇక్కడ మరణాలు తక్కువనుకుంటాను. స్మశానం చిన్నదిగా ఉంది" అన్నాను.

"నిజానికి ఈ ద్వీపంలో మరణాల సంఖ్య ఎక్కువే! కానీ అందరికీ సరిపడే స్థలం కావాలంటే, ఈ ద్వీపం అంతా శ్మశానం చేసినా చాలదు. అందుకే ఇంత చిన్న శ్మశానం ఏర్పరచి, చనిపోయిన వారందరికీ ఈ కాస్త జాగాలోనే సరిపెట్టగలందుకు కొత్తమార్గం కనిపెట్టారు మా వాళ్లు!"

నా ఆశ్చర్యానికి అంతులేదు. "ఏమిటా కొత్తమార్గం?" అనడిగాను కాటికాపరిని.

"శ్మశానం కొద్దిరోజుల్లోనే చనిపోయిన వారి తాలూకు శవాలతో నిండిపోతుంది. అప్పుడు మేం భూమిలోంచి అస్థిపంజరాల నన్నిటినీ పెకలిస్తాం! వాటి తలల్ని మాత్రం భద్రపరచి, మిగతా ఎముకల్ని సముద్రంలో నిమజ్జనం చేస్తాం!"

"అలా వేరుచేయబడిన పుర్రెల్ని మాత్రం యెక్కడ భద్రపరచగలరు?"

శ్మశాన వాటికకు ఒకమూల చిన్న పాక ఉంది. కాపరి అందులోకి దారితీశాడు.

"వాటినెలా భద్రపరుస్తామో చూద్దురుగాని రండి! ఏదీ! ఒక సిగరెట్ ఉంటే ఇస్తారూ?"

ఆ ద్వీపంలో వాళ్ళు పొగాకు అన్నా, సిగరెట్లన్నా ప్రాణాలొదిలేస్తారు. పైగా అక్కడకు వచ్చే విదేశీయుల

దగ్గర అవి పుష్కళంగా దొరుకుతాయని వారికి బాగా తెలుసు. అందుకే ఆ ద్వీపంలో పని ఉన్న విదేశీయులు పుష్కళంగా సిగరెట్ ప్యాకెట్లు తెచ్చుకున్నారంటే చాలు తమవెంట, అక్కడ యెలాంటి పనినైనా తేలిగ్గా సాధించ వచ్చు.

జేబులోంచి సిగరెట్ ప్యాకెట్ తీసి కాటికాపరి మీదకు విసిరేశాను. వాడు మహదానంతో దాన్ని అందుకున్నాడు.

పాక తడిక తలుపును నెట్టుకుంటూ లోపలకు వెళ్లాడు. నేనూ అతడ్ని అనుసరించాను.

లోపల ఒకటే పెద్ద గది. గదిలో నాలుగువేపులా చెక్కతో చేసిన ర్యాక్ లున్నయ్. వాటినిండా మానవ కపాలాలు పేర్చబడి ఉన్నయ్. సిపాయిలు బారులు తీర్చి నిలబడ్డట్టు లైనుగా తీర్చిదిద్దబడి ఉన్నయ్. వైన్ షాప్‌లో బ్రాందీ, విస్కీ సీసాలకు మల్లే నీట్‌గా పేర్చబడినయ్ అవి.

ప్రతి కపాలం నుదుటిమీదా, కళ్ళ గుంటలపైన, తెల్లని రంగు పూయబడి ఉంది. దానిమీద అటూ ఇటూ కత్తీ, బల్లెము బొమ్మలు అతి చిన్నవిగా చిత్రించబడినై. కత్తికీ బల్లేనికీ మధ్య, చనిపోయిన వ్యక్తి పేరూ, జనన తేదీ, మరణతేదీ వ్రాయబడి ఉంది.

"చనిపోయిన వ్యక్తిని పూడ్చినాక రెండుమూడు నెలల్లో తిరిగి బైటికి తీస్తాం. ఈ ద్వీపంలో లభ్యమయ్యే ప్రత్యేక పసరుతో కపాలాన్ని శుభ్రంచేసి, భద్రపరుస్తాం. మిగతా అస్థిపంజరాన్ని సముద్రంలో కలిపేస్తాం. మనిషికి అన్ని అవయవాల్లోకి తలకాయేగదా ముఖ్యమైనది! ఆవ్యక్తి చిహ్నంగా అతడి పుర్రెను ఈ విధంగా భద్రపరుస్తాం."

వాటిని చూస్తుంటే నా మస్తిష్కంలో అనేక అనుమానాలు పొడసూపినై.

"అవునూ! ఆ పుర్రెమీద కత్తీ, బల్లెమూ చిత్రించారేమిటి?"

కాటికాపరి సిగరెట్ తీసి వెలిగించాడు.

"అన్నిటి మీదా కత్తీ, బల్లెమూ లేవు. సరిగా పరీక్షించి చూడండి!"

అతడు చెప్పిందీ నిజమే! కొన్నిటిపై గులాబీలు చిత్రించబడినై. ఆ తేడా ఎందుకు వచ్చిందీ అతడు చెప్పకుండానే అర్థమైపోయింది నాకు. కత్తీ, బల్లెమూ చిత్రాలున్న పుర్రెలు మగవారివి. పుష్పాలున్నవి స్త్రీల కపాలాలు!

మరొకమూల బైబిల్ చుట్టూ నాలుగు పుర్రెలున్నయ్. మూడు పుర్రెల మీద కత్తీ, బల్లెమూ; నాలుగోదానిమీద గులాబీ పుష్ప చిత్రాలూ!

"ఇక్కడ మిషనరీలో పని చేయటానికి వచ్చిన క్రైస్తవ మతాధికారులు చనిపోయారు. వారి తలలే అవి. ఆ నాలుగోది క్రైస్తవ సన్యాసిది!"

వాటికవతలగా మరో పుర్రె వుంది. దాని మీద పేరు లేదు. తారీకు ఒక్కటే ఉంది. ప్రక్కనే త్రాచుపాము చిత్రం ఉంది.

"మరి దీని సంగతేమిటి?" అని అడిగాను మళ్ళీ.

"ఎవరో పరదేశస్థుడు! తీరంలో దిగుతూనే త్రాచుపాము కాటుకు గురై చనిపోయాడు. అతడి పేరు మాత్రం తెలిసింది, అతడి డైరీబట్టి. అందుకే అతడి పేరూ, మరణించిన తేదీ వ్రాశాం దాని మీద. ఎప్పుడు పుట్టాడో మనకెలా తెలుస్తది గనుక!" అన్నాడు అతడు.

ప్రపంచంలోని మేధావులూ, రచయితలూ, కవులూ, గాయకులూ ఆఖరు రోజుల్లో ఇక్కడకు వచ్చి ఛస్తే ఎంత బాగుంటుంది. వారి కపాలాలు శాశ్వత పద్ధతిలో ఉంచ బడతాయి గదా! అనుకున్నాను మనసులో.

నేను నిదానంగా అక్కడి కపాలాల్ని పరిశీలిస్తుండగానే, కాటికాపరి అరప్యాకెట్ సిగరెట్లను ఊదేశాడు.

నేను వాచీవంక చూసుకున్నాను. నా తిరుగు ప్రయాణానికి ఇంకా బోలెడంత వ్యవధి ఉంది. ఈ లోపల ఎలా గడపాలి?

సోమరిపోతు మనసు, సైతాన్‌కి నిలయమవుతుందనే వాళ్ళు పెద్దలు. అలాగే నా మనసులో మళ్ళీ సైతాన్ జొరబడ్డాడు.

"అవునూ! ఈ పుర్రెలమీద ఇంత చక్కగా కత్తో, బల్లెమో, గులాబీలూ, అరుదుగా త్రాచుపాము బొమ్మలు వేసిందెవరబ్బా? అతనెవరో మంచి చిత్రకారుడై ఉండాలే!" అడిగాను.

కాటికాపరి నవ్వాడు. వాకిట్లోకి వచ్చాం ఇద్దరం!

ఎత్తైన గుట్టమీద కొబ్బరిచెట్ల గుంపులో నీట్‌గా ఓ పాక కనిపిస్తోంది. కాటికాపరి దానివైపు చూపిస్తూ, "అదే బొమ్మలువేసే వాడి ఇల్లు! అతడిప్పుడు ఇంట్లోనే ఉండి ఉంటాడు. వెళ్ళండి! ఏదీ! ఇంకో ప్యాకెట్ ఉంటే నా మొహాన పారేద్దురూ! మళ్ళీ ఈ గడ్డమీదకు మరో విదేశీయుడు ఎన్నాళ్ళకు వస్తాడో, ఏమో!" మొహమాటపడుతూ నసిగాడు కాటికాపరి.

ఇక్కడివాళ్ళ సంగతి నాకు ముందే తెలుసు గనుక, సంచీనిండా సిగరెట్ ప్యాకెట్లు నింపుకొచ్చాను. సంచీలో

చెయ్యిపెట్టి మరో సిగరెట్ ప్యాకెట్ తీసి వాడిమీదకు విసిరేశాను.

ఆ తర్వాత ఈల వేసుకుంటూ, డొంక రోడ్డుమీద నడుచుకుంటూ వెళ్ళి, గుట్ట ఎక్కి, చిత్రకారుడి ఇల్లు చేరు కున్నాను.

కొబ్బరి ఆకుల చాపమీద, చెట్టునీడలో పడుకుని ఉన్నాడు అపూర్వ చిత్రకారుడు. తన ఇంటికి వచ్చిన నూతన వ్యక్తిని చూసి అతడేం ఆశ్చర్యపడలేదు. బహుశా నాలాంటి వ్యక్తులు, అనుకోకుండా అతడింటికి రావడం పరిపాటి అయిఉండాలి కాబోలు.

ఆదరపూర్వకంగా అతడికో సిగరెట్ ప్యాకెట్ ఇచ్చాను. కూర్చోమన్నట్టు సంజ్ఞచేశాడు ప్యాకెట్ అందుకుంటూ.

అతడికి ప్రక్కగా చాపమీద కూలబడ్డాను.

"శ్మశాన వాటికనుంచి వస్తున్నారా?" అని అడిగాడు చిరునవ్వుతో.

అవునన్నట్టు తలూపాను.

చిత్రకారుడున్న నివాసం ఊరికి దూరంగా, ప్రశాంత మైన వాతావరణంలో ఉంది. అక్కడి వాతావరణం నా మనసుని సైతం సమ్మోహన పరిచింది. ఈ జియాలజిస్టు ఉద్యోగమూ, భార్యాబిడ్డలూ గనుక లేక, ముందే ఈ ప్రదే శాన్ని గనుక చూసి ఉంటే, తప్పకుండా నేను ఒక్కడ్నే ఏకాకిగా స్థిరపడిపోయి ఉండేవాడ్నే! అనుకున్నాను.

నేను ఏదేశంనుంచి వచ్చిందీ, ఏం పనిమీద వచ్చిందీ అడిగి తెలుసుకున్నాడు చిత్రకారుడు. తన పేరు గాబ్రో అని పరిచయం చేసుకున్నాడు. ఆ తర్వాత పుర్రెల ప్రసక్తి వచ్చింది.

గాబ్రో నల్లగా నీగ్రోలాగున్నాడు. మొలకు బెరడు లాంటి మొద్దు గుడ్డని చుట్టుకున్నాడు. పొడవాటి శిరోజాల్ని పైకి ఎత్తిపట్టి రిబ్బన్‌తో ముడేశాడు, మునీశ్వరుడికి మల్లే. కళ్ళు ఎర్రగా ఉన్నయ్.

గాబ్రో ఓ చిత్రకారుడిగా కాక, కేవలం పొట్టకూటి కోసం, ఆ ద్వీపంలోని నాయకుడు శాసించిన వృత్తి చేసుకొని బ్రతికే సామాన్య ఆటవికుడిలాగా తోచాడు నా కంటికి.

పది నిముషాలు మాట్లాడి, కూర్చున్న చోటినుంచి లేచాను, వెళ్ళిపోయేందుకు ఉద్యుక్తుడ్నవుతూ. వెళ్ళేవాడ్ని సాఫీగా వెళ్ళకుండా, ఆఖరిక్షణాల్లో అతడ్ని మరో పిచ్చి ప్రశ్న వేశాను.

"మరి యాభై ఏళ్ళకో, లేక వంద సంవత్సరాలకో నీవూ మరణించక తప్పదుగదా! అప్పుడు నీ కపాలాన్ని వేరుచేసి, 'కపాలశాల'లో భద్రపరుస్తారుగదా! వాటిమీద ఎవరు చిత్రిస్తారీ బొమ్మల్ని?"

గాబ్రో నావంక తేరిపార చూశాడు కళ్ళు పెద్దవిచేసి. అనుకోకుండా నా శరీరంలో భయం జరజర ప్రాకింది, అతడికి కోపాన్ని తెప్పించే ప్రశ్న వేశానేమో అని.

గాబ్రో ముఖంలో రంగులు మారినయ్. అతడి పెదవులు వణికినయ్.

అంతలోనే మళ్ళీ గాబ్రో దిక్కులు పిక్కటిల్లేలాగ వికటంగా నవ్వాడు. మళ్ళీ మళ్ళీ నా కళ్ళల్లోకి గుచ్చి గుచ్చి చూడసాగాడు.

ఒక్క ఉదటున లేచి కూర్చున్నాడు గాబ్రో. ఉక్కు పిడికిళ్ళతో నా రెండు చేతుల్నీ గట్టిగా పట్టుకున్నాడు.

"ఈ ద్వీపానికి ఇంతమంది విదేశీయులు వచ్చారు. కానీ వారిలో ఎవరూ ఈ ప్రశ్న అడగలేదు! నేను చని పోతే ఈ ద్వీపంలో నాలాంటి మంచి చిత్రకారుడు ఉండ డని ముందే ఊహించాను. అందుకనే ప్రత్యేక సదు పాయం చేసుకున్నాను."

అతడు నా చేతుల్ని వదిలేశాడు. చుట్టూ ఒకసారి కలయ జూశాడు. "అది అతి రహస్యమైనది. మీరు ఈ ద్వీపంలో ఇంకా ఎన్ని రోజులుంటారు?"

రాత్రికే వెళ్ళిపోతున్నాను అని చెబుదామనుకున్నాను. కానీ నా నోటిలోంచి అనుకోకుండానే మాట జారింది "రేపుదయం వెళ్ళిపోతున్నాను!"

"రేపుదయం వెళ్ళిపోతారా?"

"అవును!"

"ఈ రహస్యం ఎవరికీ వెల్లడించనని మాటివ్వాలి!"

"ప్రమాణం చేస్తున్నాను."

"అయితే లోపలకు రండి!" అంటూ గాబ్రో చాప మీద నుంచి లేచి ఇంట్లోకి దారి తీశాడు. నేనూ అతడ్ని అనుస రించాను.

ఒక మంచం, చిన్న టేబులు ఇవీ అతడింట్లోని ఫర్ని చరు. మరో పింగాణీ జాడీలలో రంగులూ, పసరూ ఉన్నయ్.

గాబ్రో తలగడ క్రిందనుంచి చిన్న పుస్తకాన్ని తీశాడు.

"ఈ ద్వీపంలో నివసిస్తూ నేనో అపూర్వమైన విష యాన్ని కనిపెట్టాను. మనిషి బ్రతికి ఉండగానే అతడి నుదుటి మీద చర్మాన్ని చీల్చి, చర్మాన్ని వేరుచేసి, కపాలం మీద తెల్లరంగు పూసి కత్తీ, డాలూ చిత్రించి, ఆ

అపరాధ పరిశోధన పోటీ-88[ఫలితాలు]

నవంబర్ '75 నెల "అపరాధ పరిశోధన పోటీ-88" కి సరియైన సమాధానాలు :

1. స్త్రీ కోసం.
2. పాయిసన్.
3. అపవాదులు.
4. డాబు.
5. చాక్లెట్.

పై జవాబుల ప్రకారం ఇద్దరు మాత్రమే ఆల్ కరెక్టుగా పంపారు. వీరికి ఫిబ్రవరి '76 నెలనుండి ఒక ఏడాదిపాటు "అపరాధ పరిశోధన" మాసపత్రిక ఉచితంగా పంపబడుతుంది.

బహుమతి పొందిన విజేతలు:-

1. శ్రీ వై. ఎస్. వై. మూర్తి,
   బ్రాంచ్ (పోస్టుమాస్టర్)
   పోస్టు—పెదపల్లి,
   వయా—నిజాంపట్నం,
   తాలూకా— రేపల్లె,
   గుంటూరు జిల్లా.
2. శ్రీ వి. సుదర్శన్ గుప్త,
   కేరాఫ్—వాణీ ఫ్యాన్సీ డ్రెస్సెస్,
   నందిపేట, నిజామాబాద్ జిల్లా.

మధ్యలో ఆ వ్యక్తి పేరూ, జనన తేదీ వ్రాస్తాను. తర్వాత చర్మాన్ని యథాస్థానంలో ఉంచి ఒక రకం పసరుని పూస్తాను. ఆ పసరు ప్రభావంతో చర్మం కలుసుకుపోతుంది, చీల్చిన గుర్తు కూడా తెలియరాకుండా."

"ఈ ప్రయోగాన్ని ఎవరి మీదన్నా చేసి చూశావా?" అప్పటిదాకా స్థాణువునై పోయి వింటూన్న నేను, తేరుకుని అడిగాను.

"లేదు! ఇతరులమీద ప్రయోగం చేసే అవకాశం దొరకలేదు. అందుకని నాపై నేనే ఈ ప్రక్రియను ఉపయోగించుకున్నాను. నిలువుటద్దం ముందు కూర్చుని నా నుదుటివి నేను చీల్చుకున్నాను. ఆ భాగంలో రక్తం గడ్డ కట్టేందుకు మరో పసరు పూశాను. తరువాత మామూలు రంగులతో చిత్రీకరణ పూర్తి చేశాను. ఈ చికిత్సకు మూడు గంటలసేపు పట్టింది. ఎంతో బాధను ఓర్చుకుని మరీ ఈ పనిని విజయవంతంగా పూర్తిచేయగలిగాను.

తీరా ఆపరేషన్ పూర్తి అయి, చర్మాన్ని యథాస్థానంలోకి తెచ్చిన తర్వాత నేను స్పృహతప్పిపోయి పడిపోయాను. ఎవరో నన్ను వైద్యుడి వద్దకు తీసుకువెళ్లారు. తరువాత ఇంటికి చేరాక ఈ ప్రక్రియ విధానాన్నంతా పుస్తకంలో రాసిపెట్టాను. ఇప్పుడు నేను మరెవరిపైన అయినా ఈ ప్రక్రియను విజయవంతంగా చేయగలను!"

"మరి ఈ ద్వీపంలో ఇంకెవరిపైన అయినా చేసి చూడలేకపోయావా? నీ పేరు ప్రఖ్యాతులు ఇంకా బాగా ఇనుమడించేవిగదా?"

గాబ్రో నిరాశగా పెదవి విరిచాడు. "ఈ ద్వీపంలో వారంతా తెలివితక్కువ గాడిదలు! ఒక్క మొగవాడికీ

ధైర్యం లేకపోయింది ఈ ప్రక్రియను చేద్దామంటే! ఏడాది క్రితం క్రైస్తవ మిషనరీలో పనిచేసే ఫాదరీని అడిగాను, ఈ పనికి ఒప్పుకోమని! వాడేం చేశాడో తెలుసా? ఆ పంది వెధవ అందర్నీ పిలిచి నానారచ్చచేశాడు. నేనో హంతకుడ్నట! అందర్నీ బ్రతికుండగానే చంపాలని చూస్తున్నానట!

మరొకసారి ద్వీపంలోని నాయకుడి తమ్ముడిపైన ప్రయోగిద్దామని, అతడి అనుమతికోసమై అభ్యర్థించాను. అతడు నాపైన పితూరీలు చెప్పాడు నాయకుడికి. నాకు మతిస్థిమితం లేదన్నాడు. పిచ్చిపట్టిందన్నాడు. దాంతో నన్ను ఊరు బయటకు తరిమేశారు. ఊరి చివరగా ఇక్కడ పాక వేసి, ఇక్కడనుంచి ఊళ్ళోకి రాగూడదని కట్టడి చేశారు."

"పాపం! ఇదే విదేశాల్లో అయితే నీ మేధాసంపత్తికి నిన్ను బహుమతులతో సన్మానించే వాళ్ళు!" అతడిపట్ల సానుభూతిని వ్యక్తంచేశాను.

"నిజం! క్రైస్తవ ఫాదరీ మీదా, నాయకుడి తమ్ముడి మీద పగ తీర్చుకున్నాను, వాళ్ళు నాకు చేసిన ద్రోహానికి!"

"ఎలాగ?" ఆశ్చర్యంతో అడిగాను.

"వారిద్దరి పుర్రెలమీదా, గులాబీ పుష్పాలు చిత్రించాను. దాంతో ఆ పుర్రెల్ని ఆడవాళ్ళలో జమవేశారు. ఆ విధంగా చనిపోయిన ఆ ఇద్దరి ఆత్మలకు శాంతిలేకుండా చేయగలిగాను. తద్వారా నా పగ చల్లారింది! ఏమయినా మా ద్వీపం వాళ్ళు నా మాటల్ని విశ్వసించలేకపోయినా, మీలాంటి విదేశీయులకన్నా నా ప్రయోగంలో నమ్మకం కలిగితే చాలు!" గాబ్రో తృప్తిగా అన్నాడు.

నేను గర్వంగా చిరునవ్వు నవ్వాను.

అంతలోనే గాబ్రో కలలోంచి మేలుకున్నవాడిలా త్రుళ్ళి పడ్డాడు. "విదేశీయులు! నాకు విదేశీయులతో చాలా పని ఉంది. వాళ్ళైతే నా తెలివికి మెచ్చుకుని, నాచేత ఆపరేషన్ చేయించుకోవటానికి సంతోషంగా అంగీకరిస్తారు! మీమీద ఈ ఆపరేషన్‌ని చేస్తాను. అందుకుగాను మీరు నాకేం ఫీజు ఇచ్చుకోనక్కర్లేదు. నా ప్రతిభను నిరూపించుకునేందుకు మీకు ఉచితంగా చేస్తాను. మీరు మీ దేశం వెళ్ళాక అందరికీ చెబుతారు. ఆ విధంగా నా ఖ్యాతి సముద్రాల కవతలకు వ్యాపిస్తుంది". గాబ్రో నన్ను గట్టిగా పట్టుకుని గంతులు వేయసాగాడు.

"కానీ.... కానీ...." భయంతో నాకు మాటలు గూడ రాలేదు.

"మీరుగూడ కాదూ, లేదూ అని అనకండి! నా మాటలు నమ్మండి! మీకు నావల్ల ఏమీ హాని జరగదు."

నాకు ఒళ్ళంతా ముచ్చెమటలు పోసినయ్. ఈ మోటువాడి చేతుల్లోంచి తప్పించుకుని ఎలా బయటపడగలనా అని ఆతృత పడసాగాను. అంతలో మెరుపులా నాకో ఆలోచన వచ్చింది. డిటెక్టివ్ పుస్తకాలు చదివిన జ్ఞానం అప్పుడు బాగా ఉపయోగపడింది.

"అవునూ! మీ ఆపరేషన్ భోజనం చేశాక చేయాలా, లేక కడుపు ఖాళీగా ఉన్నప్పుడా చేసేది? మామూలుగా ఏదైనా ఆపరేషన్ చేయబోయేటప్పుడు పేషెంట్ ఆహారం తీసుకోకూడదనుకుంటాను!"

గాబ్రో ఉత్సాహం చప్పబడింది. "అదీ నిజమే సుమా! నేను చేస్తే ఆపరేషన్ గూడ ఆహారం తీసుకోక మునుపే చేయాలి! మీరు ఆహారం ఎప్పుడు తీసుకున్నారు?"

నాకు మంచి అవకాశం దొరికింది.

"ఇక్కడికి వచ్చే ముందే పీకలదాకా మెక్కి వచ్చాను. ఎంత ఘోరం జరిగిపోయింది. ఆహారం తీసుకోకుండా వచ్చి ఉంటే, నీచేత ఆపరేషన్ చేయించుకుని ఉండేవాడ్ని! ఎలాంటి అవకాశం జారిపోయింది!" నిజంగానే చింతిస్తున్నట్టుగానే నటించాను.

నా ముఖంలోని భావాలకు గాబ్రోగూడ చలించిపోయాడు.

"పోనీలెండి! మీరు రేపటిదాకా ఉంటారుగదా! దయచేసి రేపుదయం ఏమీ తీసుకోకుండానే వస్తారు గదూ?"

"తప్పకుండా! సూర్యోదయం కావటంతోటే రెక్కలు కట్టుకుని రానూ! ఈ రాత్రికే ఆపరేషన్‌కి అవసరమైన ఔషధాలూ, పసర్లు తయారుచేసుకుని ఉండు!"

"ఈ రాత్రి నాకు నిద్రగూడ పట్టదు. ఎప్పుడు స దయ మవుతుందా, ఎప్పుడు నా మేధా సంపత్తిని ప్రపంచానికి చాటిచెప్పే క్షణం వస్తుందా అని చూస్తుంటాను."

"మరి నేను వెళ్ళిరానా? తిరిగి రేపుదయమే కలుద్దాం" అంటూ అతి నెమ్మదిగా నడిచి అక్కడ నుంచి బయటపడ్డాను.

గాబ్రో పాక కనుమరుగు కాగానే పరుగు లంకించుకున్నాను. మరొక్క క్షణం ఆలస్యం చేసినా, గాబ్రో మనసు మారి, నన్ను పట్టుకొని బలవంతంగానైనా ఆపరేషన్ చేస్తాడేమోననిపించింది. ఆ భయంతో చెట్టూ పుట్టా వివక్షత లేకుండా పరుగు తీశాను.

గుంటలూ, మెరక పల్లాలూ దాటుకుంటూ తీరం చేరే దాకా ఆగలేదు.

సముద్రపు ఒడ్డున బోటులో పడుకొని గురక పెడుతున్నాడు బోటువాడు.

వాడ్ని కుదించి నిద్ర లేపాను.

"అదేమిటి సార్! సాయంత్రందాకా రానన్నారుకదా? అప్పుడే వచ్చేశారేం?" బోటువాడు ఆశ్చర్యంగా చూశాడు నా వంక, కళ్ళు నులుముకుంటూ.

"ముందు బోటుని పోనీయ్!" అని అరిచాను ఆయాసంతో వగరుస్తూ.

బోటు ముందుకు సాగింది, తీరం నుంచి దూరం పోయాకగానీ నాకు గుండె దడదడా కొట్టుకోవటం తగ్గ

చరిత్ర పాఠము చెబుతున్న మాస్టారు ఒక పిల్లవాణ్ణి "1947 సంవత్సరంలో ఏమి జరిగింది?" అని అడిగాడు.

"మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది సార్!" అన్నాడు వాడు.

"1951లో ఏమి జరిగింది" తిరిగి ప్రశ్న.

"స్వరాజ్యం వచ్చి 4 సంవత్సరాలైంది సార్!" ఠక్కున జవాబిచ్చాడు.

—ఎన్. వాసుదేవాచార్, బెంగుళూరు.

హామేషా హంగామా

టైం బాంబ్ !!

రచన: ముళ్ళపూడి నాగేశ్వరరావు

జేబులో చెయ్యిపెట్టాను. సిగరెట్ పాకెట్ తగిలింది, బయటకు తీసి చూసాను సిగరెట్లు లేవు. దూరంగా విసిరేశాను. విపరీతమయిన చిరాకు కల్గింది.

"మీకు సిగరెట్ కావాలనుకుంటాను, తీసుకోండి" అంటూ సిగరెట్ అందించాడు ప్రక్కనున్న బట్టతలమనిషి.

"నో-థ్యాంక్స్" అన్నాను సిగరెట్ అందుకోకుండానే.

"ఫర్వాలేదు తీసుకోండి."

కొంచెం మొహమాటంగానే ముఖంపెట్టి అందుకున్నాను అది విల్స్ ప్లెయిన్ సిగరెట్. సిగరెట్ వెలిగించి గట్టిగా దమ్ము లాగాను. ఒక్కసారిగా వెయ్యి ఏనుగుల బలం వచ్చినట్లనిపించింది.

నా మెదడులో ఆలోచనలు రింగురింగులుగా తిరుగుతున్నాయి. బాస్ మాటలు నా చెవుల్లో మార్మోగుతున్నాయ్.

"మిస్టర్ శ్రీధర్! నువ్వు చెయ్యవలసిన పని చాలా సులభం. పద్దెనిమిదవ తారీఖున హైదరాబాద్ నుంచి కలకత్తా వెళ్ళే విమానంలో ఒక వ్యక్తి ప్రయాణం చెయ్యబోతున్నాడు. అతను మనకు చాలా అపాయకరమైన వ్యక్తి. అతన్ని చంపడానికి మేము చాలసార్లు ప్రయత్నించి విఫలు

లయ్యాము. ప్రతిసారి అతను మా ప్లానుని చిత్తుచేసాడు. అందుకే యీసారి మేము ఒక మాస్టర్ ప్లాన్‌ను తయారు చేసాం.

ఆ ప్లాను ప్రకారం పద్ధెనిమిదవ తారీఖున నువ్వుకూడా అతనితోపాటు ప్రయాణం చేస్తావ్. నీ దగ్గర ఒక పెట్టె ఉంటుంది. ఆ పెట్టెలో ఒక టైంబాంబ్ అమర్చబడి ఉంటుంది. అది సరిగ్గా రెండు గంటల పదిహేను నిమిషా లకు ప్రేలుతుంది. నువ్వీలోగా రెండుగంటలకు విశాఖ పట్టణంలో దిగిపోతావ్. తర్వాత బాంబ్ పేలుతుంది. మనం చంపుదామనుకుంటున్న వ్యక్తి తప్పకుండా చస్తాడు. ఈ పనిని నువ్వు జయప్రదంగా నిర్వహిస్తే నీకు ఏభై వేలు ఇస్తాం-బాగా ఆలోచించుకో."

నాకు దాంట్లో ఆలోచించవలసినదేమీ కనిపించలేదు. చెయ్యవలసిన పని చాలా సింపుల్. ముట్టే ప్రతిఫలం ఏభై వేలు.

సిగరెట్ అయిపోయింది. విసిరేశాను.

పక్కనున్న బట్టతల మనిషి మరొకటి అందించ బోయాడు.

"నో థాంక్స్" అన్నాను నవ్వుతూ.

మైక్‌లో లేడీ ఎనౌన్సర్ గొంతుక శ్రావ్యంగా పల్కింది. "దయచేసి వినండి కలకత్తా పోయే విమానం బోయింగ్ 707 మరొక పదిహేను నిమషాలలో బయలుదేరబోతోంది."

అంతవరకు నేలమీదపెట్టి ఉంచిన పెట్టెను చేతిలోకి తీసుకుని లేచి నిలబడ్డాను.

"ఎక్కడికి వెళ్తున్నారు?" అడిగాడు బట్టతల వ్యక్తి.

"బాత్‌రూంకి వెళ్ళొస్తాను."

"ఆ పెట్టె ఇక్కడ పెట్టి వెళ్ళండి, నేను చూస్తాను."

"అఖ్కర్లేదండి, మీకు శ్రమ" అన్నాను కదలబోతూ.

"శ్రమేముంది నేనేం మొయ్యాలా" నవ్వుతూ అన్నాడు. అంటూనే చేతిలోని పెట్టెను లాక్కొని తన పెట్టెమీద పెట్టేడు.

నాకేం చెయ్యాలో తోచలేదు. బలవంతంగా లాక్కువెళితే అసహ్యంగా ఉంటుంది. మౌనంగా ముందుకి కదిలేను. మరో రెండు నిముషాల్లో బాత్‌రూంలోంచి బయటకు వచ్చాను.

నా కాళ్ళు టక్కున ఆగిపోయాయి. బుర్ర పనిచేయడం మానేసింది. ఇందాక కూర్చున్న చోట ఆ బట్టతల వ్యక్తి లేడు!

ఆ బట్టతల వ్యక్తి పెట్టెతో సహా పారిపోయాడన్న మాట. దాంట్లో డబ్బుందని తీసుకుపోయాడా? లేక ఆ వ్యక్తి సి. ఐ. డి. నా? నేనేం చెయ్యాలిప్పుడు. ఆ పెట్టెపోతే తనకి వచ్చే ఏభై వేలు పోతాయి. కొంతసేపటికి ఆ పెట్టెలోని బాంబ్ పేలుతుంది. అతనూ, అతని చుట్టూరా ఉన్న వాళ్ళు చచ్చిపోతారు. పోలీసులు రంగంలోకి వస్తారు.

నేను ఊహించలేక పోతున్నాను. వంటినిండా చెమటలు పట్టేశాయి.

"ఇక్కడ కూర్చున్న ఆయన ఎక్కడ వెళ్ళేరు?" అక్కడే ఉన్న మరొక వ్యక్తిని అడిగాను.

"అలా వెళ్ళేరు" అన్నాడు ఎంట్రన్స్‌వైపు చూపిస్తూ, దాదాపు పరుగులాటి నడకతో వెయిటింగ్‌రూమ్ బయటకు వచ్చాను. అక్కడ బట్టతల వ్యక్తి గట్టిగా నవ్వుతూ ఎవరితోనో మాట్లాడుతున్నాడు. కాని అతని చేతిలో పెట్టె

లేదు. గబగబా అతనిదగ్గరకు వెళ్ళి-

"నా పెట్టెక్కడ ఉంది?" గాబరాగా అడిగాను.

అతను నవ్వుతూ ఒకమూలకి చూపించాడు. అక్కడ నాపెట్టె, అతని పెట్టెకూడ ఉన్నాయి. తాళం ఎప్పటిలాగే ఉంది.

"అమ్మయ్య" లోలోపలే చిన్నగా నిట్టూర్చాను.

"దాంట్లో బాగా కాష్ ఉందా? అలా కంగారుపడుతున్నారు" నవ్వుతూ అడిగాడతను.

"అబ్బే ఏం లేదు" అన్నాను గాబరా అణుచుకుంటూ.

"మీ పేరు?"

"శ్రీధర్!"

"నా పేరు శ్రీనివాసరావు వైజాగ్ వెళుతున్నాను చిన్న పనిమీద."

"నేను కూడా వైజాగ్ వెళుతున్నాను ఓ ఫ్రెండ్ దగ్గరకి."

*　　　*　　　*

విమానం బయలుదేరింది. ఎయిర్ హోస్టస్ ఇచ్చిన చాక్లెట్ నములుతూ కూర్చున్నాను.

"హలో ఇన్‌స్పెక్టర్" అన్నాడు రెండుసీట్ల అవతల ఉన్న ఒక వ్యక్తి.

"హలో" అన్నాడు శ్రీనివాసరావు పలకరింపుగా.

నా పక్కలో బాంబు పేలినట్టనిపించింది. నా గురించి పోలీసులకి తెలిసిపోయిందన్నమాట.

"మీరు పోలీస్ ఇన్‌స్పెక్టరా?" అప్రయత్నంగా ప్రశ్నించాను నేను.

"ఇపుడుకాదు. పూర్వం రిటైర్ అయి ఏడాది అయింది" చెప్పాడు శ్రీనివాసరావు.

నా గుండెలు కుదుటబడ్డాయి.

"అతను ఎవరు?"

"ప్రఖ్యాత డిటెక్టివ్ కృష్ణప్రసాద్. పేరు వినే ఉంటారు. చాలా గొప్ప పరిశోధకుడు. అనేక కేసుల్లో నాకు సహాయం చేశాడు. ప్రస్తుతం ఏదో స్మగ్లింగ్ రాకెట్‌కి సంబంధించిన కేసులో పనిచేస్తున్నాడు."

నాకు అర్థం అయ్యింది. మా ముఠా చంపదల్చింది ఆ వ్యక్తినే! నేనిప్పుడు ఈ విమానం పేల్చెయ్యదలచింది కూడా ఆ వ్యక్తిని చంపడానికే.

కళ్ళుమూసుకుని సీటు వెనక్కి జార్లబడ్డాను. రెండు గంటలకి విమానం వైజాగ్ చేరుకుంటుంది. నేను పెట్టెను విమానంలో వదిలేస్తాను. రెండుంపావుకు విమానం పేలి పోతుంది. దాదాపు విమానంలో ఉన్న వాళ్ళందరూ మరణి స్తారు. నా గుండె ఒక్కక్షణం ఝల్లుమంది. అమాయకులైన వందలమంది ప్రాణాలు నా మూలంగా బలైపోతాయి.

కాని, నా కళ్ళ ముందు నేను గడపబోయే జీవితం నాట్యం చేస్తోంది. ఈ ఏభై వేలు అందగానే ముఠాని వదిలి మద్రాసో, బొంబాయో వెళ్ళిపోవాలి. ఏదో ఒక వ్యాపా రంలో ప్రవేశించాలి. బాగా డబ్బు గడించాలి. హేమ మాలినిలాటి అమ్మాయిని పెళ్ళి చేసుకోవాలి.

టైమ్ చూసుకున్నా ఐదు నిమిషాలు తక్కువ రెండ యింది. నా వొళ్ళు వేడెక్కింది. వాచీకేసి చూస్తూ కూర్చు న్నాను. సెకన్ల ముల్లు చేస్తున్న చప్పుడు నాకు స్పష్టంగా వినిపిస్తోంది. నిముషాలముల్లు పన్నెండు దాటింది. రెండు గంటల ముప్పై సెకన్లయింది.

విమానం ఇంకా లాండ్ అవదేం? అసహనంగా కది లేను. టైము రెండు గంటల అయిదు నిముషాలు అయింది.

మైక్‌లో ఎయిర్‌హోస్టస్ తియ్యని కంఠం పలికింది "ప్రయాణీకులకు ఒక విజ్ఞప్తి. మనం ఇప్పుడు విశాఖ పట్టణం విమానాశ్రయానికి పైన ఉన్నా. సముద్రంలో తుఫాను బయలుదేరింది. అది పట్టణంలోకి కూడా వ్యాపించింది. ప్రస్తుతం మన విమానానికి క్రింద గ్రౌండ్ కంట్రోల్‌కి సంబంధాలు తెగిపోయాయి. దానికి మీరు కంగారు పడవలసిన అవసరం లేదు. మరో అయిదు నిముషాల్లో మనకి గ్రౌండ్ కంట్రోలుకి సంబంధాలు ఏర్పడతాయి. పది నిముషాల్లో మనం లాండ్ అవుతాం."

మరో పది నిమషాలు. అంటే సరిగ్గా రెండు గంటల పదిహేను నిమిషాలు. టైంబాంబ్ పేలేది కూడా సరిగ్గా రెండు గంటల పదిహేను నిమషాలకే?

అంటే నేను కూడా.........ఇంక ఆలోచించలేక పోతున్నాను. భగవాన్ ఏమిటీ వింత పరీక్ష. నే నిప్పుడు ఏం చెయ్యాలి?

విమానం ఏయిరోడ్రోమ్ చుట్టూ ప్రదక్షిణాలు చేస్తోంది. విమానం గాల్లో అటూ ఇటూ ఊగుతోంది.

"ఈ విమానం కెప్టెన్ పెద్ద ఎఫిషియంట్ కాదు" కామెంట్ చేసాడు శ్రీనివాసరావు.

నేను విమానం కుదుపుకు అటూ ఇటూ ఎగిరిపడుతున్నాను.

"మీకు విమాన ప్రయాణం అసలు అలవాటు ఉన్నట్టు లేదే! ఉండండి బెల్టుకడతాను" అంటూ బెల్టు కట్టేశాడు శ్రీనివాసరావు.

టైము చూసాను రెండూ పది. ఇంక అయిదు నిమిషాలు ఉంది సరిగ్గా....భయం భయంగా ఆ పెట్టెకేసి

చూశాను. ఆ టైంబాంబ్ నిర్వీర్యం చెయ్యాలంటే అధమం ఐదు నిమిషాలు పడుతుంది. నా బుర్ర పనిచెయ్యడం లేదు.

టైం రెండూ పన్నెండయ్యింది.

నా కళ్ళ ముందు అమ్మా, తమ్ముడూ, చెల్లాయి కని పించారు. గట్టిగా కళ్ళు మూసుకున్నాను.

"ఏమిటండీ బొత్తిగా అంత భయం?" గట్టిగా నవ్వుతు న్నాడు శ్రీనివాసరావు.

"మనం మరో రెండు నిమిషాల్లో చచ్చిపోతాం" అన్నాను ఇంక ఉండబట్టలేక.

"డోంట్ బి సిల్లీ" మందలించాడు శ్రీనివాసరావు.

కళ్ళు మరింత గట్టిగా మూసుకున్నాను. వాచీ చూడ టానికి భయంగా ఉంది.

మరో అయిదు నిమిషాలు గడిచాయి.

కళ్ళు తెరిచి వాచీకేసి చూశాను. టైం రెండు గంటల పదిహేడు నిముషాలు అయింది.

"మనం చచ్చిపోలేదా?" చిన్నపిల్లాడిలా అడిగాను.

"నో! స్టిల్ వియ్ ఆర్ ఎలైవ్."

టైంబాంబ్ ఎందుకు పేలలేదు? ఏమో....ఏమో....? ఆలోచించడానికి శక్తిలేదు.

మైక్‌లో కెప్టెన్ గొంతుక వినిపించింది "డియర్ ఫ్రెండ్స్, వియ్ ఆర్ లక్కీ, మరో రెండు నిమిషాల్లో మనం లాండ్ అవుతున్నాం."

"థాంక్ గాడ్!" అన్నాడు శ్రీనివాసరావు.

"ఈ హడావుడిలో నా వాచీ ఆగిపోయింది టైమెంత?" అడిగాడు శ్రీనివాసరావు.

"రెండూ పద్ధెనిమిది" చెప్పాను అసహనంగా.

"నో యువార్ రాంగ్. ఇప్పుడు రెండు గంటల మూడు నిమిషాలయ్యింది. మీ టైమ్ పావుగంట ఫాస్ట్" అన్నాడు మా ప్రక్కనున్న వ్యక్తి.

"యస్. యువార్ కరెక్టు" అన్నాడు మరో వ్యక్తి.

అప్పుడు అర్థమయ్యింది నాకు టైంబాంబ్ ఎందుకు పేలలేదో.

"అసలు ఈవేళ రావలసినదానికంటె విమానం ఒక పావుగంట ముందర వచ్చేసింది. అందుకే ఈ ప్రళయం" అన్నాడు టైమ్ చెప్పిన వ్యక్తి నవ్వుతూ.

ప్రాణం మీద తీపి ఎలాటిదో అప్పుడు తెలిసింది నాకు. నాలోని వివేకం వెన్ను తట్టింది.

"ప్లేన్ లాండు అయింది మీరు దిగవచ్చు" భుజం మీద తట్టాడు శ్రీనివాసరావు.

నా పెట్టెను చేతిలోకి తీసుకుని గబుక్కున లేచాను.

"మళ్ళీ కలుద్దాం" అంటున్న శ్రీనివాసరావు మాటల్ని లక్ష్యపెట్టకుండా పరిగెట్టాను బయటికి. ★

గళ్ళలుంగీ వాలా!

రచన: యన్. వి. రత్నం

ఎఱ్ఱని కళ్ళు, ముఖంనిండా మచ్చలు, గళ్ళగళ్ళ చొక్కా, ముగురు గళ్ళ లుంగీ, నోట్లో బీడీ గల ఆకారం తాలూకూ వ్యక్తిని రిక్షా ఎక్కుతూ చూచింది రాధ. అదిరిపడింది. "పగలు చూస్తే రాత్రి కలలోకి రాక తప్పదు కదా" అనుకుంటూ రిక్షా ఎక్కింది నాలుగు సంవత్సరముల తమ్ముడు బాబుతో.

అందమైన కళ్ళూ, నల్లని కురులూ, ఎర్రని రంగు చీర, తన అందాన్ని రెట్టించే ఆభరణాలు పెట్టుకున్న రాధ సెలవలను ఎంజాయ్ చెయ్యటానికి వాళ్ళ అన్నయ్య శ్యాము దగ్గరకు వెళ్తుంది.

హేండ్ బ్యాగ్‌ను విలాసముగా వూపుకుంటూ, బాబును రైలెక్కించి తనెక్కబోతున్న రాధకు అక్కడా అదే ఆకారం కనిపించింది. కళ్ళు తిరిగినంత పనైంది. ఎట్లాగో ఎక్కి సీట్లో కూర్చుంది. మనసునిండా భయం ఆవరించింది. "అసలు, ఆ రవుడీ వెధవ తననెందుకు వెంటాడుతున్నాడు. అసలే రోజులు బాగా లేవు" అనుకుంటూ అప్రయత్నముగా అటు చూచింది. గట్టిగా బీడీ దమ్ములాగి పొగ వదుల్తున్నాడు గళ్ళలుంగీ.

రైలు సాగిపోతుంది. మధ్యమధ్య గమనిస్తూనే వుంది. కానీ అతనెటో చూస్తున్నాడు. తను చదివిన పుస్తకాల్లో విలన్లను ఊహించుకున్న రాధ ఆ గళ్ళలుంగీ ఆకారానికి, మరీ భయపడిపోతోంది.

వళ్ళో కూర్చున్న బాబు దిగి అటువైపు పోయాడు. రాధమాత్రం భయపడ్తూ 'జనం వున్నారుకదా' అని తనకు తాను ధైర్యం తెచ్చుకుంటూ బాబు విషయం మర్చిపోయింది.

ఇంతలో బాబు, ఆ లుంగీ వాలా దగ్గరకు వెళ్ళాడు. బాబు చేయి లుంగీ వాలా పట్టుకొని ఆడిస్తున్నాడు బాబుని. ఇది చూచిన రాధ బాబుని పిలిచింది. బాబు రాలేదు. లాక్కొచ్చి కసరి కూర్చోబెట్టింది.

అనుమానంతో బాబు చేయి చూచింది. గోల్డు వాచీ బాబు చేతికి వుండాల్సింది లేదు. "అనుకున్నంతా అయింది"

అనుకొని, బాబు వాచీని ఆ లుంగీ వాలా కాజేసాడు అని గోలచేసింది.

అందరూ లుంగీ వాలాని అనుమానించి జేబులు వెదికారు. ఇంతలో బాబు సీటుమీద పెట్టిన వాచీని తీసి చూపెట్టాడు. అంతా సర్దుకున్నారు.

లుంగీవాలా చిరునవ్వు నవ్వాడు. చిర్రుమంది రాధకు అతని నవ్వు చూచి.

ఇంతలో ఏదో స్టేషన్లో బండి ఆగింది. రాధ ఎదురు సీటులో కూర్చున్న మనిషి దిగిపోయాడు. ఆ సీటులో లుంగీవాలా వచ్చి కూర్చున్నాడు. బాబు ఏడుస్తుంటే సముదాయిస్తుంది రాధ.

పెట్టెలోకి టికెట్ కలక్టరు ఎక్కాడు. బాబుకు రెండు చాక్లెట్సు కొనిపెట్టి, టికెట్ చేతిలో పెట్టుకొని లుంగీవాలాని గురించి ఆలోచిస్తుంది రాధ. చాక్లెట్సు తిన్న బాబు రాధ చేతిలో టికెట్ తీసుకొని ఆడుకుంటున్నాడు.

"టికెట్ ప్లీజ్" అంటూ తన దగ్గరకొచ్చిన టి. సి. ని చూడంగానే రాధకు కొండంత ధైర్యం కలిగింది. ఎట్లయినా ఆయనకు చెప్పి లుంగీవాలాను దించెయ్యాలనుకుంది. కాని, అంతలోనే రాధ దిగాలుపడిపోయింది, ఆ గళ్ళలుంగీ టికెట్ జేబులోనుంచీ తీసి యిస్తుంటే.

"టికెట్ ప్లీజ్" అంటూ తనని అడిగిన వెంటనే రాధ, బాబు చేతిలో చూచింది. బాబు దగ్గర టిక్కెట్టు లేదు. క్రింద కూడా కనబడలేదు. "బాబూ, టికెట్ ఏదిరా?" అనడిగిన రాధకు, ఏమీ చెప్పకుండా నవ్వు ముఖం పెట్టిన బాబును రెండిచ్చుకుంది. గళ్ళలుంగీమీద అనుమానం వచ్చింది.

అందరూ రాధవంకే చూస్తున్నారు, తలొక మాట అంటున్నారు.

"చూడండి, మేడమ్! చదువుకున్నట్లున్నారు. మీరు కూడా యిలా చేస్తే ఏం బాగుంటుంది. పెనాల్టీ కట్టండి, లేకుంటే ప్రక్క స్టేషన్లో దించివేయాల్సి వుంటుంది" అన్నాడు టి. సి.

"సార్" అన్న కేకతో అటు తిరిగారు రాధ, టి.సి. లు. "ఆవిడ టికెట్ కొంది. ఆ బాబు యెక్కడో పడేసినట్లు న్నాడు. ఇందాక మీ కోటు దగ్గర చేయిపెట్టాడు. జేబులో పడేశాడేమో, చూడండి" అన్నాడు గళ్ళలుంగీ.

అతనివంక అదోరకంగా చూస్తూ, జేబులు చూచుకున్న టి. సి. కి నవ్వొచ్చింది. జేబులో టికెట్ వుంది.

"అవును, ఈ బాబు నా జేబుదగ్గర చేయిపెట్టాడు, గ్రహించలేకపోయాను. సారీ మేడమ్!" అంటూ సంతకము పెట్టి ఆమె టికెట్ రిటను యిచ్చాడు.

"భలేవాడివయ్యో" అని అందరూ బాబుని అంటుంటే మనసులోనే లుంగీవాలాకు నమస్కరించింది రాధ. ★

రాజు: ఏరా చెంపలు అలా వాచెయ్......?

రఘు: గిరిజకు యివ్వాల్సిన లవ్ లెటర్ నీరజకు, నీరజకు యివ్వాల్సిన లవ్ లెటర్ గిరిజకు తారుమారయ్యాయ్‌రా!!

— యర్రగుంట్ల ఎన్. సింహులు, కడప.

వియస్. తెన్నేటి

నమ్మకద్రోహం?

డిటెక్టివ్ పవన్‌కుమార్, రివాల్వింగ్ చైర్‌లో వెనక్కివాలి, కళ్ళుమూసుకుని ఏదో ఆలోచిస్తున్న వాడల్లా, లేచి బల్లమీద బెల్లు నొక్కాడు. అతని భార్య కుసుమ లోనికి వచ్చింది.

"ఏమిటండీ?" అంది కుసుమ, వస్తూనే.

"ఒక స్ట్రాంగ్ కాఫీ పట్టుకురా" అన్నాడు పవన్ కుమార్.

సీలింగ్‌ఫాను తిరుగుతున్న చిన్న సవ్వడి, గోడ గడియారం టిక్కు టిక్కు ధ్వని తప్ప, ఆ గదిలో మరేటువంటి చప్పుడులేదు. మూడు నిముషాలు గడిచాయి.

టేబిల్‌పైని టెలిఫోను మ్రోగింది!

రిసీవర్ అందుకుని, "హలో! డిటెక్టివ్ పవన్‌కుమార్ హియర్" అన్నాడు గంభీరంగా. అవతలినుండి చెప్పేది శ్రద్ధగా విని ఫోన్ పెట్టేశాడు.

"ఎవరండీ?" అంది కుసుమ, కాఫీ అందిస్తూ.

"కమీషనర్ ఆఫ్ పోలీస్, మధుసూధనరావు ఏదో పనుందట. డ్రైవర్‌తో కారు సిద్ధం చెయ్యమని చెప్పు" అన్నాడు కాఫీ సిప్‌చేస్తూ.

2

ఇల్లు నిశ్శబ్దంగా వుంది.

డ్రాయింగ్‌రూంలో ఫానుక్రింద కూర్చుని 'ట్రూక్రైం' అనే క్రైం జర్నల్‌వైపు దృష్టిసారించి, దీర్ఘంగా చదువుకుంటున్న కుసుమ తల పైకెత్తి చూసింది.

ఎదురుగా ఒక ఆరడుగుల ఎత్తు దృఢకాయుడు నిలబడి వున్నాడు. అతను చిన్నగా నవ్వుతున్నాడు.

గుబురుగా పెరిగిన గడ్డం, దట్టమైన కనుబొమ్మలు,

ఒత్తుగా పెరిగిన మీసాలు, చిందరవందరగా వ్రేలాడుతున్న పొడుగాటి వెంట్రుకలు, మాసిన దుస్తులు, పై రెండు గుండీలు లేకపోవటంవలన షర్టులోంచి బైటికి అగుపిస్తున్న ఛాతీ, ఛాతీపైన సెనగగింజంత పుట్టుమచ్చ; అతనిచూపుల్లో నిర్లక్ష్యం, కాఠిన్యం; అతని విషపు నవ్వులో క్రౌర్యం-చిందులేస్తోంది.

"ఎవరు నువ్వు?" లేవబోయింది.

"చెప్పమంటావా? అయితే విను— నా పేరు భుజంగం! ఏడేళ్ళ కఠిన కారాగారశిక్ష అనుభవించిన తర్వాత ఈరోజే విడుదలయ్యాను."

కుసుమకు తన భర్త డిటెక్టివ్ పవన్‌కుమార్ ప్రొద్దున్న దినపత్రిలో గజదొంగ భుజంగం విడుదలైన వార్త చదువుతూ చెప్పిన మాటలు గుర్తుకొచ్చాయి.

"ఏడేళ్ళక్రితం ఈ భుజంగాన్ని నేనే జైలుకి పంపాను, అంటే- మన పెళ్ళికి పూర్వం. ఈరోజు ప్రొద్దున్నే విడుదలయ్యాడు. ఐ డౌట్! ఇప్పటివరకు ఎటువంటి గొడవ చెయ్యలేదంటేనే ఆశ్చర్యంగా వుంది. జైలునుండి తిరిగొచ్చాక నామీద పగతీర్చుకుంటానని శపథం చేసాడు కూడ!"

కుసుమకి ఒళ్ళు జలదరించింది!

పకపక నవ్వాడు భుజంగం!

"ఏం? ఆశ్చర్యపోతున్నావా? ఏడు సంవత్సరాల క్రితం భారతదేశాన్నంతా గడగడలాడించిన భుజంగాన్ని నేనే! ఓటమి ఎరుగని నన్ను నమ్మించి, మోసగించి, బంధించాడు నీ భర్త! మారువేషంలో నా స్థావరంలో ప్రవేశించి, నా పార్ట్‌నర్‌గా మారి, నా రహస్యాలు తెలుసుకుని, నన్ను నమ్మించి వంచించిన మోసగాడు నీ మొగుడు!

ఒక్కరోజు తీరికగా గడపలేని నేను, ఏడేళ్ళు కటకటాల వెనుక కృళ్ళి కృంగి కృశించిపోయాను. ఈ సుదినంకోసమే ఎదురుచూశాను! ప్రఖ్యాత డిటెక్టివ్ పవన్‌కుమార్‌ని చిత్ర హింసలు పెట్టి, నేను పడిన బాధకు రెట్టింపు అనువించేటట్లు చూస్తాను! అతని కళ్ళముందే, ఆ నమ్మకద్రోహికి ప్రాణానికి ప్రాణమైన నిన్ను చిత్రహింసలుపెట్టి, అతన్ని నరక యాతనకు గురిచేస్తాను! ఊఁ! కదలకు మిసెస్ కుసుమ! చేతులెత్తి లేచి నిలబడు" ఆజ్ఞాపించాడు భుజంగం!

చెప్పినట్లు చేసింది కుసుమ.

"నడువ్ ముందుకి."

"ఎక్కడికి?" అంది కుసుమ భయంగా.

ఫెళ్ళున నవ్వాడు భుజంగం.

"నీ మొగుడు దగ్గరికి, నేరస్థుల పాలిట సింహస్వప్నమైన ప్రఖ్యాత డిటెక్టివ్ పవన్‌కుమార్ ఇప్పుడు ఎటువంటి స్థితిలో వున్నాడో కళ్ళారా చూడటానికి!" కోటి విష నాగులు బుసలు కొట్టినట్లుంది అతని కంఠం!

గుమ్మం దగ్గరికి నడిచింది కుసుమ. బైట బోయ్ దినేష్ నేలమీద స్పృహలేని స్థితిలో పడున్నాడు.

పోర్టికోలో ఓ నల్లని ప్లిమత్‌కారు తలుపు తెరిచి పట్టుకున్న ఇద్దరు దృఢకాయుల్ని చూడగానే కుసుమ గుండె దడదడలాడింది .

ఆమెను లోనికి నెట్టి, ఇద్దరు చెరో వైపుకు ఎక్కారు. ఇద్దరి చేతుల్లోనూ రివాల్వర్లున్నాయి. భుజంగం ఫ్రంట్ సీట్లోకి ఎక్కి కూర్చుని ఆక్సిలేటర్ నొక్కి, స్టార్ట్ చేసాడు. అతని పెదవుల చివర నల్లని చుట్ట ఎర్రగా కాలుతోంది. నల్లని ప్లిమత్‌కారు శరవేగంతో ముందుకు దూసుకుపోయింది గేటుదాటగానే.

నల్లటి కిటికీ అద్దాల్లోంచి పాపం కుసుమకి ఏమీ కని పించటం లేదు!

3

"అడుగో నీ భర్త! ది గ్రేట్ డిటెక్టివ్ పవన్‌కుమార్" పకపకా నవ్వాడు భుజంగం కుసుమ మెడ పట్టుకొని ముందుకు నెట్టి.

అటువైపు చూసింది కుసుమ, ఉలిక్కిపడిందామె. తను చూస్తున్నది కలో నిజమో నమ్మలేకపోతోంది. ప్రఖ్యాత డిటెక్టివ్ పవన్‌కుమార్ అంతటి వ్యక్తిని ఆ స్థితిలో చూస్తానని కలలో ఊహించలేదు ఆమె!

అతని ఒంటిపైన కట్ డ్రాయరు తప్ప మరేం లేదు. దృఢమైన ఆ శరీరంపైన కొరడా వాతలు వుబ్బి, స్పష్టంగా అవుపిస్తున్నాయి, అతను తల వాల్చేసి వున్నాడు. చేతులు పైకెత్తి కట్టివేయబడ్డాయి. అతని పెదవి చిట్లి రక్తం కారుతోంది.

"ఏమండీ!" అని కేకేసింది కుసుమ. బలహీనంగా తల పైకెత్తి, బలవంతంగా కాళ్ళు తెరిచి చూసాడు కుసుమ వైపు.

"నువ్వా కుసుమా!" బాధగా అరిచాడు.

ప్రక్కనే వున్న దృఢకాయుడు కొరడా ఝుళిపించాడు. అతని ఒంటిపైన మళ్ళీ వాత పడింది. పళ్ళు బిగపట్టి "అబ్బ" అని అరిచాడు.

పకపకా నవ్వాడు భుజంగం!!

"ఒరేయ్ నీచుడా! దుర్మార్గుడా! ఇంత బాధపెట్టకపోతే- ఒక్కసారి గొంతు నులిమి చంపెయ్యకూడదూ? ఇంకా నీ కసి తీరలేదా? నా కుసుమనికూడ ఎందుకు తీసుకువచ్చావు?"

అడిగాడు పవన్‌కుమార్, బాధ పళ్ళ బిగువున అణుచు కుంటూ.

"గుడ్! మంచి ప్రశ్న వేశావు! మిస్టర్ పవన్‌కుమార్-నువ్వూ, నీ భార్య కుసుమ సురక్షితంగా బ్రతికి బైటపడా లంటే- ఒక్కటే మార్గం వుంది!"

"ఏమిటది?" అతని గొంతులోంచి మాటలు స్పష్టంగా రావటంలేదు, నూతిలోంచి వస్తున్నట్లున్నాయి.

కట్ డ్రాయరు, బ్రాసియరు తొడుక్కొన్న ఓ అమ్మాయి గ్లాసుతో విస్కీ అందించింది భుజంగానికి. గబగబా గ్లాసు ఎత్తి ఖాళీచేసి, చిరునవ్వుతో డిటెక్టివ్ వైపు చూశాడు. అతని పెదాలు ఎండిపోయాయి. అతనికి దాహం వేస్తోంది.

"మరేంలేదు! నీకు ప్రొఫెసర్ మార్తాండమూర్తి రహస్యంగా అందజేసిన కత్తి నాకు ఇప్పించు—అంతే!"

"కత్తా? ఎందుకు?" పళ్ళు బిగించి అడిగాడు పవన్ కుమార్.

పకపక నవ్వి "అది మామూలు కత్తికాదు. దానితో నాకెంతో పనుంది. అదంతా నీ కనవసరం! ప్రొఫెసర్ ఇచ్చిన కత్తి, ఇచ్చింది ఇచ్చినట్లు నాకు అందించు! నిన్నూ, నీ భార్యను వదిలేస్తాను! ఏమంటావ్?"

"నో! నెవర్! నేనివ్వను!!" అన్నాడు డిటెక్టివ్.

వెంటనే అతని శరీరంపైన ఆరుసార్లు మ్రోగాయి రెండు కొరడాలు!!

ప్రాణం పోతున్నంత బాధ-అతని ముఖంలో స్పష్టంగా అవుపిస్తున్నా, పళ్ళ బిగువున అణుచుకుంటున్నాడు మెలికలు తిరిగిపోతూ.

అప్పటికి ఏ రెండువందలసార్లో ఆ కొరడాలతో కొట్టి ఉండవచ్చు!

ఏ యాభై సార్లో సూదులతో పొడిచి ఉండనూవచ్చు!

స్పృహపోయింది కాబోలు-తల వాల్చేసాడు.

"ఏమండీ!!" అని రెండుసార్లు కేకేసిన కుసుమకి యిక బలం చాలలేదు.

"ఊ! నువ్వైనా చెప్పు! ఆ ప్రొఫెసర్ ఇచ్చిన కత్తి ఎక్కడుందో చెబుతావా?! నీ భర్త నీకు దక్కాలనుంటే-మర్యాదగా ఆ కత్తి ఎక్కడుందో చెప్పేసేయ్-"

"నాకు తెలీదు!" అంది కుసుమ. ఆమె చెంప ఛెళ్ళుమంది! కళ్ళంట నీరు ఉబికింది.

పవన్‌కుమార్ మెల్లిగా మెడ పైకెత్తి, తల విదిలించి, అరమోడ్పు కన్నులతో-

"వద్దు....వద్దు కుసుమా!" అతని పెదాలు కంపిస్తున్నాయి. "మన....ప్రా....ణం పోయినాసరే ఆ ఫార్ముల అబ్బ....కాదు! ఆ కత్తి ఎక్కడుందో చెప్పొద్దు...."

భుజంగం ముఖం వికసించింది. అది కత్తికాదు ఫార్ములా....అని బైటపడింది.

"కు....సు....మా! అది ప్రొఫెసర్ మార్తాండ....మూర్తికి అందించవలసిన బాధ్యత నీ....ది: అతనే స్వయంగా వచ్చేవరకు ఆ ఆ....రహస్యం ఎవరికీ చెప్పొద్దు! కు....సు....మా! నేనిక బ్రతకను, అబ్బాహ్! అది....అది వీళ్ళకి దొరికితే ప్ర....మా....దం....!! ప్రాణం పోయినాసరే...."

అంతే! తల పైకెత్తి, ఎంతో ప్రయాసపడి ఇంకా ఏదో చెప్పబోతున్న డిటెక్టివ్ పవన్‌కుమార్ ఠక్కున తల వాల్చేసాడు.

అందరూ ఆశ్చర్యంగా అటు చూసారు. అతని పల్సు పట్టుకుని చూసిన ఒక అనుచరుడు ఉలిక్కిపడ్డాడు.

డిటెక్టివ్ ముక్కు దగ్గర చెయ్యి పెట్టి చూసిన మరో అనుచరుడు, తక్కున తన చేతిలోని కొరడా వదిలేసి "బాస్! యితని ప్రాణం పోయింది బాస్!" అన్నాడు.

"వాట్?" అన్నాడు భుజంగం ఆశ్చర్యంగా.

కుసుమ స్థాణువులా నిలబడింది! ఆమె కంట కన్నీరు కారలేదు; ఆమె నోరు తెరుచుకుంది; కళ్ళు పెద్దవయ్యాయి. భృకుటి ముడిపడింది!

4

అందరి కళ్ళు కుసుమ వైపు మళ్ళాయి! భుజంగం కళ్లు నిప్పులు చెరుగుతున్నాయి.

కుసుమ చుట్టూ ఓసారి చూసింది. ఆమె ముఖంలో భయం, దుఃఖం లేవు. చుట్టూ ఓ పది పన్నెండు మంది మనుషులున్నారు. తప్పించుకోవటం అసాధ్యం. తను తల పెట్టిన పని ఈవిధంగా ఎలాగూ నెరవేరదు. కార్యసాధనకు సమయస్ఫూర్తి అవసరం.

"చూసావుగా! నీ భర్తకి పట్టిన గతే నీకూ పడుతుంది, చెప్పు! ఆ కత్తి ఎక్కడుంది? అది నీ దగ్గరే వుందని తేలి పోయింది. చెబుతావా. ఛస్తావా?"

ఒక కొరడా ఛెళ్ళుమని ఆమె వీపు చురికిపోయేటట్లు తగి లింది. ప్రాణం పోయినంత బాధ కలిగింది ఆమె మెత్తని శరీరానికి.

మళ్ళీ ఆరు కొరడాలు గాల్లోకి లేచాయి.

"ఆగండి!!!" గొంతు చించుకొని అర్చింది ఆమె.

"నేను.... నేను.... కుసుమని కాను!"

"ఆఁ....!!" అందరూ ఆశ్చర్యచకితులైయ్యారు.

"షటప్! అంతా అబద్ధం!" అన్నాడు భుజంగం.

"కాదు! నిజం. నన్ను నమ్మండి-కావాలంటే చూడండి!" అంది ఆమె.

కొంగు తొలగించింది. జాకట్టుపైన రెండు హుక్స్ విప్పింది.

ఎత్తుగా అవుపిస్తున్న రొమ్ముల మధ్య చెయ్యిపెట్టి బలంగా లాగింది. ఆమె చర్మం కదిలింది. ఆశ్చర్యం!

ఆమె ముఖానికి గట్టిగా అతుక్కుపోయి, చర్మరంగుతో కలిసిపోయిన రబ్బరు, చెవుల వెనుకనుండి కూడ గట్టిగా లాగగానే, చేతిలోకి ఊడివచ్చింది! 'ప్లాస్టిక్ మాస్క్'తో పాటు కాటుకలాంటి నల్లని శిరోజాలు ఊడివచ్చాయి.

దిగ్భ్రాంతులయ్యారు అందరూ. భుజంగం విస్మయంగా ఆమె వైపు చూశాడు.

గోధుమరంగు రింగురింగుల బాబ్డు హెయిర్ ఆమెది. ఆమె బుగ్గలు సూదిపెట్టి పొడిస్తే చివ్వున రక్తం చిమ్మేటట్లున్నాయి. బంగారు బంతుల్లాంటి ఆమె యవ్వనగిరులు, జాకెట్టులోంచి సహానికి పైగా తొంగిచూస్తున్నాయి. ఎర్రని దేహచ్ఛాయ-ఆమెది!

"ఇప్పుడైనా నమ్ముతారా?" అందామె భుజంగం వైపు చూసి.

"ఎవరు నువ్వు? ఏమిటీ నాటకం? ఈ భుజంగాన్ని మోసంచేసి బ్రతికి బట్టగట్టగలననేనా నీ ఉద్దేశం?" అన్నాడు భుజంగం.

"ఏం? నిన్ను మోసంచేస్తే — నన్ను బట్టగట్టుకో నియ్యవా?" క్రింద పెదవిని కొరుకుతూ చిలిపిగా అని, కిల కిల నవ్వింది!

"స్టాప్ ది నాన్సెన్స్! సుప్రసిద్ధ డిటెక్టివ్ పవన్‌కుమార్

ఏమయ్యాడో చూశావుగా?" అన్నాడు భుజంగం, విస్కీ-గ్లాసు అందుకుంటూ.

ఆమె చిన్నగా నవ్వింది — ఆ నవ్వులో రాచఠీవి ఉట్టి పడుతోంది.

"డియర్ భుజంగం—" అని రెండడుగులు ముందు కేసి, "నేను కూడ నీలాగే ప్రొఫెసర్ మార్తాండమూర్తి అప్పగించిన కత్తికోసం—ఈ నాటకం ఆడాను. అతని భార్యలా నటిస్తూ, పన్నెండు రోజులుగా అతన్ని నీడలా కనిపెడుతూ వచ్చాను, అది పవన్‌కుమార్ దగ్గరే వుందని పొరబడ్డాను. అతని భార్య కుసుమని మాయంచేసి, ఆమె స్థానంలో అవతరించాను. నా మారువేషం—అతను కని పెట్టలేకపోయాడు."

"అయితే, ఇప్పుడు అసలు కుసుమ ఎక్కడుంది?"

"నా దగ్గరే వుంది. కాష్‌బాక్స్ చేతిలో పెట్టుకుని, డబ్బు కోసం ఇల్లంతా గాలించినట్లు, ఆ కుసుమని నా దగ్గిర బందీగా ఉంచుకుని, ఆ డిటెక్టివ్ ఇంట్లో బందీగా చేరాను నేను- ఛఛ!"

"ఇప్పుడు కుసుమెక్కడుంది?"

ఆమె కిలకిల నవ్వింది. "చెప్పానుగా నా దగ్గర?!"

"ఊఁ తెల్సు! నే నడిగేది ఆమెను బంధించిన చోటు."

మళ్ళీ నవ్విందామె- "అమ్మో ఆశే! నాకు కావల్సింది, నీకు కావల్సింది- ఆ కత్తే! కత్తి కుసుమ దగ్గరుంది- కుసుమ నా దగ్గరుంది; నేను నీ దగ్గరున్నాను!"

విలాసంగా ఆవలిస్తూ ఒళ్ళు విరుచుకుని-

"సో లెటజ్ కమ్ టు ఎన్ ఎగ్రీమెంట్! ఏమంటావ్?" అంది ఆమె.

"నా ప్రాణాలెలాగూ నీ చేతిలో వున్నాయి; నేను ప్రాణాలకు తెగించే ఈ సాహసానికి పూనుకున్నాను. ఫార్ములా వివరాలు ఆ కత్తిలో దాచి, అది పవన్‌కుమార్‌కి ఇచ్చేసి, భద్రపరచమని చెప్పి మాయమైయాడు ప్రొఫెసర్. నేను ఆ ఫార్ములాని సంపాదించి, ఏ శతృదేశానికో అమ్మేసి డబ్బుచేసుకోవాలని నిర్ణయించుకున్నాను. నీ ఉద్దేశం?"

"ది సేమ్! ఫార్ములా అమ్మేసి, కాష్ చేసుకోవటం!"

"గుడ్! అయితే నీకు ఇక నా ప్రాణం కావాలో, కుసుమ కావాలో ఆలోచించుకో! అటో ఇటో తేల్చుకోవాల్సింది నువ్వు."

భుజంగం ఆలోచించసాగాడు.

"ఇంతకీ ఈ సాహసానికి ఎందుకు దిగావు? అసలు నువ్వెవరు?" అడిగాడు.

"మిస్టర్ భుజంగం! వివరాలు తరువాత చెబుతాను. నా పేరు కౌసల్య. నా షరతులకి అంగీకరించినట్లైతే వెంటనే కారు సిద్ధం చెయ్యించు. మనం బయలుదేరుదాం" అందామె.

"ఐ ఆక్సెప్ట్! కానీ నీ వెంటవచ్చిన తర్వాత, నన్ను మోసగించవని నమ్మకం ఏమిటి?"

కౌసల్య ఫక్కుమని నవ్వింది. వీణను చకచక మీటినట్లు, విరగబడి నవ్వింది!

"గజదొంగ భుజంగానికి భయమా? పెద్దపులి నగరంలోకి అడుగుపెట్టడానికి భయపడకూడదు భుజంగం. నమ్మకం పెట్టుకుని నడువు, నా మాటలే నీకు హామీ. నా హృదయమే అందుకు సాక్ష్యం! భుజంగం! నాకు నువ్వంటే ఇష్టం, నీకూ నామీద ఇష్టముంటే ఇద్దరం కలిసి- ఒకటైపోదాం, డబ్బు స్వాధీనం చేసుకుని, ప్రపంచాన్ని ప్రక్కకు నెట్టి


ఎక్కడా
చచ్చారండీ!

అంతరిక్షానికి ఎగిసిపోదాం! ఏమంటావ్ డియర్?" కవ్వింపుగా అంది కౌసల్య.

మెరుపుతీగలాంటి అందగత్తె కోరి చెంతకు చేరుతోంది! భుజంగం పెదవిపైన నవ్వు విరిసింది. మంత్రం వేసినట్లు అతనిలో క్రౌర్యం—ఆ క్షణం ఎక్కడికో ఎగిరిపోయింది!

పెదాలు తృప్తిగా బిగించి, తల పంకించాడు భుజంగం.

5

అదొక పెద్ద భవనం—ఆ భవనం పోర్టికోలోకి వచ్చి ఆగింది నల్లని ప్లిమత్ కారు. కౌసల్య, భుజంగం, అతని అనుచరుల్లో ప్రముఖులైన ఇద్దరు దృఢకాయలు—కారు దిగారు.

భుజంగం జేబులో రివాల్వర్ - చేతివేళ్ళకు చల్లగా తగుల్తోంది. ఎటువంటి ప్రమాదాన్నైనా ధైర్యంగా ఎదుర్కోటానికి సిద్ధంగా వున్నారు-భుజంగం, అతని యిద్దరు అనుచరులు.

భుజంగం చుట్టూ పరీక్షగా చూస్తున్నాడు. అధునాతనమైన ఆ పెద్దభవనం చుట్టూ, విశాలమైన కాంపౌండ్, నిండైన గార్డెన్ అందాలు వొలకబోస్తోంది; పరిమళాలు వెదజల్లుతోంది. పిల్లగాలికి - రంగురంగుల పూవులు తలలాడిస్తున్నాయి పోర్టికోలో ఓ పెద్ద డాడ్జికారు ఉంది. ప్రక్కనే ఓ మోటార్‌బైక్.

"దండాలమ్మగారు" అన్నారు నౌకర్లు.

"రండి నాతోటి" అంది భుజంగాన్ని. ఆమె వెనుక ముగ్గురూ విశాలమైన డ్రాయింగ్ హాల్లోంచి, ముందుకు వెళ్ళారు. వరుసగా గదులు. ఆధునికంగా అలంకరింపబడిన ఫర్నిచర్, గోడలకు సీనరీలు, కర్టెన్లు, ఆ కర్టెన్లు కదిలితే

మ్రోగే చిరుగంటలు. బెడ్‌రూంలోకి అడుగుపెట్టారు. మధుర మనోహరంగా వున్న ఆ గది - ఎయిర్ కండిషన్డ్ చెయ్యబడినది.

గోడకున్న ఓ పఠం క్రింద మీట నొక్కింది కౌసల్య. మూలనున్న డన్లప్‌బెడ్-జర్రున ప్రక్కకి జరిగింది. క్రిందకి సొరంగంలా మార్గం ఏర్పడింది. క్రిందకి మెట్లున్నాయి. ముందు కౌసల్య, వెనుక భుజంగం అనుచరులు, ఆ వెనుక భుజంగం-క్రిందకి దిగసాగారు. క్రిందమెట్టు తలుపుపైన-మూడుసార్లు తట్టింది కౌసల్య. తలుపు తెరిచిన ఓ ఖాకీ యూనిఫార్మ్ వ్యక్తి ఆమెను చూడగానే ఎటెన్షన్‌లో నిల బడి సెల్యూట్ చేశాడు. లోనికి వెళ్ళారు.

ఫుట్‌బాల్ ప్లేగ్రౌండ్ - అంత విశాలంగా వున్న పెద్ద హాలు అది. వరుసగా రైఫిల్సు పట్టుకున్న సిపాయిలు నిల బడి వున్నారు. కౌసల్యని చూడగానే మిలిటరీ ఫాషన్‌లో సెల్యూట్ చేస్తున్నారు.

కను చివర్ల నుండి అంతా గమనిస్తూనే ముందుకు నడు స్తున్నాడు భుజంగం. సిపాయిలు పెద్ద బలశాలులుగా లేరు. వాళ్ళ చేతుల్లో రైఫిళ్ళే గనుక ఉండకపోతే, భుజంగం ఒక్కడే వాళ్ళలో నలుగురేసి చొప్పున ఎదుర్కోగలడు. అంతగా వాళ్ళు తిరగబడితే జేబులో యమదూతలాంటి రివాల్వరు ఉండనే వుంది. అందర్నీ పిట్టల్లా కాల్చి పారెయ్య గలడు!

కౌసల్యని చూడగానే, ఎదురుగా గోడకున్న యినుప చక్రాన్ని గిరిగిర తిప్పాడొక వ్యక్తి. గరగరమంటూ, గోడలో ద్వారం ఏర్పడింది.

ప్రఖ్యాత డిటెక్టివ్ పవన్‌కుమార్ భార్య కుసుమ ఆ

గదిలో మంచం మీద కూర్చుని వుంది.

"హల్లో మిసెస్ కుసుమ! భోజనం అందిందనుకుంటాను. ఎలా వుంది ఏర్పాటు?"

ఆమెను బంధించిననాటినుంచి, ఆమెకు ఏ లోపమూ జరగకుండా అన్నీ అమర్చింది కౌసల్య. ఆమె వేసిన ప్రశ్నకి విసురుగా లేచి నిల్చుని, "యూ బ్రూట్! యూ డెవిల్! నువ్వు మనిషివి కావు" అంది కుసుమ.

"నన్నెందుకిలా బంధించావు?" అని అడిగింది కోపంగా.

"మిసెస్ కుసుమ! యింతవరకు నీతో నాకు పనేమీ వుండదని, అసలు నీకు ఏమీ తెలీదని పొరబడి, నిర్లక్ష్యం చేసాను. కానీ నేను ఏ ప్రయోజనాన్ని ఆశించి నిన్ను బంధించానో, ఆ పని ఇక్కడే నెరవేరుతుందని ఇప్పుడు తెల్సుకున్నాను. చెప్పు! నీ భర్త నీకు యిచ్చిన కత్తి ఎక్కడుంది?" అడిగింది కౌసల్య.

"ఏ కత్తి?"

"ఊఁ! నటించక! నాకు అన్నీ తెలుసు. నీకు ఆ కత్తి విషయం పూర్తిగా తెల్సుననీ తెలుసుకున్నాను."

"నాకు అర్థం కావటం లేదు" అంది కుసుమ.

వెటకారంగా నవ్వింది కౌసల్య. "అదే ప్రొఫెసర్ మార్తాండమూర్తి నీ భర్తకు అందించిన కత్తి; నిన్ను భద్రపరచమని ఆ డిటెక్టివ్ నీకు అప్పగించిన కత్తి" అంది.

"షటప్! నాకు ఆయనేకత్తీ ఇవ్వలేదు! నీ కెవరు చెప్పారు?"

వ్యంగ్యంగా నవ్వి, "యిప్పుడు చచ్చి స్వర్గాన వున్న నీ మొగుడు చనిపోతూ నాతో పలికిన అంతిమ వాక్కులవి" అంది కౌసల్య.

ఒక్కసారి టైంబాంబ్ ప్రేలినట్లు అదిరిపడి "ఆఁ! ఆయన చనిపోయారా?" అని క్షణంలో తేరుకొని, "యూ డర్టీరోగ్! నీలాంటి క్లాస్‌ఫోర్ లేడీ చేతిలో చచ్చేటంతటి అప్రయోజకుడు కాడు నా భర్త! కండలు తిరిగిన గండర గండల్ని, మెరికల్లాంటి రౌడీల్ని, పిడుగుల్లాంటి నేరస్తుల్ని ఎందర్నో అదరగొట్టి, వాళ్ళపాలిట సింహస్వప్నం నాభర్త! ఆయన్ని నువ్వు చంపటమా?" అని వెక్కిరింపుగా నవ్వింది కుసుమ.

భుజంగం చటుక్కున తలపైకెత్తి, "నోర్ముయ్! కండ చీమ తొండంలోంచి దూరి మెదడు దొలిస్తే, ఏనుగంతటి జంతువు గిలగిల తన్నుకుని చస్తుంది. కప్పని మింగే పాముంటే- ఆ పాముని తన్నుకుపోయే గ్రద్దొకటి ఉంటుంది మిసెస్ కుసుమ! నీ భర్తని చంపింది నేనే!" అని నవ్వాడు.

"ఇతనెవరో తెలుసా? ఏడు సంవత్సరాలక్రితం యావత్ భారతదేశాన్ని గడగడలాడించిన గజదొంగ భుజంగం!" అని అతని దగ్గరగా జరిగి, చెయ్యి పట్టుకుంది కౌసల్య. భుజంగం తన ఇద్దరు అనుచరులవైపు చూసి, రహస్యంగా ఏదో సైగచేసాడు.

"ఊఁ! చెప్పు. ఆ కత్తి ఎక్కడుందో మర్యాదగా చెబుతావా లేదా?" అంది కౌసల్య.

"నాకు ఏ కత్తి ఇవ్వలేదు. మీకు మతేమైనా పోయిందా?"

"అధికప్రసంగం! ఖాన్!" అని ఓ అనుచరుడి వైపు చూసి, ఆడపులిలా ఆజ్ఞాపించింది కౌసల్య. గోడకున్న కొరడా అందుకున్నాడు ఖాన్.

కౌసల్య నడుముచుట్టూ చెయ్యివేసి, గబుక్కున తన ముందుకు లాక్కుని, గిర్రున వెనుతిరిగాడు భుజంగం!

"వాటీజ్ దిస్!" అంది కౌసల్య.

భుజంగం పెదవిపైన చిరునవ్వు, అతని చేతిలో రివాల్వర్ మెరుస్తున్నాయి! అతని ఇద్దరు అనుచరులు, ఖాన్ మీదకు లంఘించుకుని, మెడపైన ఒక్క గుద్దుగుద్ది, కొరడా లాక్కున్నారు.

6

కౌసల్య, భుజంగం, అతని ఇద్దరు అనుచరులు ఎక్కిన నల్లరంగు ప్లిమత్ కారు, ముందు కెళ్ళిపోగానే మెట్లమీద నిలబడి చూస్తున్న భుజంగం తాలూకు మరో ఇద్దరు వ్యక్తులు గబగబ లోనికి పరుగెత్తారు. ఆ భవనంలో మిగిలిన భుజంగం అనుచరులు పదిమందీ ఆ ఇద్దరివైపు చూసారు. "వాళ్ళు వెళ్ళిపోయారు! క్విక్!" అన్నారు ఇద్దరూ.

చేతులుపైకి కట్టబడి, స్థంభానికి బంధించిన పవన్ కుమార్, మెల్లిగా తలపైకెత్తి- "ఊఁ! విప్పండి?" అన్నాడు. తన శరీరంపైన తట్లుతేలి కొరడావాతల్లా ఎర్రగా మెరుస్తున్న చారికలవైపొకసారి చూసుకుని నవ్వుకున్నాడు. వెంటనే నలుగురు వ్యక్తులు పరుగెత్తుకుంటూ వచ్చి, ఎటెన్షన్‌లో సెల్యూట్ చేసి, అతన్ని బంధవిముక్తుడ్ని చేసారు.

అతను చకచక ఆ హాలుదాటి ప్రక్కగదిలోకి పరుగెత్తాడు. ఆ గదిలో ఓ మంచం వుంది. పెద్ద నిలువుటద్దం, టేబిల్, దానిపైన టెలిఫోన్. రిసీవర్ అందుకుని ఓ నంబరు డయల్ చేసి, "హల్లో" అన్నాడు హడావుడిగా. చేతికున్న రిస్టువాచి చూసుకున్నాడు, సెకెన్లముల్లు స్పీడుగా పరుగెడుతోంది.

అవతలివైపునుండి పోలీస్ కమీషనర్ మధుసూధనరావు కంఠం వినిపించింది.

"హల్లో! గుడ్ మాన్సర్! నేను సికింద్రాబాద్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వినోద్ని మాట్లాడుతున్నాను. కమీషనర్జీ! వెరీ అర్జెంట్! ప్లీజ్ నోట్! పాస్ ఆర్డర్స్ టు కంట్రోల్ రూం జంట నగరాల్లోని పెట్రోల్ వాన్స్కి వార్త అందించండి. సిట్యుయేషన్ ఫాలో—బ్లాక్ ప్లిమత్ కారు, నంబరు ఎ డి వై 6574; ఈస్ట్ నెహ్రూనగర్ ఏరియా; లొకేషన్-ప్లీజ్ రిపోర్ట్ సర్! ద్దాన్ని ఆపకుండా, దాని గమ్యస్థానం తెల్సుకోవాలి. విత్తౌట్ ఎనీ డిస్టర్బెన్స్ నోట్ ఇట్స్ పొజిషన్! క్విక్! మేక్ హేస్ట్ సర్! అర్జెంట్" అన్నాడు కంగారుగా.

"ఓ. కే." పి. సి. కంఠం ఖంగుమంది.

అంతవరకు డిటెక్టివ్ పవన్కుమార్గా అద్భుతంగా నటించిన ఇన్స్పెక్టర్ వినోద్ తృప్తిగా నవ్వుకున్నాడు. మారువేషం పూర్తిగా తొలగించి, చక చక డ్రెస్సు మార్చుకున్నాడు.

డ్యూటిలో వున్న పోలీసు వుద్యోగిలో వుండవలసిన అధికారదర్పం వొలకబోస్తూ బైటికొచ్చి, భుజంగం అనుచరులుగా నటించిన పోలీసు కాన్స్టేబుల్స్ అందర్నీ వెంటనే బయలుదేరమని ఆజ్ఞాపించి గబగబ భవనం బైటికి పరుగెత్తాడు.

7

కెవ్వుమని అరిచింది కౌసల్య ఆ హాల్లో వున్న ఆమె అనుచరులందరూ రైఫిళ్ళు అందుకున్నారు. భుజంగం రివ్వాల్వర్ని గాల్లోకి పేల్చి,

"కదిలారో మీ బాస్, ఈ కౌసల్య ప్రాణం పోతుంది" అని అరిచాడు. అందరూ స్థాణువులై నిలబడిపోయారు.

"డోం! రైఫిళ్ళు క్రింద పారేసి, చేతులెత్తండి...."
అని గర్జించాడు భుజంగం..

కౌసల్య అతన్ని కవచం కవరు చేస్తోంది - చెప్పినట్లు చెయ్యక తప్పలేదు వాళ్ళకి.

"ఇలా ముందుకి రండి!" అని ఆజ్ఞాపించాడు భుజంగం వెనక్కి అడుగులేస్తూ.

ఇరవై మంది అనుచరులు చేతులు పైకెత్తి ముందుకి వచ్చారు.

"ఎవరూ కదలవద్దు! సాహసం చేస్తే ప్రాణాలు పోతాయి జాగ్రత్త" అని హెచ్చరించాడు భుజంగం.

"మిస్ కౌసల్యా! ఎందుకలా గింజుకొంటావు?" అన్నాడు మళ్ళీ.

"ఛీ! దుర్మార్గుడా! నేనూ - నా జీవితంలో మోసాలు చేసానురా! కానీ నీలా నమ్మకద్రోహం చెయ్యలేదు."

"మోసంలో నిజాయితీ, నియమాలు, న్యాయధర్మాలు కూడానా?"

ఆమె నిస్సహాయస్థితికి, ఆమెలో ఉవ్వెత్తున ఎగిసిపడు తున్న దుఃఖాగ్రావేశాలకు ప్రతిచిహ్నంగా, ఆమె కళ్ళల్లోంచి నీళ్ళు ధారాపాతంగా వర్షించాయి. ఆమె పెదాలు కంపిం చాయి.

"నిన్ను నేను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నానని తెలిసి, నా ప్రేమను స్వీకరించి, నన్ను యింత మోసం చేస్తావను కోలేదు! నమ్మకద్రోహి!" అని అరిచింది.

"ఎవరు నమ్మకద్రోహి!! యూబిచ్! డిటెక్టివ్ పవన్ కుమార్ ఇంట్లో-అతని భార్యగా చేరి, అతన్ని అనుక్షణం వంచిస్తూ, అతన్ని నమ్మించి - అతన్నుండి ఫార్ములాలు

కాజెయ్యడానికి మకాంవేసిన నువ్వు-నమ్మకద్రోహివి!" అని ఘీంకరించి, కుసుమవైపు తిరిగాడు. రివాల్వర్ స్టడీగానే పట్టుకుని, "ఇలారా కుసుమా!" అని పిలిచాడు.

ఆ కంఠం వినగానే, కౌసల్య గుండె గుభిల్లుమంది. కుసుమ ముఖం వికసించింది.

అప్పటివరకు బొంగురుగా, భీకరంగా వున్న భుజంగం కంఠం, ప్రశాంత గంభీరస్వరం అనుకరించింది.

ఒక్కసారి మారిపోయిన ఆ కంఠాన్ని గుర్తించి, కౌసల్య— "నువ్వు....నువ్వు...." ఏదో అనబోయింది. ఆమె పెదాలు వంకర్లు తిరిగి, మాటలు తడబడ్డాయి.

"నేను నువ్వనుకుంటున్నట్లు భుజంగాన్ని కాను! నేనే డిటెక్టివ్ పవన్‌కుమార్‌ని!" అన్నాడు, అప్పటివరకు గజ దొంగ భుజంగంలా నటించిన డిటెక్టివ్. కౌసల్య పై ప్రాణాలు పైనే పోయాయి.

"ఏమండీ!" అంటూ పరుగెత్తుకొచ్చింది, అతని భార్య కుసుమ. అతని కుడిభుజంమీద వాలిపోయింది.

భుజంగం అనుచరులుగా నటించిన ఆ ఇద్దరు దృఢకాయుల్లో - ఒకతను సబ్‌ఇన్‌స్పెక్టర్ హుస్సేన్, రెండవ అతను హెడ్‌కానిస్టేబుల్ వీరస్వామి.

"ఊఁ! లోపలికి పదండి!" అని ఆదేశించాడు ఎస్. ఐ. హుస్సేన్ కౌసల్య అనుచరుల్ని ఉద్దేశించి.

అంతలోనే ఇన్‌స్పెక్టర్ వినోద్, పోలీసు బలగంతో పాటు బిలబిలమంటూ, లోనికి ప్రవేశించాడు. అందర్నీ పోలీసులు ఎరెస్ట్ చేశారు. కౌసల్యచేతికి బేడీలు తగిలిస్తుంటగా,

"మిస్ కౌసల్యా! నువ్వొక్కర్తివే రూపం మార్చుకొని

మాయచేయగలవనుకోకు! నువ్వు హత్య చెయ్యబడ్డాడని భ్రమపడ్డావే-ఆ డిటెక్టివ్‌గా నటించింది యితనే" అన్నాడు పవన్‌కుమార్, వినోద్ భుజం తట్టి.

మెడక్రింద చెయ్యిపెట్టి, చర్మంగిల్లి, ముఖానికున్న ప్లాస్టిక్‌మాస్క్ తొలగించాడు డిటెక్టివ్ పవన్‌కుమార్. మెడక్రింద వున్న సెనగగింజంత మచ్చ కూడా వూడి వచ్చింది.

8

"నమస్కారం పవన్‌కుమార్‌గారూ!" అంటూ కన్సల్టింగ్ రూంలోకి అడుగు పెట్టిన వ్యక్తివైపు చూసి,

"ప్రొఫెసర్ మార్తాండమూర్తి! మీరా! ఇవ్వాళ పిడుగు పడేటట్లుందే!" అన్నాడు.

"అదేమిటండీ అలా అంటారు?" నవ్వుతూ అన్నాడు ప్రొఫెసర్.

"రండి కూర్చోండి....ఏం తీసుకొంటారు? ఎనీ టిఫిన్ ఆర్ డ్రింక్స్?"

"వద్దొద్దు ఇప్పుడేమొద్దుగానీ మీ మిసెస్ కనిపించదేం?"

"పని మీద బైటికి పంపించాను. యింతకాలం ఎక్కడున్నారు? చెప్పా చెయ్యకుండా అమాంతంగా ఎలా వూడి పడ్డారు?" అన్నాడు ఆశ్చర్యంగా.

"ఇంతవరకు ఎవరికంటా బడకుండా ఢిల్లీ, బాంబే, కలకత్తా నగరాల్లో తల దాచుకొంటూ వచ్చాను. నేను అనుకొన్నపని నెరవేరింది. పవన్‌జీ! మీకు నా కృతజ్ఞతలు ఎలా తెలుపుకోవాలో అర్థం కావటం లేదు. మీరు నేను భద్రపరచమని ఇచ్చిన కత్తి కోసం ఎంతో చాకచక్యంగా నాటకమాడి, దుండగుల్ని పట్టి బంధించారని మిమ్మల్ని అమోఘంగా ప్రశంసిస్తూ ప్రచురించిన వార్తలు, నిన్నటి

న్యూస్ పేపర్స్‌లో చదివి ఎంతో ఆనందపడ్డాను. మీ ఫీజు ఎంతో తెలియచేస్తే—" అంటూ, జేబులో వున్న నోట్లకట్టపైకి చెయ్యి పోనిచ్చాడు ప్రొఫెసర్.

"జస్ట్-ఎ-మినిట్" అంటూ లేచి నిలబడ్డాడు పవన్ కుమార్.

ఆ గదిలో వున్న మైన్ స్విచ్ ఆఫ్‌చేసాడు. వెంటనే బల్లమీద టెలిఫోన్ చక్రం తిప్పినట్లు గిర్రుమని తిరిగింది. ఉలిక్కిపడి వెనక్కి జరిగాడు ప్రొఫెసర్. డిటెక్టివ్ పవన్‌కుమార్ నవ్వుతూ ముందుకొచ్చి, బల్లమీద టెలిఫోన్‌ని చేత్తో పట్టుకొని తిప్పాడు. చేతిలోకి వచ్చింది. దానిక్రింద రెండు అంగుళాలలోతు వున్న అర ఒకటి వుంది. అందు లోనే వుంది ఓ కత్తి!

కత్తిని చేతిలోకి తీసుకొని, "ఈ కత్తికోసమే ఆ దుండగులు ప్రయత్నించి దొరకక తికమక పడ్డారు. యిదొక సీక్రెట్ షెల్ఫ్...." అన్నాడు పవన్‌కుమార్ కుర్చీలో కూర్చుంటూ.

"డిటెక్టివ్‌ల ఇంట్లో రకరకాల వింతలుంటాయని వినటమేకాని చూడటం జరగ లేదు" అన్నాడు ప్రొఫెసర్.

"అంతేకాదు ప్రొఫెసర్‌జీ- డిటెక్టివ్‌ల ఇంట్లో ఇంతకు మించిన విచిత్రాలుంటాయి. నిజం చెప్పాలంటే డిటెక్టివ్‌లే విచిత్రమైన మనుష్యులు, డిటెక్షన్ విచిత్రమైన వృత్తి! వాళ్ళు అవలబించే పద్ధతులు చిత్రంగానూ, విడ్డూరంగా ఉంటాయి" కత్తితో ఆడుకొంటూ చెప్పాడు డిటెక్టివ్ పవన్ కుమార్.

"ప్రొఫెసర్ సాబ్! అసలు డిటెక్టివ్‌ల గురించి మీ అభిప్రాయమేమిటి?"

"కష్టాల్లో, ఆపదల్లో చిక్కుకొని, గిలగిలలాడే అభా

గ్యుల్ని కాపాడటానికి అవతరించిన మహానీయులు. డిటె క్టివ్‌లు దైవాత్మ స్వరూపులు."

"అది వృత్తిధర్మం. అంతేకాదు- దుష్టులకు, దుర్మార్గులకు, కపటనాటక సూత్రధారులకు మృత్యువుతో సమానం డిటెక్టివ్‌లు" గంభీరంగా అన్నాడు పవన్‌కుమార్.

"ఆc! ఇదిగో మీ కత్తి" అన్నాడు కత్తిని అతనికి అందిస్తూ.

అది ఆరంగుళాల పొడవు కత్తే అయినా, కత్తి బ్లేడు మాత్రం రెండే అంగుళాలు. పిడిమాత్రం లావుగా, పొడుగ్గా, విశాలంగా ఉంటుంది. కత్తిపైన లెదర్ కేసు తొలగించి చూసాడు. తళతళా మెరుస్తోంది.

పిడి గట్టిగా లాగి, పెన్‌క్యాప్‌లా గిరగిర తిప్పాడు. పిడి చేతిలోకి వచ్చింది. క్లిక్‌మంటూ పెట్టెలా తెరిచాడు. లోపలవున్న నీలంరంగు కాగితంచూసి తృప్తిగా నవ్వుకున్నాడు. కాగితం విప్పిచూసాడు. తెల్లగా వుంది. లోపల ఏమీ రాసిలేదు.

"వాటీజ్ దిస్ పవన్‌జీ! దీంట్లో ఉండాల్సిన ఫార్ములా ఎక్కడ!"

"ఏ ఫార్ములా ప్రొఫెసర్?" నవ్వుతూ ప్రశ్నించాడు డిటెక్టివ్ పవన్‌కుమార్.

"ఏమిటీ మోసం? నన్ను నమ్మించి మోసం చేస్తావా?"

పకపక నవ్వాడు పవన్‌కుమార్. అతను బల్లకి అవతల ప్రక్కనుండటం వలన అతని చేతిలో రివాల్వరు కూడ వుందని తెలీదు ప్రొఫెసర్‌కి!

"నిన్ను మోసంచేసానా ప్రొఫెసర్! ఓ వాటెపిటీ" అంటూ చటుక్కున రివాల్వర్ తీసి అతనికి గురిపెట్టాడు పవన్‌కుమార్.

"చేతులెత్తు ప్రొఫెసర్! హాండ్సప్ ఎండ్ గెటప్ క్విక్" అన్నాడు కఠినంగా. చేతులు పైకెత్తి లేచి నిలబడ్డాడు ప్రొఫెసర్.

"నువ్వు ప్రొఫెసర్ మార్తాండమూర్తివి కావని నేను ముందే గ్రహించాను మిస్టర్ జగపతి; ఐ మీన్ ప్రొఫెసర్ జగపతీ! నువ్వే వస్తానని నాకు ముందే తెలుసు!" బాంబు పడట్లు అదిరిపడ్డాడు, ప్రొఫెసర్ మార్తాండమూర్తి వేషంలో ఉన్న ప్రొఫెసర్ జగపతి. వెలవెలబోతూ చూసాడు డిటెక్టివ్ వైపు.

"నేనెలా తెల్సుకున్నానని నివ్వెరబోతున్నావా? ముందే చెప్పానుగా—డిటెక్షన్ విచిత్రమైన వృత్తి అని!"

ప్రొఫెసర్ జగపతికి ఎంతో సన్నిహితంగా ఉండే మార్తాండమూర్తి అతని సహపాఠి. అతను ఏదో రిసెర్చి చేస్తున్నాడని, 'స్పెక్ట్రొస్కొపీ'లో ఏదో రహస్యంగా పరిశోధన సాగిస్తున్నాడని తెలుసుకొని, అతనిమీద కన్ను వేసి ఉంచాడు. అతను కనిపెట్టిన 'ఎక్స్-రే' లాంటి కొన్ని కిరణాల ప్రభావం వలన పుట్టు గుడ్డివారికి దృష్టిబలం లభిస్తుందని తెల్సుకున్నాడు.

అదే ఫార్ములాని రివర్సుచేసి, కొన్ని సైంటిఫిక్ పద్ధతుల ద్వారా ప్రయోగిస్తే, మామూలు మనిషి గుడ్డివాడు కావటమే కాదు, నిముషానికి కొన్ని వందలమందిని, వేలమందిని కూడ చంపవచ్చు. ఆ ఫార్ములా కనిపెట్టటం పూర్తి అయ్యిందన్న విషయం రూఢిగా తెలియలేదు ప్రొఫెసర్ జగపతికి. కానీ మార్తాండమూర్తి ఎందుకో హఠాత్తుగా డిటెక్టివ్ పవన్‌కుమార్ దగ్గరకెళ్ళినట్లు తెల్సుకొన్నాడు. కానీ అటు వెళ్ళిన మార్తాండమూర్తి ఎంతకీ

తిరిగిరాకపోవటంతో కంగారుపడ్డాడు.

ఉమెన్స్ కాలేజి తరపున వచ్చిన ఆహ్వానాన్ని పురస్కరించుకొని స్టూడెంట్స్‌కి ప్రైజ్ డిస్ట్రిబ్యూట్ చెయ్యడానికి వెళ్ళిన డిటెక్టివ్ పవన్‌కుమార్ భార్య కుసుమని చాకచక్యంగా బంధించాడు జగపతి. ఆమెను తీసుకెళ్ళటానికి వెళ్ళిన డ్రైవర్ దాసు, మారువేషంలోని కౌసల్యని గుర్తించలేదు. కౌసల్య ప్రొఫెసర్ జగపతి పెర్సనల్ సెక్రెటరీ.

మొదట్లో కౌసల్యని గుర్తించలేక పోయినా పవన్ కుమార్‌కు ఆమె ప్రవర్తనలో కొన్ని అసాధారణ మార్పులు కనిపించాయి. రాత్రివేళ పడకగదిలో వెలుగు ఇష్టపడే తన భార్య-కనీసం బెడ్‌లైట్ అయినా వెలగనివ్వకపోవటం; తేనెలాంటి రుచి, పట్టుపరుపులాంటి స్పర్శనిచ్చే కుసుమ శరీరంలో మరోరకం మార్పు-స్పష్టంగా గ్రహించి, ఆమె తన భార్య కాదని నిర్ణయించుకొన్నాడు.

ఆమెను బంధించటం సులభమే అయినా, తన కుసుమ జాడ తెలియటం కష్టమని, అసలు అంతర్నాటకం ఏమిటో గ్రహించటం సులభం కాదని, కావాలనే ఆమెకు దూరంగా వుండేవాడు. కానీ ఎంతకీ రహస్యం తెలియకపోవటంతో, చక్కటి పథకం రూపొందించి - గజదొంగ భుజంగంలా నాటకం ఆడి రహస్యాన్ని ఛేదించాడు. కౌసల్య భవనాన్ని గుర్తించి, ప్రొఫెసర్ జగపతికి కూడ పాత్ర ఉందని పసిగట్టాడు.

"నువ్వు వస్తావని ఎదురుచూసాను! వచ్చావు! చిక్కావు!.... ఊఁ! కదలకు నా రివాల్వర్ గురి తప్పదు" అంటున్నా వినకుండా ప్రాణాలకు తెగించి, పవన్‌కుమార్ హెచ్చరిక నిర్లక్ష్యంచేస్తూ జేబులోంచి రివాల్వర్ మెరుపులా బైటికి లాగాడు జగపతి! కానీ—పవన్‌కుమార్ చేతిలో

రివాల్వర్ రెండు బుల్లెట్స్ ఎగజిమ్మింది!

జగపతి చేతిలో రివాల్వర్ ఎగిరిపోగా, అతని కుడి చేతి మణికట్టునుండి రక్తం ప్రవహించింది! బాధతో మెలికలు తిరిగి పోతున్న జగపతి, పవన్‌కుమార్ పోలీసులకి ఫోన్ చెయ్యటం గమనించి, వెనక్కి తిరిగి పరుగెత్తాడు.

కానీ పవన్‌కుమార్ చిరునవ్వు చొలకబోస్తూ, ఫోనులో మాట్లాడి, యిన్‌స్పెక్టర్ వినోద్‌ని వెంటనే రమ్మని చెప్పి, రివాల్వింగ్ చెయిర్‌లోకి వాలి, జేబులోంచి సిగరెట్ తీసి వెలిగించుకొన్నాడు.

రెండు చేతులు వెనక్కి విరిచి మళ్ళీ కన్సల్టింగ్ రూంలోకి ఒక్కతోపు తొయ్యబడిన ప్రొఫెసర్ జగపతి వైపు నవ్వుతూ చూసి, విలాసంగా పొగవదిలాడు డిటెక్టివ్ పవన్‌కుమార్.

దృఢకాయుడైన బోయ్ దినేష్‌ని చాటుదెబ్బ తీస్తేతప్ప ఎదురుదెబ్బ తీసి తప్పించుకోవటం ప్రొఫెసర్ లాంటి అల్పకాయులకు సాధ్యం కాదు. లోపల నుండి రివాల్వర్ ప్రేల్పు వినిపించగానే, దినేష్ మెలుకువగా వుండటంవలన ప్రొఫెసర్ మళ్ళీ బందీ అయ్యాడు.

పావుగంటలో ఇన్‌స్పెక్టర్ వినోద్ బూట్లు టకటక లాడిస్తూ వచ్చాడు.

9

"హల్లో ప్రొఫెసర్‌జీ! ఏమిటిలా దయచేశారు? ఇవ్వాళ పిడుగు పడేటట్లుందే" అన్నాడు డిటెక్టివ్ పవన్‌కుమార్, లోనికి వస్తున్న వ్యక్తిని చూసి.

"అయితే యింకేం, ఉరుములు, మెరుపులు కూడ వస్తాయి. చల్లని వర్షం కురిసి అలుముకొన్న మేఘాలు తొలగిపోయి, ప్రశాంతంగా ఉంటుంది" అన్నాడు ప్రొఫె

సర్ మార్తాండమూర్తి నవ్వుతూ.

'పిడుగులు పడేటట్లుంది' అనగానే 'ఉరుములు మెరుపులు కూడ వస్తాయి' అన్న జవాబు వాళ్ళు ఏర్పాటు చేసుకొన్న కోడ్.

"రండి! రండి! ఇంతకాలం ఎక్కడున్నారూ ఏమిటి? మరీ అంత సీరియస్‌గా రిసెర్చ్ చేస్తున్నారా?" అడిగాడు బల్లమీద బటన్ నొక్కుతూ.

"నో మిస్టర్ కుమార్! నేను మీకు చెప్పిన ప్రకారం నా పరిశోధన కొనసాగించాను. విజయం సాధించాను. అతి దారుణమైన ఆ ఫార్ములానే కాస్త మాడిఫై చేసి, మార్పు తెచ్చాను. ఈ క్రొత్తఫార్ములాని, తలక్రిందులుచేసి, బుర్ర బ్రద్దలు కొట్టుకొన్నా మారణాయుధంగా రూపొందించలేరెవ్వరూ!" చెబుతున్నాడు ప్రొఫెసర్ మార్తాండమూర్తి. ప్రక్క గదిలోంచి కుసుమ రావటంతో ఆపుజేసాడు. ఆమె వినయంగా నమస్కరించింది. ప్రతి నమస్కారం చేసాడు మార్తాండమూర్తి. "యిప్పుడే వస్తా"నంటూ వెంటనే లోపలికి వెళ్ళింది కుసుమ.

"పవన్‌జీ! మీరుచేసిన సహాయం మర్చిపోలేను. మీ పరిశోధన వివరాలు, మిమ్మల్ని, మీ ప్రజ్ఞని అమోఘంగా ప్రశంసిస్తూ వివిధ పత్రికల్లో ప్రచురించినవి చదివి తెలుసుకొన్నాను. అప్పుడు నేను బెనారస్‌లో వున్నాను. అక్కడ కొంతమంది ప్రొఫెసర్స్‌ని కాజువల్‌గా ఫ్రెండ్‌షిప్ చేసుకుని, థియరిటికల్‌గా ప్రొసీడ్ అయ్యాను, అనుకొన్నది సాధించాను."

పవన్‌కుమార్ మెదడులో నాలుగు నెలలక్రితం, తొలిసారి మార్తాండమూర్తి, ఒక క్లయింట్‌గా వచ్చి తను కనిపెట్టిన ఫార్ములా గురించి చెప్పి, అది అనుకోనివిధంగా ఒక

భయంకర మారణాయుధంగా మారిందని, ఆ ఫార్ములా కోసం ఎవరో తనని వెంటాడుతున్నారని, తన సహాయం కోరిన సంఘటన మెదిలి కదిలిపోయింది.

"పవన్‌జీ! నేను నా స్నేహితుడిగా భావించి, అప్పుడప్పుడు కొన్ని పరిశోధన రహస్యాలు బైటపెట్టటం వలన, ఆ జగపతి, కౌసల్య కలిసి నా చుట్టూ వలవిసిరారు. వాళ్ళని నేను అనుమానించలేదు. అయినా సమయానికి మీ సహాయం కోరటంవలన, ఎటువంటి ఆపదకు, అపాయానికి మార్గం ఏర్పడలేదు. పవన్‌జీ! థాంక్యూ వెరీమచ్. ఇంత చేసిన మీరు నాకు మరో చిన్నసహాయం చెయ్యాలి.''

"చెప్పండి."

"నా ఈ ఫార్ములా ప్రభుత్వానికి సురక్షితంగా అందజేసే వరకు మీ సహకారం కావాలి. ఆ తర్వాత మీ ఫీజు."

"నో-నోమిస్టర్ మూర్తీ ....! ఫీజు మాటకేంగానీ, అది మీ రెప్పుడైనా ఇవ్వొచ్చు; ఇక నా సహాయసహకారాలంటారా—అవి ఎప్పుడూ ఉండనే ఉన్నాయి!" అంటూ డ్రాయరు సొరుగులో రహస్యంగా ఉంచిన ఫార్ములా కాగితం తీసి అందిస్తూ, కత్తిలోంచి ఫార్ములా బైటికి తియ్యవలసిన అవసరం యెందుకు కలిగిందో వివరించాడు పవన్‌కుమార్.

"దట్ డజింట్ మ్యాటర్ మచ్" అని ఫార్ములాని పరీక్షగా చూశాడు. జేబులోంచి లైటర్ తీసి వెలిగించాడు. ఫార్ములా కాగితం భగ్గుమని అంటుకొంది!

ప్రొఫెసర్ మార్తాండమూర్తి కళ్ళు ఆనందంతో మెరిసాయి! ఒక దారుణ మారణాయుధానికి సంబంధించిన ఫార్ములా నశించిందన్న తృప్తి అతని కళ్ళల్లో ప్రస్ఫుటమౌతోంది!!

★

ఈనెల జోక్స్

— ఎన్. రాజు

ఒకతను తనభార్యని 5 గంటల ప్రాంతంలో హత్య చేశానని, తనను అరెస్టు చేయవలసిందని ఇన్‌స్పెక్టర్‌ను కోరాడు.

"5 గంటలకు హత్యచేస్తే ఇప్పుడు ఆరవుతుంది. ఇంత సేపు ఎక్కడున్నట్లు?" ప్రశ్నించాడు ఇన్‌స్పెక్టర్.

"ఓ! అదాండి. మరేమో ఈ చాకు వాడిదైనదని షాపు వాడు మోసపుచ్చాడండీ. వాడి చాకు వాని మొహాన కొట్టి, నా డబ్బులు నే తెచ్చుకున్నానండీ. అందుకే కొద్దిగా ఆలస్యం ఐంది."

*   *   *

"బుద్ధి గడ్డితిని ఆ అమ్మాయికి కన్ను కొట్టాన్రా."

"ఇంతకూ ఏమైందేమిటి?"

"ఇంకా అయేదేమిట్రా నా ఖర్మ. తాళి కట్టించుకునే దాకా వదలలేదు."

*   *   *

ఇన్‌స్పెక్టర్ వెంగళ్రావ్ 'నక్సలైట్'ను పట్టుకోవడానికి, ఊరవతల కాపువేశాడు.

నిశ్శబ్దాన్ని భంగంచేస్తూ "మావో.... మావో" అనే అరుపు వినబడింది.

జీప్‌మీదినుండి ఒక్క జంప్‌చేసి, ముళ్ళనుకూడ లెక్క చెయ్యక, పరుగెత్తి ఓ పల్లె యువతిని పట్టుకున్నాడు.

"చెప్పు, మీ మావో అనుచరులు ఎక్కడ?" అని గద్దించాడు. "అదేటయ్యా, మావో అంటే, నా పెనిమిటయ్యా" అంది ఏడుస్తూ.

* * *

ఒక త్రాగుబోతుల గుంపు దగ్గరకి మంత్రిగారు వెళ్ళి, తన మహోపన్యాసాన్ని దంచేస్తున్నాడు.

"మహాజనులారా! ఈ కష్టదినాల్లో మీరు వొళ్ళు వంచి, దీక్షగా పనిచేయాలి. ఆనాడే....మన...."

"ఇంతకూ ఎవర్రా అలా అరిచేది?" అడిగాడొక త్రాగుబోతు.

"ఎవడో సన్నాసి! ఇప్పుడే త్రాగొచ్చినట్టుందిరా" చెప్పాడు మరో త్రాగుబోతు.

* * *

విజయనగర రాజుల శిల్పకళానైపుణ్యానికి కళారాధనకు పరమానంద భరితుడైన ఓ కళోపాసకుడు మూలగా ఒక స్తంభానికి ఆని ఉన్న స్త్రీ ప్రతిమను చూస్తూ—

"ఆహా! ఏమి ఈ లలన లావణ్యపు ఆ ముఖారవిందం. నునుపు చెక్కిలి, గులాబి బుగ్గలు, కోటేరు ముక్కు."

ఇంకా క్రిందికి వర్ణిస్తూ—"ఏమీ ఈ స్థనద్వయ లోయల క్రమ్మిన చీకట్లు...."

అంతే! ఆ అమ్మాయి గూబ గుయ్యిమనిపించి "ఏమొయ్యోయ్, యేదో ఊర్కుంటే, మితిమీరి పోతున్నావే," అంది రుసరుసలాడి వెళ్తూ.

నిజంగానే కళోపాసకుని కళ్ళు చీకట్లు క్రమ్మాయి.

*　　　*　　　*

ఊరు చివర ఒంటరిగా దొరికిన అమ్మాయిని చూసి పాట ఎత్తాడు రాజబాబు.

"దెబ్బకు దయ్యం
ఒదిలిస్తాను...."

"నేనే దెయ్యాన్నైతే, నన్ను వదిలించట మేమిట్రా" అందా వయ్యారి.

అంతే! రాజబాబు పత్తాలేడు.

*　　　*　　　*

పోస్టుమెన్:- ఇంకా ఎంతకాలం రాస్తారు సార్, మీరు కథలు?

రచయిత:- ఏం? నా రచనలు నీకు బాగా నచ్చాయా?

పోస్టుమెన్:- నా ఖర్మ. తిరిగొచ్చే మీ రచనలను తేవడానికి చస్తున్నాను నేను!!

*　　　*　　　*

అందమైన అమ్మాయిలంటే మహాపిచ్చి కామేశ్వరరావ్‌కి. నాజూగ్గా బట్టలు, చేతికి ఉంగరాలు, గడియారం ధరించి అమ్మాయిలను కన్నుకొడుతూ వెంటపడేవాడు.

ఓ రోజు కారులో వెళ్తూ ఊరు బయట ఉన్న అందమైన ఓ అపరంజి బొమ్మను చూశాడు. ఒంపు. సొంపులకి కైపెక్కి—

"పదిస్తాను వస్తావా?" అన్నాడు.

ఆ అమ్మాయి నవ్వి, చేతులెత్తింది.

పిచ్చిగా కామేశ్వర్రావు దగ్గరి కెళ్లాడు.

"ఇక్కడ కాదు ఆ గుడిసెలో...." అంది దూరంగా ఉన్న గుడిసె వైపు నడుస్తూ.

ఆమె వెంట వెళ్ళాడు. ఆ అమ్మాయి తలుపు తీసి లోన అడుగెట్టింది. కామేశ్వర్రావు అడుగు పెట్టాడు. అంతే.

లోన ఉన్న నలుగురు వస్తాదులు చితక తన్ని, ఉంగరం గడియారం పాకెట్‌మని లాక్కొని కారెక్కి వెళ్ళి పోయారు.

* * *

"బియ్యం కిలో ఎంత అంటే, 4-50 చెబుతావటయ్యా. అసలే గుండెజబ్బు మనిషి. ఆయనల్లు దెవరనుకొన్నావు?"

"ఎవరండీ?"

"హెడ్ కానిస్టేబులు వెంకటస్వామి."

"మరి ఆయనే చెప్పాడండీ!"

"ఏమని?"

"మా మామగారు వస్తారు. కిలో ఎంతంటే 40-50 అని

చెప్పమన్నాడండీ?"

* * *

"రాత్రి నేను చనిపోయినట్లు కల వచ్చిందే" చెప్పాడు భర్త.

"అయ్యో భగవంతుడా! ప్రొద్దున్నే వెళ్ళి ఇన్సూర్ చేసిరండి."

* * *

ఇన్‌స్పెక్టర్: దొంగను పట్టడానికి మా పోలీసు కుక్కలు శాయశక్తులా ప్రయత్నిస్తున్నాయి.

ఇంటాయన: అబ్బే నేను మిమ్మల్ని కుక్కలనలేదండి.

* * *

యమధర్మరాజు: చిత్రగుప్తా! ఏమిటి ఈ భటులు ఇండియాకి వెళ్ళి పాపులను తేలేదా?

చిత్రగుప్తుడు: క్షమించాలి మహాప్రభూ, ఇండియాలో ఇప్పుడత్యవసర పరిస్థితి ఉందని మన భటులు వెళ్ళటానికి భయపడుతున్నారు.

★

చెప్తా వినండి?

ప్రపంచంలో ఏయే దేశాలు డబ్బును ఏ విధంగా పిలుస్తారో సెప్టెంబర్ '75 సంచికలో కొన్ని ఇచ్చాము. మరికొన్ని —

రష్యా	—	రూబుల్
ఆఫ్ఘనిస్తాన్	—	రూపీ
చైనా	—	యూనాన్
పర్షియా	—	క్రాన్
టర్కీ	—	పౌండ్స్
సియాం	—	టికల్
బల్గేరియా	—	లెవ్
ఇరాక్	—	దీనార్
జెకోస్లొవేకియా	—	క్రౌన్
గ్రీస్	—	డ్రాచ్మా
హంగేరి	—	క్రౌన్
పోర్చ్యుగల్	—	మిల్ రీస్
రుమేనియా	—	లియూ
స్పెయిన్	—	పెసేటా
స్కాట్లాండ్	—	పౌండ్స్
మెక్సికో	—	డాలర్
అర్జెంటైనా	—	పెసో
దక్షిణ ఆఫ్రికా	—	పౌండ్స్
బ్రెజిల్	—	మిల్ రీస్
చిలీ	—	పెసో
పెరూ	—	లిబ్రా

—డి. రామకృష్ణ.

ప్రాణమున్న శవాలు

దివాకర్ల సన్యాసిరాజు



అర్ధరాత్రి పన్నెండు గంటలైంది.

సుజాతా బేంక్ గేటుదగ్గర ఆగిందో కారు.

సూటు హేటులో ఉన్న ఓ వ్యక్తి కారు దిగాడు.

తిన్నగా గేటువైపు నడిచాడు.

గేటుదగ్గరున్న గుర్ఖా "కోన్ హై" అన్నాడు సూట్ వాలా దగ్గరగా వచ్చి.

అంతే. సూట్‌వాలా చెయ్యెత్తి గుర్ఖా ముఖంమీద కొట్టాడు. ముఖం చితికిపోయి క్రిందపడి గింజుకోసాగాడు.

గుర్ఖా గుండెమీద సూట్‌వాలా బూటు పడింది. గుర్ఖా ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి. సూట్ వాలా గేటుని సమీపించి, తాళంకప్ప పట్టుకొని లాగాడు. తక్కున ఊడిపడింది. బేంక్ ముఖద్వారం కూడా సునాయాసంగా తెరుచుకొని, పని పూర్తి చేసుకొని పైకొచ్చాడు.

మరోక్షణంలో కారు దూసుకుపోయింది.

2

"హల్లో బ్రదర్! మొన్నమొన్ననే 'దయ్యాల క్లబ్బు' గొడవ వదిలిందంటే మరో తద్దినం వచ్చి పడింది, మనకు. నిన్న రాత్రి హాస్పటల్‌నుండీ ఓ శవం మాయమైంది. నిన్న ఉదయం బెరియల్ గ్రౌండ్‌లో పాతిపెట్టిన మరో శవం మాయమైంది. రాత్రి సుజాతా బేంక్ ఘోరంగా దోచుకోబడింది. బ్రదర్, యీ విశాఖలో ఎప్పుడైనా విన్నామా ఇలాంటి ఉపద్రవాలు? నాకైతే కాలూ చెయ్యీ ఆడటం లేదు," అంటూ డిటెక్టివ్ చక్రవర్తికి ఎదురుగానున్న కుర్చీలో కూలబడ్డాడు, ఇన్‌స్పెక్టర్ దామోదరం.

"బేంక్ దోపిడి వివరాలు ఇప్పుడే పేపర్లో చూశాను. ఏమిటి విశేషాలు" అడిగాడు చక్రవర్తి.

"మొత్తం ఇరవై ఐదు లక్షలు దోచుకోబడ్డాయి. గూర్ఖా శవం పోల్చుకోలేనంతగా చితికిపోయి వుంది. తాళా లన్నీ విరిగి పడున్నాయి. ఎలాంటి యిన్స్ట్రుమెంటూ ఉప యోగించి తీసిన గుర్తులు లేవు. ఏ ఆచూకి దొరకలేదు. ఒకరో యిద్దరో, పదిమందో, ఎందరు బేంక్ కొల్లగొట్టారో కూడా నిదర్శనాలు లేవు. ఫింగర్ ప్రింట్సు లేవు. ఒకే వ్యక్తి పుట్ ప్రింట్సు మాత్రం కనబడ్డాయి" అన్నాడు ఇనస్పెక్టర్ దామోదర్.

దామోదర్ చెప్పింది మౌనంగా కళ్ళు మూసుకొని విన్నాడు చక్రవర్తి.

"పద-ఓసారి వెళ్ళి చూద్దాం" అంటూ లేచాడు చక్రవర్తి. మరో రెండు నిముషాల్లో దామోదర్ జీపు సుజాతా బేంక్ వైపు పరుగెత్తింది.

"గూర్ఖా హత్య ఎన్ని గంటలకి జరిగింది?" అన్నాడు చక్రవర్తి.

"పన్నెండు - ఒంటిగంట మధ్య జరిగి ఉంటుందని, పోస్టుమార్టం కాగానే వివరంగా తెలియజేస్తామని చెప్పారు డాక్టర్" అన్నాడు దామోదర్.

జీప్ సుజాతా బేంక్ సమీపంలో ప్రక్కగా ఆగింది. చక్రవర్తి దిగి జాగ్రత్తగా పరిశీలించసాగాడు. వెంటనే పోలీస్ బందోబస్తు జరగడంవల్ల బేంక్ వైపు మరెవర్నీ రానీయలేదు.

"ఇదిగో గుర్ఖా యిక్కడ పడివున్నాడు" అన్నాడు దామోదర్ గుర్తింపబడిన ఓస్థలం చూపించి. తల పంకించి ఆ ప్రదేశమంతా పరిశీలిస్తూ ఓచోట ఆగిపోయి మోకాళ్ళపై కూర్చొని చూశాడు. ఇసకలో, రెండు టైర్ గుర్తుల మధ్య ఆయిల్ పడి మట్టి తడిసి ఉంది ఆయిల్‌తో.

కీ బంచ్‌లోని నైఫ్ తీసి ఆ ఆయిల్ కలిసిన మట్టిని తీసి పొట్లాంకట్టి కోటు జేబులో పెట్టుకొన్నాడు. తలుపులు, గొళ్ళాలు, సేఫ్, అన్నీ క్షుణ్ణంగా పరిశీలించాడు.

"ఓకే....పద. మరేం పనిలేదు" అన్నాడు చక్రవర్తి.

జీపు బయలుదేరింది.

"డాక్టర్ రిపోర్టు, ఫింగర్ ప్రింట్సు రిపోర్టులు ఎప్పు డొస్తాయి?" అన్నాడు చక్రవర్తి సిగరెట్ అంటిస్తూ.

"స్టేషన్‌కి వెళదాం. ఈపాటికి సిద్ధంగా ఉంటాయి" అన్నాడు దామోదర్.

3

టిఫిన్‌చేసి మెయిన్‌రోడ్డులో ఉన్న ఓ హోటల్ నుండి పైకొచ్చి, సిగరెట్ అంటించి బులెట్ స్టార్ట్ చేశాడు చక్ర వర్తి అసిస్టెంట్ భాస్కర్.

బులెట్ మీద కూర్చోబోతూ అప్పుడే వచ్చి రోడ్ ప్రక్కగా ఆగి ఉన్న హిల్‌మన్ కారు వైపు చూశాడు. క్షణంపాటు నివ్వెరపోయి, మళ్ళీ చూశా డటు వైపు. డ్రైవింగ్ సీట్లో ఓ వ్యక్తి కూర్చొని ఉన్నాడు. తలపై హేట్ ఉంది. కారులో ఉండటంవల్ల మిగతా వేషధారణ, ఆకారం తెలియలేదు.

కారు ఆగినా ఆ వ్యక్తి దిగలేదు. బొమ్మలా ఎదురుగా చూస్తూ స్టీరింగ్‌పై చేతులుంచి కూర్చున్నాడు కదలకుండా.

'ఎవరీ వ్యక్తి. ఎక్కడో చూసినట్లు....ఎస్....గోపాల క్రిష్ణ. గోపాలక్రిష్ణ నాలుగురోజుల క్రితం హాస్పటల్లో చని పోయాడు. అతడి శవం మాయమైంది. అతడి ఫొటో ఈ రోజు పేపర్లో వేశారు. మరి ఇతను కారులో తిరుగుతున్నా డేమిటి?'

కారువైపు చూశాడు భాస్కర్. అది యింపోర్టెడ్ కారు. నెంబర్ నోట్ చేసుకొన్నాడు. ఇంతసేపైనా కారులోని గోపాలక్రిష్ణలో చలనం లేదు.

అనుమానాశ్చర్యాలతో బుల్లెట్ యింజను ఆపి, కారు వైపు నడిచాడు భాస్కర్.

"హల్లో! గోపాలక్రిష్ణగారూ!" పలకరించాడు.

అయినా తనను కానట్లు అలాగే చలన రహితంగా కూర్చున్నాడు గోపాలక్రిష్ణ.

అమితాశ్చర్యంతో "గోపాలక్రిష్ణగారూ" అంటూ కారులోకి చెయ్యిపెట్టి అతని భుజంమీద చెయ్యివేశాడు.

అంతే. ఎలక్ట్రిక్ షాక్ కొట్టినట్లు పదడుగుల దూరం తుళ్ళి నడిరోడ్డుమీద పడ్డాడు భాస్కర్.

అప్పుడే జోరుగా దూసుకొస్తున్న ఓ కారు కీచుమని శబ్దంతో దగ్గరగా ఆగిపోయింది.

క్షణంలో కారుక్రింద పడేవాడు భాస్కర్.

అదేసమయంలో టకటకా గేర్సు మార్చి కారు నడుపుకొంటూ వెళ్ళిపోయాడు గోపాలక్రిష్ణ.

స్పృహలేకుండా పడివున్న భాస్కర్ చుట్టూ మూగేశారు జనం. కొంచెందూరంలో జంక్షన్‌వద్ద ఉన్న కానిస్టేబుల్ పరుగెత్తుకొచ్చాడు నడిరోడ్‌మీద జనం, కారు చూసి.

జనాన్ని తప్పుకొని చూసి, "అరె!! డిటెక్టివ్ చక్రవర్తి గారి అసిస్టెంట్ భాస్కరంగారు."

మరుక్షణంలో చకచకా భాస్కర్ దేహాన్ని అదే కారులో చేర్చి హాస్పటల్‌కి తీసుకుపోయారు.

కానిస్టేబుల్ చేసిన ఫోన్ మెసేజ్‌తో డిటెక్టివ్ చక్రవర్తి శ్రీమతి ఉమాచక్రవర్తి, యిన్‌స్పెక్టర్ దామోదర్ హాస్పటల్ చేరారు.

"కరెంట్ షాక్. ప్రాణాపాయం తప్పింది. మరో రెండు గంటల్లో తెలివి రావచ్చు. ట్రీట్‌మెంట్ ఇచ్చాము" అన్నాడు డాక్టర్ చిదానంద, చక్రవర్తితో.

"అసలేం జరిగిందో! మెయిన్‌రోడ్ మీద ఎలక్ట్రిక్ షాక్ ఎలా జరిగింది? భాస్కర్‌కి తెలివొస్తేకాని వివరాలు తెలియవు" అన్నాడు దామోదర్.

శ్రీమతి ఉమ, భాస్కర్ ప్రక్కనే కూర్చుంది.

చక్రవర్తి వదనంలో ఆతృత అధికమైంది.

భాస్కర్ మెల్లగా కదిలి, కళ్ళు తెరిచి చూశాడు.

"ఎలాగుంది?" అడిగాడు చక్రవర్తి ఆప్యాయంగా.

"ఓ. కె. బాస్."

"ఏమి జరిగింది?"

"గోపాలక్రిష్ణ కనబడ్డాడు" అని చెప్పి—

"అతన్ని ముట్టుకొన్న వెంటనే షాక్ తగిలి ఎగిరి పడ్డాను. మనిషి ముట్టుకొంటే షాక్ తగలడం చాలా వింతగా ఉంది. కనీసం నావైపైనా చూడకుండా కూర్చు న్నాడు. ఎంత పిలిచినా పలకలేదు" అన్నాడు భాస్కర్.

శ్రోతలు ముగ్గురూ క్షణకాలం అవాక్కయి ఉండి పోయారు.

"ఆ కారు నెంబరు యిదిగో", అన్నాడు భాస్కర్ డైరీ అందుకొని ఓ పేజీ చూపించి.

దామోదర్ నెంబర్ నోట్ చేసుకొన్నాడు "ఇప్పుడే వస్తానుండు" అంటూ గబగబా ఆ రూమ్‌లోంచి నిష్క్ర మించాడు. చక్రవర్తి ఆలోచిస్తూ ఉండిపోయాడు.

కొన్ని క్షణాల నిశ్శబ్దం రాజ్యమేలిందా రూమ్‌లో.

"అయితే గోపాలక్రిష్ణ బ్రతికే ఉన్నాడంటారా?" అడి

గింది శ్రీమతి ఉమ.

"గోపాలక్రిష్ణ సజీవంగా ఉన్న మనిషి కాదు. భాస్కర్ చూసింది అతని శవాన్ని" అన్నాడు చక్రవర్తి గంభీరంగా.

"మైగాడ్! శవాన్నా....కాదు బాస్, అతను స్వయంగా డ్రైవ్ చేస్తూ వచ్చి కారు ఆపడం చూశాను" అన్నాడు భాస్కర్ లేచికూర్చొంటూ.

"లేదు మైడియర్ బాయ్, సాధారణంగా మానవ శరీరానికి కొంత రెసిస్టెన్సు పవరుంటుంది. కొన్ని వోల్టుల శక్తిని మార్చగలిగే శక్తి ఉంటుంది. మన ఇళ్ళల్లో వెలిగే విద్యుచ్ఛక్తి 250 వాల్టుల శక్తి గలది. కొందర్ని అదే ప్రాణాలు తీస్తుంది. విద్యుత్ తరంగాల రెసిస్టెన్సు పవర్ ఉన్న శరీరాన్ని విసిరికొడుతుంది. నీ శరీరం అందుకే ఎవరో కొట్టినట్టుగా విసిరి వేయబడింది. రక్తప్రవాహానికి అంతరాయం కలగడంవల్ల తుళ్ళిపడ్డంవల్ల స్పృహ తప్పిపోయింది నీకు. గోపాలక్రిష్ణ శరీరంలో అంత శక్తివంతమైన విద్యుత్ ప్రవాహం ఉందంటే ఆ శరీరంలో ప్రాణం ఉండటం అసంభవం.

మృతదేహం గనకే, ఆ శరీరాన్ని తాకగానే నీకు షాక్ తగిలింది."

"అయితే చనిపోయిన వ్యక్తి కారు నడపడం ఎలా సాధ్యం?" అంది ఉమ.

"అదే మనం పరిశోధించాలి. నా ఊహ నిజమైతే నిన్న కూడా బెరియల్ గ్రౌండ్‌లో పాతిపెట్టిన మరో శవం మాయమైందని దామోదర్ చెప్పాడుగా, ఆ శవం కూడా" చక్రవర్తి మాట పూర్తి కాకుండానే,

"బ్రదర్! కొంపమునిగింది ఈ దారుణం విన్నావా? నిన్న బెరియల్ గ్రౌండ్‌లో పాతిపెట్టబడిన శవం కారులో

తిరుగుతోందట" అన్నాడు దామోదర్ గుక్క తిప్పకుండా. చక్రవర్తితప్పా, భాస్కర్, ఉమ లిద్దరూ అమితాశ్చర్యంతో "ఆ!" అన్నారు ఒకేసారి.

"ఇవాళ భాస్కర్ కూడా గోపాలక్రిష్ణ శవాన్నే కారులో చూశాడు" అన్నాడు చక్రవర్తి శాంతంగా.

ఈసారి "ఆఁ!" అంటూ నోరు తెరిచాడు ఇన్‌స్పెక్టర్ దామోదర్.

"ఆ కారెవరిదో కనుక్కొన్నావా?" అన్నాడు చక్రవర్తి.

"ఆ! ఆ నెంబర్‌ప్లేట్ నకిలీది. ఒరిజినల్‌గా అది ఓ కంట్రాక్టర్ లారీ నెంబరు."

4

అర్ధరాత్రి 12 గంటలు దాటింది. మెయిన్ రోడ్‌లో ఉన్న సేట్ చందన్‌లాల్ నగల దుకాణం ముందో కారు ఆగింది. అరుగుమీద బీడీ కాలుస్తూ కూర్చున్న చౌకీదార్ కారు దగ్గరకి పరుగెట్టాడు. ఫ్రంటు సీట్‌లో ఒకే వ్యక్తి కూర్చొని ఉన్నాడు.

"కౌన్ హై!?" అన్నాడు చౌకీదార్.

కారులోంచి జవాబు లేదు.

మళ్ళీ ప్రశ్నించాడు.

కారులోని వ్యక్తి కదల్లేదు.

నల్లని సూట్, తలపై హేటుతో ఉన్న కారులోని వ్యక్తి కనీసం చౌకీదార్‌వైపైనా చూళ్ళేదు.

చౌకీదార్ విసుగ్గా చేతిలోని టార్చి లోపలి వ్యక్తి ముఖంమీద వేశాడు.

అంతే. వెంటనే కారులోని సూట్‌వాలాలో చలనం కలిగింది. డోర్ తెరుచుకొంది.

నిటారుగా ఆరడుగుల విగ్రహం దిగింది.

చౌకీదార్‌ని అమాంతంగా రెండు చేతులతో పైకెత్తి గిరగిరా తిప్పి, సునాయాసంగా విసిరేశాడు. దాదాపు వంద గజాల దూరంలో పడ్డాడు చౌకీదార్. చందన్‌లాల్ షాపుకి పైన వేయబడిన తాళాలన్నీ చేత్తో పట్టుకొని లాగేశాడా వ్యక్తి.

చెట్టునుండి కాయలు తెంపినట్లు ఊడి వచ్చేశాయి పెద్ద పెద్ద తాళాలన్నీ.

ఏనుగు బలంతో తలుపులు విరగ్గొట్టి, షాపులోని విలువైన నగలన్నీ ఓ హేండ్‌బాగ్‌లో వేసుకొని, తిరిగి కారులో నిర్భయంగా వెళ్ళిపోయాడు.

5

"సేట్ చందన్‌లాల్ నగల దుకాణం చోరీ, చౌకీదార్ దారుణ హత్య, సుమారు రెండు లక్షల నగల అపహరణ."

హెడ్ లైన్సుతో వెలువడిన లోకల్ పేపరులోని వార్తలు చదవసాగాడు చక్రవర్తి.

ఉదయం ఏడుగంటలైంది. చోరీ జరిగిన, పదినిమిషాల్లోనే పెట్రోలింగ్ కారు నడిరోడ్ మీద పడివున్న చౌకీదార్‌ని చూసింది. వార్త హెడ్‌క్వార్టర్స్ చేరగానే. దామోదర్ బృందం బయలుదేరారు. ఫోన్ అందగానే, చక్రవర్తి వెళ్ళాడు. బేంక్ దోపిడీ పద్ధతిలోనే జరిగింది. చక్రవర్తికి దొరికిన ఆధారాలతో ఈ దారుణాలన్నిటికీ మూలం శవాలే అని తెలుసుకొన్నాడు. అయితే ఈ శవాలు ఎలా తిరుగుతున్నాయి? చనిపోయిన శరీరాల్ని ఏవిధంగా యిలా ఉపయోగిస్తున్నారు? దీని వెనుక ఉన్న ముఠా వ్యక్తులు ఎవరో? ఇందులో విదేశీహస్తాలేమైనా ఉన్నాయా? ఏ ఉద్దేశంతో ఇలాంటి అలజడి లేవదీస్తున్నారు??

పేపరు ప్రక్కనపెట్టి, ఆలోచనలో పడ్డాడు.

ఇంతవరకూ దొరికిన ఆధారాలనుబట్టి, బేంక్ దోపిడీ, నగల దోపిడీ, గోపాలక్రిష్ణ తిరుగుతున్నది ఒకే కారులో. రకరకాల నకిలీ నెంబర్లు మార్చి తిరుగుతున్న ఆ కారెవరిది? ఈ విశాఖలో ఉన్న, యింపోర్టెడ్, బ్రౌన్‌కలర్ కారులు ఎవరివో వివరాలు సేకరించాలి.

అదేసమయంలో టెలిఫోన్ మ్రోగింది.

వెంటనే రిసీవర్‌తీసి, "చక్రవర్తి హియర్" అన్నాడు.

"దామోదర్ దిస్ సైడ్ బ్రదర్. క్షణానికో వింత, ఘోరం జరిగిపోతున్నాయి ఈ వూర్లో. బుర్ర తిరిగి పోతోంది, నిన్న సాయంత్రంనుండీ మన ఎస్. ఐ. రంగ నాథం కనిపించటం లేదు. నిన్న డ్యూటీ ఆఫ్ అయి ఇంటికి వెళ్ళాడట. బట్టలు మార్చుకొంటూండగా, ఓ కారొచ్చి యింటి ముందాగిందట. కారులోని వ్యక్తి ఏదో చెప్పాడట. వెంటనే తిరిగి బట్టలు ధరించి అదేకారులో వెళ్ళిపోయాడట. ఇంతవరకూ యింటికి చేరలేదు."

"అది యింపోర్టెడ్, బ్రౌన్‌కలర్ కారా" అడిగాడు చక్రవర్తి మధ్యలో దామోదర్ మాటలకి అడ్డొచ్చి.

"అవును. ఎవరిదా కారు? నీకు తెలుసా!"

"ఆఁ. శవాలు నడిపే కారు. మనం మంచి ఎస్. ఐ ని కోల్పోయాం. చాలా దారుణమే జరిగింది.

"రేపీపాటికల్లా రంగనాథం శవంకూడా టౌన్‌లో తిరుగుతూ కనబడొచ్చు మనకి. వెంటనే ఆ కారెవరిదో తెలుసుకో. ఇంపోర్టెడ్ కార్లెన్ని ఉన్నాయో, ఎవరెవరివో తెలుసుకో. ఓ గంటలో వచ్చి కలుసుకొంటాను. చిన్న పనుంది" అంటూ ఫోన్ క్రెడిల్‌చేశాడు చక్రవర్తి.

6

అది ఆపరేషన్ థియేటర్. రకరకాల ఆపరేషన్ పరికరాలు ప్రక్కన అమర్చి ఉన్నాయి. టేబుల్ మీద ఎస్. ఐ. రంగనాథం శరీరం ఉంది.

ఆ గదిలో అంతవరకూ అన్నీ అమర్చిన ఓ యువతి మరోసారి శ్రద్ధగా అన్నీ పరిశీలించి, ప్రక్కనున్న ఇంటర్ కమ్యూనికేషన్ బటన్ నొక్కి—

"బాస్ ఎవ్విరిథింగ్ రడీ. మీరు రావచ్చు" అని ఆఫ్ చేసింది.

మరుక్షణంలో ఎదురుగా ఉన్న డోర్సు తెరుచుకొని డాక్టర్ ప్రవేశించాడు. శిరస్సునుండీ, పాదాలవరకూ చిత్రమైన మాస్కు ధరించి ఉన్నాడా వ్యక్తి. చేతులకి ఎర్రని గ్లవ్స్ ఉన్నాయి. నోటిదగ్గర మౌత్ పీస్, ఇయర్ ఫోన్సు అమర్చబడి ఉన్నాయి.

స్టీల్ మాన్‌లా ఉన్నాడు. ఆరడుగుల బలిష్టమైన అతని విగ్రహం చూసి వయస్సు నిర్ణయించడం కష్టం. రంగనాథం శరీరం టేబుల్ మీద ఉంది. శిరస్సు మాత్రం యూనివర్సల్ హెడ్ రెష్టుపై బ్రెయిన్ ఆపరేషన్‌కి అనువుగా అమర్చి ఉంది. తలమీద ఒక్క వెంట్రుకకూడా లేకుండా నున్నగా ఉంది. ముఖం బేండేజ్ చేయబడి ఉంది.

స్టెరిలైజింగ్ డ్రమ్‌నుండీ కాటన్, బేండేజ్ తీసి ప్రక్కనుంచింది.

"మిస్ లిల్లీ ఆర్యూ రడీ?" అన్నాడు డాక్టర్ ప్రక్కనున్న ఇన్‌స్ట్రుమెంట్సు వైపు చూస్తూ.

"ఎస్ బాస్" అంటూ ప్రక్కకొచ్చి నిలబడింది లిల్లీ.

"మెటల్ పల్సా, రిబ్ హోల్డర్, కట్టర్...." డాక్టర్ డు గుతున్న వస్తువులు చకచకా అందిస్తోంది లిల్లీ.

డాక్టర్ తలకి ఉన్న ఫోర్‌హెడ్ మిర్రర్ కాంతి రంగ నాథం శిరస్సుపై పడుతూంది.

నుదుటి పైనుండీ మెదడు ఉండే భాగం వేరు చేశాడు డాక్టర్.

లైయన్ ఫోర్‌సిప్సు, డి ట్రాక్టర్, ఫిక్షన్‌ఫోర్‌సిప్సు సిజర్సుకర్‌వుడు, సిజర్స్‌స్టెర్రియిట్-అంతే మెదడు భాగాన్ని వేరుచేసి ప్రక్కన పెట్టాడు.

ఎలక్ట్రిక్ స్టెరిలైజర్‌లోనున్న ఓ బాక్స్ పైకి తీసి అందులోంచీ ఓ ఆర్టిఫిషల్ బ్రెయిన్ తీశాడు డాక్టర్. జాగ్రత్తగా పట్టుకొని రంగనాథం మెదడు తీసిన చోట అమర్చి అతి సూక్ష్మమైన అనేక వైర్లని ఏకాగ్రతగా అమర్చాడు. తిరిగి స్కల్ పై భాగం అమర్చి ఆపరేషన్ పూర్తి చేశాడు.

"హౌ యిజ్ యిట్" అన్నాడు ఫోర్‌హెడ్ మిర్రర్ తొలగిస్తూ.

"క్వయిట్ ఆల్ రైట్ బాస్" అంది లిల్లీ.

"లెటజ్ టెస్ట్" అంటూ ప్రక్కనున్న రూమ్‌లో కెళ్ళాడు. అతని వెనుక వెళ్ళి నిలబడింది లిల్లీ.

ఆ గదిలో సగం స్థలం ఆక్రమించి ఓ యంత్రం అమర్చబడి ఉంది. గోడ బదులుగా ఆరడుగుల వెడల్పు, నాలుగడుగుల వెడల్పు స్క్రీన్ ఉంది.

రకరకాల వైర్లు, స్విచ్‌లు అమర్చబడి ఉన్నాయి.

ఆ యంత్రం ఎదురుగా రెండు కుర్చీలున్నాయి. డాక్టర్, లిల్లీ చెరో కుర్చీలో కూర్చున్నారు.

డాక్టర్ ఎదురుగా వున్న యంత్రంలో కొన్ని వైర్లు కలిపి, రెండు స్విచ్చులు నొక్కి, తల పైకెత్తాడు.

అంతవరకూ తెల్లగా ఉన్న తెర ప్రకాశవంతమై క్రమంగా దృశ్యాలేర్పడ్డాయి.

ఆపరేషన్ థియేటర్, రంగనాథం శరీరం స్థిరంగా కనబడుతోంది.

డాక్టర్ చిత్రమైన కంఠంతో "నెంబర్ త్రీ.... నెంబర్ త్రీ.... నెంబర్ త్రీ.... గెటప్ నెంబర్ త్రీ గెటప్" అన్నాడు. వెంటనే రంగనాథం శరీరంలో చలనం ఏర్పడింది. మెల్లగా లేచి కూర్చున్నాడు.

"గెట్ డౌన్ ఎండ్ కమ్ హియర్" అన్నాడు డాక్టర్.

రంగనాథం టేబుల్ దిగి రూమ్ వైపు నడవసాగాడు.

"సక్సెస్.... గ్రాండ్ సక్సెస్ లిల్లీ. యిక మనకీ ప్రపంచంలో తిరుగులేదు. అహ.... అహ.... అహ...." పెద్దగా నవ్వసాగాడు డాక్టర్.

7

భాస్కర్, దామోదర్ తెచ్చిన ఇంపోర్టెడ్ కార్ల లిస్టు నోట్ చేస్తున్నాడు. ఉమ, భాస్కర్ టైప్ చేసిన లేసు కాగితాలు చూస్తోంది. బాయ్ రాఘవ ట్రేతో కాఫీ తెచ్చి బల్లమీద పెట్టి వెళ్ళిపోయాడు.

అదే సమయంలో ఫోన్ మ్రోగింది.

చక్రవర్తి రిసీవర్ అందుకొన్నాడు.

"హల్లో! పోలీస్ హెడ్‌క్వార్టర్స్. ఇనస్పెక్టర్ దామోదర్ వున్నారా!" అంది అవతలి కంఠం.

"ఎస్" అంటూ రిసీవర్ ప్రక్కనే వున్న దామోదర్‌కి అందించాడు చక్రవర్తి.

"సార్! సూపర్‌బజార్ సమీపంలోని శ్రీనివాసా జ్యూయల్ షాపులో మన ఎస్. ఐ. రంగనాథం ఉన్నారట.

విలువైన నగలు ఓ బేగ్‌లో వేస్తున్నారట. అడ్డుకొన్న యిద్దర్ని పట్టుకొని షాపులోంచి విసిరేశారట...."

"వెళుతున్నాను" అంటూ రిసీవర్ పెట్టి—

"బ్రదర్ కొంపలు మునిగింది పద...." అంటూ పైకి పరుగెత్తాడు. మరుక్షణంలో చక్రవర్తి దామోదర్‌లు ఎక్కిన జీపు శ్రీనిలయం దాటి సూపర్ బజార్ వైపు దూసుకు పోయింది.

అయిదు నిమిషాల్లో మెయిన్‌రోడ్ చేరుకొంది జీప్. అక్కడి దృశ్యం చూసి క్షణం నివ్వెరపోయా రిద్దరూ.

జనం భయభీతులై ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పరుగెడుతున్నారు. శ్రీనివాసా జ్యూయల్‌షాపు పైన నిల బడి వున్నాడు ఎస్. ఐ. రంగనాథం. అతని చేతిలో నగల బేగ్ వుంది. చేతి కందిన మనిషిని సునాయాసంగా ఒకే చేత్తో పట్టుకొని విసిరేస్తున్నాడు.

ఎవ్వరూ సాహసించి దగ్గర కెళ్ళడం లేదు. కర్రలు రాళ్ళు, విసురుతున్నారు కొందరు. అవి తగిలినా చెక్కు చెదరలేదు అతను.

దామోదర్ జీప్ దిగి వెళ్ళి రెండుసార్లు రివాల్వర్ పేల్చాడు. బులెట్స్ రంగనాథానికి తగిలి క్రిందపడిపో యాయి. చింతనిప్పుల్లాంటి కళ్ళు, నున్నని బోడిగుండు మీద హేటు, ఎస్. ఐ. యూనీఫారం, కళ్ళు రెప్పలు వేయ కుండా నిటారుగా నడుస్తూ దామోదరం వైపు నడవ సాగాడు రంగనాథం. చక్రవర్తి అవన్నీ నిశితంగా పరిశీ లించాడు. రంగనాథం జీప్‌కి పదిహేను అడుగుల దూరంలో ఉన్నాడు. దామోదర్ మరో రెండుసార్లు రివాల్వర్ గురి చూసి కాల్చాడు. అయినా ప్రయోజనం లేకపోయింది.

"దామూ తప్పుకో. జీప్‌లో ఎక్కు" అంటూ చక్రవర్తి కూడా ఎక్కి ఇరవై అడుగులు వెనక్కి పోనిచ్చి, రంగనాథం ఎదురుగా రానిచ్చాడు.

అయినా రంగనాథం ఎటువైపూ తప్పుకోలేదు. జీప్‌కి ఎదురుగా నడిచివస్తూనే వున్నాడు. చక్రవర్తి జీపుని కూడా రంగనాథం తిన్నగా పోనిచ్చి అతనికి డేష్ యిచ్చాడు.

ఆశ్చర్యం. ఏ గోడకో, చెట్టుకో, తగిలినట్టు రంగనాథానికి తగిలి, బానెట్ పచ్చడై జీప్ నిలిచిపోయింది.

'మైగాడ్!! రంగనాథం కాదు. డెవిల్ లాగుంది. జీప్ ఢీకొన్నా ఏవిధమైన ప్రమాదం జరగలేదంటే రంగనాథంలో ఈ మెరికల్ పవర్ ఎలా గొచ్చింది? ఆకారం అంతా రంగనాథమే అయినా, ఆ గుండెప్పుడు చేయించుకొన్నాడు?' ఆలోచిస్తున్నాడు దామోదర్.

"జంప్. ఎండ్ రన్" అరిచాడు చక్రవర్తి జీప్‌లోంచి గెంతి దూరంగా పరిగెడుతూ. మరుక్షణం రంగనాథం ఒకే చేత్తో జీప్‌ని ఎత్తి దూరంగా విసిరికొట్టాడు సునాయాసంగా. జీప్ ఇరవై గజాల దూరంలోపడి పెట్రోల్ టేంక్ బద్దలై పెద్ద మంటలు అలుముకొన్నాయి.

క్రిందపడిన దామోదర్ బట్టలు దులుపుకొంటూ లేచాడు. చక్రవర్తి ఒక్క పరుగులో వెళ్ళి రంగనాథం చేతిలోని బేగ్ లాగబోయాడు.

అదే బేగ్‌తో రంగనాథం చక్రవర్తిని కొట్టాడు. పదడుగులు తుళ్ళిపడ్డాడు. ఎందరెందరో మల్లయుద్ధ వీరులతో పోట్లాడినా అలాంటి దెబ్బ తిన్లేదు చక్రవర్తి ఇంతవరకూ.

ప్రక్క ఎముకలు విరిగినట్లైంది.

రంగనాథం బేగ్‌తో సహా వెనక్కి తిరిగి సూపర్ బజార్ ప్రక్కనున్న సందులోకి తిరిగి మాయమైయ్యాడు.

అదిరే గుండెల్తో చక్రవర్తిని సమీపించాడు. దామోదర్ కుంటుతూ.

8

అది శ్రీ నిలయంలోని డిటెక్టివ్ చక్రవర్తి ప్రైవేట్ రూమ్.

ఐ. జి. అరుణ్‌కుమార్, దామోదర్, చక్రవర్తి, భాస్కర్, శ్రీమతి ఉమాచక్రవర్తి ఆశీనులై ఉన్నారు.

"నిన్నటి సంఘటనలో ఎస్. ఐ. రంగనాథాన్ని బాగా చూడగలిగాను దగ్గరినుండీ.

అతనికి బ్రెయిని సర్జరీ చేయబడింది. స్కల్ పైభాగం తీసి ఆపరేట్ చేశారు. ఆ శరీరంలో ప్రాణంలేదు. మెదడు పైభాగం అతికించినట్లుగా సూచన్లు కనిపిస్తోన్నాయి. ఆర్టిఫిషల్ మెదడు అమర్చి ఏ ఎలక్ట్రానిక్ కంప్యూటర్‌కో సంబంధ మేర్పరచి చేస్తున్నారీ పని. విదేశాల్లో ఆర్జించిన వైద్య విజ్ఞానాన్ని ఈ విధంగా స్వప్రయోజనాల కోసం వినియోగించు కొంటున్నారు. ఈ విశాఖలోనే ఎక్కడో ఈ బ్రయిన్ అపరేషన్ చేస్తున్నారు. ఎవరు? బ్రెయిన్ సర్జరీలో ప్రావీణ్యత పొందిన డాక్టర్ ఎవరు? అతను భారతీయుడా? విదేశీయుడా? అతనితో ఎంతమంది పని చేస్తున్నారు? ఈ వివరాలు తెలుసుకొంటే కేసు ముగింపు కొచ్చినట్లే—

సాయంత్రానికి ఆ వివరాలు రావచ్చు. రేపు సాయంత్రం లోగా ఈ కేసు ముగింపు కొస్తుంది.

ఈ లోపల చిన్న యుద్ధం జరగాలి, సిద్ధంగా ఉండండి. సాధ్యమయినంతవరకూ పబ్లిక్‌ని కంట్రోల్‌చేసి ఎవరికీ ప్రమాదం జరక్కుండా చూడాలి" అన్నాడు చక్రవర్తి.

బోయ్ రాఘవ కాఫీ తెచ్చాడు.

అంతా తలోకప్పు అందుకొని కాఫీ త్రాగసాగారు.

"ఎలాంటి యుద్ధం? ఎక్కడ జరుగుతుంది?" అన్నాడు అరుణ్ కుమార్.

"శవాలకి మనకి పోరాటం. ఎక్కడ ఎలాగా అంటే చెప్పడం కష్టం—"

అదే సమయంలో రాఘవ చిన్న చీటీ తెచ్చి చక్రవర్తికి అందించి ప్రక్కన నిలబడ్డాడు.

అది చదివిన చక్రవర్తి వదనం అరుణిమ దాల్చింది. వెంటనే ఆ కాగితం మీద ఏదో రాసి రాఘవకి అందించాడు. రాఘవ మరోద్వారంగుండా పైకి వెళ్ళిపోయాడు. చక్రవర్తి అందరివైపు చూసి మాట్లాడవద్దని సౌంజ్ఞ చేసి పెన్ను క్లిప్పు టకటకలాడించసాగాడు. కొంతసేపు పెన్ను టకటక లాడించి పెన్ను కోటు పాకెట్ లో పెట్టుకొన్నాడు.

వెంటనే భాస్కర్ లేచి వెనుకనున్న గాడ్రెజ్ అల్మారా తెరిచి లోపలికెళ్ళి తలుపేసుకొన్నాడు.

ఐ. జి. అరుణ్ కుమార్ కి, ఇన్ స్పెక్టర్ దామోదర్ కి అర్థంకాక అయోమయంగా చూస్తూండిపోయారు.

చక్రవర్తి మౌనంగా లేచివెళ్ళి మరో బీరువాలో ఓ బాక్స్ లో వున్న ఎలక్ట్రానిక్ యిండికేటర్ అమర్చిన రిష్టు వాచిని పైకి తీశాడు. అది పైకి తీసిన దగ్గర్నుంచీ పని చేస్తూనే ఉంది.

సరిగ్గా నాలుగ్గజాల దూరంలో మరో ఎలక్ట్రానిక్ పరి కరం పనిచేస్తూన్నట్లు సూచిస్తోంది.

అది చేతికి కట్టుకొని, డైరీలోనున్న లెటర్ పేడ్ పేజీలో

దామోదర్!

తిన్నగా తలుపు తీసుకొని పైకి వెళ్ళు. గుమ్మంలో మీ కానిస్టేబుల్ 202 నిలబడి ఉంటాడు. ఐ. జి. గారి కోసం

కారు సిద్ధం చేయమని చెప్పు" అని రాసి యిచ్చాడు.

మరో కాగితం మీద శ్రీమతి ఉమకి ఏదో రాసి యిచ్చాడు. వెంటనే ఉమ వెనుకవైపు ద్వారంగుండా లోపలి కెళ్ళిపోయింది.

దామోదర్ అనుమానాశ్చర్యాలతో లేచి వెళ్ళి తలుపు తీశాడు.

పి. సి. 202 ఎటెన్‌షన్‌లో నిలబడి ఉన్నాడు.

"ఐ. జి. గారు బయలుదేరుతున్నారు కారు సిద్ధం చేయ మను" అన్నాడు.

ఠక్కున సెల్యూట్ చేసి బూట్సు టక టకలాడిస్తూ వెళ్ళి పోయాడు 202.

అదిరిపడ్డాడు దామోదర్.

పి. సి. 202 యింత యువర్స్‌ఫెయిత్‌ఫుల్లీ, మోస్టు వొబీడియంట్లీ ఎప్పుడయ్యాడు? ఎప్పుడూ నిద్రపోతున్న వాడిలా, తాగినవాడిలా ఉండే ఇతనిలో యింత చలాకీతనం ఎలాగొచ్చిందా అని చూస్తూన్న దామోదర్‌ని ప్రక్కకితోసి, చక్రవర్తి పైకి పరుగెత్తాడు. అప్పటికే పి. సి. 202 శ్రీనిలయం మెట్లు దిగి, గార్డెన్ మధ్యగా నడుస్తున్నాడు.

చక్రవర్తి చేతిలోని రివాల్వర్ రెండుసార్లు పేలింది. పి. సి. 202 ఠక్కున వెనక్కి తిరిగాడు. రివాల్వర్ గుళ్ళు అతనికి తగిలి క్రింద రాలిపోయాయి. వెంటనే పి. సి. 202 ప్రక్కనున్న పువ్వులకుండీ పైకెత్తి సునాయాసంగా చక్ర వర్తి పైకి విసిరాడు. నలుగురు మనుషులు కదపలేని పాల రాతి కుండీ అది.

"దామో తప్పుకో" అని అరుస్తూ ప్రక్కకి పరుగెత్తాడు చక్రవర్తి. ఇద్దరూ చెరో ప్రక్క పరుగెత్తారు. అదే సమ యంలో ఐ. జి. అరుణ్‌కుమార్ ఆ దృశ్యం చూచి

కోపంతో రివాల్వర్ తీసి 202 వైపు షూట్ చేశారు. పి.సి. 202 చేతిలో మరో పువ్వులకుండీ పైకి లేచింది.

కానీ పై అంతస్తునుండి వరసగా రెండు పూలకుండీలు పి. సి. 202 తలమీద పడ్డాయి.

శ్రీనిలయం రెండో అంతస్తులో బాల్కనీ గోడమీద ఉన్న కుండీలవి. రాఘవ పైనుండి తోసేశాడు.

పి. సి. 202 వెల్లకితలా పడ్డాడు. ఓ కుండీ అతని కాలు మీద పడి పచ్చడైంది. మరో కుండీ ఓ చేతిని చితగ్గొట్టింది.

అదే సమయంలో భాస్కర్ పెద్ద కత్తితో వచ్చి పి. సి. 202 తల నరికేశాడు.

పి. సి. 202 హేట్ ఎగిరిపోవడంతో అతని నిజ స్వరూపం బయటపడింది. రంగనాథం శవంకు పి. సి. 202 వేషం వేయబడింది.

హఠాత్తుగా పి. సి. 202 తల దొర్లుకొంటూ వెళ్ళి శ్రీనిలయం పైనున్న కార్లో పడింది.

కారు గేర్లు మారి ఎవరి ప్రమేయం లేకుండానే బయలు దేరి అపరిమిత వేగంతో దూసుకుపోయింది.

"దామోదర్ భాయ్! అదిగో రంగనాథం శవం. దహన సంస్కారాలు ఘనంగా జరిపించు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన దేశభక్తుడు.

ఎదురుచూస్తున్న యుద్ధం యిక్కడే, ఇప్పుడే జరగడం మంచిదే అయింది. పి. సి. 202 ఎక్కడున్నాడో తెలుసు కోవాలి."

పి. సి. 202 చలనం లేకుండా గుమ్మంలో నిలబడి ఉన్నాడని తెలియజేశాడు రాఘవ.

"అయితే 202 ని కూడా మమ్మీగా తయారుచేశారేమో నని అనుమానం వచ్చింది నాకు. అందుకే రాఘవకి,

భాస్కర్‌కి సూచనలిచ్చి, డిక్టేటర్ తీశాను. మా వ్యూహ నిజమే అయింది.

"ఎలక్ట్రానిక్ బ్రెయిన్ పనిచేస్తోంది. నాలుగ్గజాల దూరంలో అంతా మన మాటలన్నీ ఎవరో విన్నారు.

మరికొన్ని క్షణాల్లో మనం దాడికి బయలుదేరవల సుంటుంది. పదండి లేబరేటరీలోకి వెళదాం" అన్నాడు చక్రవర్తి.

అదేసమయంలో గదిలోని ఫోన్ మ్రోగసాగింది.

ఐ. జి. అరుణ్‌కుమార్ రిసీవర్ అందుకొని.

"అరుణ్‌కుమార్ హియర్" అన్నారు.

"గుడ్‌మార్నింగ్ సార్.. హెడ్‌కానిస్టేబుల్ 242 రిపోర్టింగ్ ఫ్రమ్ హెడ్‌క్వార్టర్స్. మన పి. సి. 202 బట్టలు లేకుండా, డ్రాయరు బనీనుతో కాళ్ళు చేతులు కట్టివేయబడి స్పృహలేకుండా-రామకృష్ణా మిషన్ ఎదురుగా బీచ్‌లో పడి ఉన్నాడట. బీట్ కారు నెంబర్ టు రిపోర్ట్ పంపారు. అతన్ని హాస్పిటల్‌లోకి చేర్చారు" అన్నాడు.

"ఓ. కె. తెలివిరాగానే స్టేట్‌మెంటు తీసుకొని ఫోన్ చేయండి" అని రిసీవర్ పెట్టేశారు.

"పి.సి. 202 వివరాలు తెలిశాయా" అన్నాడు చక్రవర్తి.

"అవును బీచ్‌లో స్పృహలేకుండా బంధితుడై పడున్నా డట. హాస్పటల్‌కి చేర్చారు" అన్నారు ఐ. జి. అరుణ్ కుమార్.

"పదండి. పైకి వెళదాం" అంటూ చక్రవర్తి మెట్లవైపు నడిచాడు.

ఐ. జి. అరుణ్‌కుమార్, దామోదర్, చక్రవర్తి కలిసి పై అంతస్థులోనున్న లేబరేటరీ రూమ్‌లో ప్రవేశించారు.

ఐ. జి. అరుణ్‌కుమార్, దామోదర్ ఆశ్చర్యపోయారు ఆ రూమ్‌లోని వస్తువుల్ని చూసి.

రకరకాల పరికరాలతో, వస్తువులతో, ద్రావకాలతో, ఏసిడ్లు, పౌడర్లు, కెమికల్సు, బీరువాల్లో అమర్చి ఉన్నాయి.
మరోవైపు ఓ టేబుల్‌మీద పెద్ద యంత్రం అమర్చబడి ఉంది. రాఘవ యియర్ ఫోన్సు తగిలించుకొని ఆ యంత్రం ఎదురుగా కూర్చొని, యంత్రానికి అమర్చి ఉన్న పన్నెండంగుళాల వ్యాసార్థంలోనున్న మేప్‌లో లైటు వెలుగుతూ, చిన్న చుక్కలా కదులుతున్న లైటుని చూస్తూ పేపరుమీద అంకెలు వేస్తున్నాడు.

"ఏమిటిది చక్రవర్తీ! నీదగ్గర ఇంత ఆధునిక పరికరాల లేబ్ ఉందా. డిపార్టుమెంట్ నిన్ను పరిశోధనలో సహాయం కోరడం ఉచితమే అనిపిస్తోంది" అన్నాడు ఐ. జి. సంభ్రమాశ్చర్యాలతో.

"ఇవన్నీ కొత్తగా అమర్చుకొన్నవే సార్. చాలా ఉండేవి. డివిల్సు కేసులో యీ శ్రీనిలయం నామరూపాల్లేకుండాపోయింది. సుమారు అయిదు లక్షలు నష్టపోయాడు చక్రవర్తి. లక్ష్మీపుత్రుడు గనక తిరిగి అన్నీ సమకూర్చు న్నాడు" అన్నాడు దామోదర్.

చక్రవర్తి, రాఘవ వేసిన అంకెలు చూస్తున్నాడు. ఎదురుగా ఉన్న మేప్‌లో ఇండికేటర్ మూమెంటు వైపు చూస్తున్నాడు.

ఒకచోట ఆగిపోయింది స్థిరంగా మేప్‌లోని ఇండికేటర్ బల్బు.

రాఘవ ఇయర్‌ఫోన్సు తీసి లేచి నిలబడ్డాడు.

"పదండి. మూలస్థావరం తెలిసింది" అన్నాడు చక్రవర్తి.

"ఎలా తెలిసింది? ఎక్కడ?" అడిగారు ఐ. జి. అరుణ్ కుమార్.

మనం పి. సి. 202తో పోట్లాడుతున్నప్పుడు, భాస్కర్ వెళ్ళి ఓ ఎలక్ట్రానిక్ ఇండికేటర్, పైనున్న కారుకి అమర్చి వచ్చాడు. పి. సి. కారుకి దూరం ఉంది గనక పి. సి. మనం మాత్రమే వాళ్ళ స్క్రీన్ మీద కనిపిస్తాం. కారుకి భాస్కర్ ఇండికేటర్ అమర్చినట్లు వాళ్ళకి తెలీదు. ఇదిగో ఈ మేప్ విశాఖపట్నం - చుట్టూ పదిహేను మైళ్ళవరకూ మన ఇండికేటర్ అమర్చిన కారు ఎలా వెళుతోందో ఎక్కడ ఆగిందో సూచిస్తుంది.

ఇంతవరకూ కారు ప్రయాణించేసి గమ్యస్థానం చేరు కుంది" అన్నాడు చక్రవర్తి.

"ఎంత ఫోర్సు ఉండాలి? ఎలా ఎటాక్ చెయ్యాలి" అన్నాడు దామోదర్.

"రాఘవా మన కారు ఎక్కడుందో చూడు" అన్నాడు చక్రవర్తి.

అదేసమయంలో ఎదురుగానున్న యంత్రంలోని ఓ ఎరుపువర్ణం జల్బు వెలిగి ఆరుతూ చిన్న శబ్దం మొదలైంది. రాఘవ ఇయర్‌ఫోన్సు తగిలించుకొని యంత్రం ఆన్ చేశాడు.

చక్రవర్తి మేప్‌వైపు చూశాడు. మొదటి యిండికేటర్‌కి వందగజాల దూరంలో మరో యిండికేటర్ ఉన్నట్టు తెలుసుకొన్నాడు, మేప్‌లో రెండింటికీ ఉన్న దూరం గుణించుకొని.

"బాస్ యిక్కడే ఉన్నారు సార్, మాట్లాడండి" అన్నాడు రాఘవ మౌత్‌పీస్‌లో.

రాఘవ అందించిన యియర్‌ఫోన్స్ అందుకొన్నాడు చక్రవర్తి.

"భాస్కర్ చెప్పింది విని, బయలుదేరుతున్నాం. నువ్వు జాగ్రత్తగా లోపల ప్రవేశించు. సరిగ్గా అరగంటలో అక్కడుంటాం" అన్నాడు చక్రవర్తి. రాఘవ యియర్ ఫోన్ అందుకొని గబగబా యంత్రాన్ని ఆఫ్‌చేసి ఆ గదిలోంచి నిష్క్రమించాడు.

"అదిగో ఫోన్ దామోదర్‌భాయ్! పదిమంది సైన్యంతో వేన్‌లో వెంటనే బయలుదేరి, రామక్రిష్ణామిషన్‌దాటి వంద గజాల దూరంలో ఉండమను. వెంటనే బయలుదేరాలి మనం కూడా."

దామోదర్ ఫోన్ దగ్గరకి పరుగెత్తాడు.

"రండి సార్!" అంటూ పైకి నడిచాడు చక్రవర్తి. చక్రవర్తి వెనుక అరుణ్‌కుమార్, ఫోన్‌చేయడం పూర్తి చేసి దామోదర్ క్రిందికి దిగారు.

పోర్టికోలో చక్రవర్తి చవర్లెట్ స్టార్ట్‌చేసి ఉంది. రాఘవ కారు ప్రక్కన నిలబడ్డాడు.

"రాఘవా! జాగ్రత్త!" అని "రండి సార్! ఎక్కండి వ్యవధిలేదు" అన్నాడు చక్రవర్తి స్టీరింగ్ ముందు కూర్చొని.

దామోదర్, ఐ. జి. వెనుక కూర్చున్నారు.

ఒక్క కుదుపులో గేటు దాటింది చక్రవర్తి నడుపుతున్న కారు.

కారు కె. జి. హెచ్. దాటి బీచ్‌రోడ్ వైపు తిరిగింది. చక్రవర్తి చేతిలో విమానంలా దూసుకుపోతోంది కారు. అవామహల్, గరల్స్ హాస్టల్ దాటి రామక్రిష్ణామిషన్ సమీ

పిస్తూండగా కనుచూపు మేరలో పోలీస్ వాన్ సిద్ధంగా కనుపించింది.

అంతత్వరగా వాళ్ళు తమకంటే ముందు చేరుకొన్నందుకు విధినిర్వహణలో ప్రభుత్వ బాధ్యత పాటించడంలో పోలీస్ డిపార్టుమెంట్ చూపుతున్న శ్రద్ధకి మనస్సులో జోహార్లు అర్పించాడు చక్రవర్తి.

ఐ. జీ. అరుణ్‌కుమార్ కళ్ళు గర్వంగా మెరిశాయి.

"సార్! మీరు ఈ కారులో మా వెనుకే వచ్చి ఫర్లాంగు దూరంలో ఆగిపోండి. ఇదిగో ఈ బాక్స్‌లో ఫోన్ ఉంది. డయల్‌చేసి ఎక్కడికేనా మాట్లాడొచ్చు. యిదిగో ఈ బటన్ ఆన్ చేస్తే మరికొద్ది క్షణాల్లో లోపల మేం మాట్లాడుతున్న మాటలు వినిపిస్తాయి.

ఇదిగో ఈ రెడ్‌బటన్ మాత్రం ప్రెస్ చేయండి. అది డేంజర్ సిగ్నల్. శ్రీనిలయం నుండీ రాఘవ, ఉమ వచ్చేస్తారు. మేం యిద్దరం ఆ వేన్‌లో వెళుతున్నాం" అంటూ వేన్ ప్రక్కగా కారు ఆపాడు చక్రవర్తి.

డ్రైవింగ్ సీట్లో కూర్చొన్న ఇద్దరు కానిస్టేబుల్స్ దిగి సెల్యూట్ చేశారు.

పి. సి. 202 షాక్‌వల్ల దామోదర్ ఆ సెల్యూట్ రిశీవ్ చేసుకోవడం మర్చిపోయి వాళ్ళిద్దర్నీ పరీక్షగా చూడసాగాడు. చక్రవర్తి నవ్వుకొని— "వాళ్లు మమ్మీలు కారు పదవోయ్. కారెక్కు" అంటూ వేన్ ఫ్రంట్ సీట్లో స్టీరింగ్ ముందు కూర్చున్నాడు చక్రవర్తి.

వాళ్ళిద్దరు వెనక్కి వెళ్ళి ఎక్కగానే వేన్ కదిలింది.

దామోదర్ చక్రవర్తి ప్రక్కగా కూర్చున్నాడు.

సముద్రపు ఒడ్డు ప్రక్కనున్న రోడ్డుమీద జోరుగా పోతోంది వేన్.

"దామోదర్ ఆ భవనంలో రెండు మమ్మీలు వున్నాయి. వాటితో మళ్ళీ మనం ఘర్షణపడాలేమో! మీ సైన్యాన్ని జాగ్రత్తగా వ్యవహరించమను. అక్కడున్నవాళ్ళు గోపాల క్రిష్ణ మమ్మీ, రెండోది పాతిపెట్టబడ్డ శవం మమ్మీ. అయితే మనవాళ్ళు ఆ శవాల్ని షూట్ చేయడానికి పెరిమిషన్ యియ్యి. శిరస్సుమీద కొట్టాలి. తల పగిలిపోవాలి. గుండు సరిగ్గా శిరస్సులో దూరి లోనున్న మెదడు పాడుచెయ్యాలి. అర్థమైందా. మనం యిప్పుడు డాక్టర్ డేవిడ్ భవనానికి వెళుతున్నాం" అన్నాడు చక్రవర్తి.

"ఆ!!! డాక్టర్ డేవిడ్ భవనానికా!!!" అన్నాడు దామోదర్.

"అవును. అదిగో ఆ కనిపిస్తున్న ప్రహారీ లోపలుంది" అంటూ వేన్ ఆపాడు చక్రవర్తి.

9

డాక్టర్ డేవిడ్ నిప్పులు చెరిగే కళ్ళతో ఎదురుగా వున్న టెలివిజన్ స్క్రీన్‌వైపు చూస్తున్నాడు. భవనం ముఖద్వారం, ప్రహారీగోడ కనిపిస్తున్నాయి. గోపాలక్రిష్ణ శవం, మరో శవం రెండు మమ్మీలు ద్వారందగ్గర ప్రహారీ అవతల నిల బడి ఉన్నాయి.

నెంబర్ త్రీ బటన్ నొక్కాడు. దూరంగా సముద్రం భవనానికి వచ్చే రోడ్డు, తాపీగా వస్తున్న పోలీస్‌వేన్ కన బడ్డాయి.

రెండుక్షణాలాగి—

"ఎటెక్. గెటప్ నెంబర్ త్రీ" అరిచాడు డాక్టర్ డేవిడ్ కోపంగా.

ఎదురుగా టెలివిజన్ స్క్రీన్‌లో పోలీస్‌వేన్ వస్తున్నదల్లా అడుగునుండి ఎవరో ఎత్తినట్లు పైకి లేచి తిరగబడింది.

చక్రవర్తి, దామోదర్ గెంతేశారు. బిలబిల రిజర్వుపోలీసు అంతా చెల్లాచెదరుగా వెనుకనుండి దూకారు.

ఆ షాక్‌నుండి వాళ్ళు తేరుకోకముందే వేన్‌ని తిరగ ద్రోసిన రంగనాథం శిరస్సు, నెంబర్ త్రీ వారెదురుగా ప్రత్యక్షమైంది.

స్క్రీన్‌పై దృశ్యమంతా చూస్తూ,

"నెంబర్ వన్ - ఎండ్ - టు ఎటాక్ దెమ్" అరిచాడు డాక్టర్ డేవిడ్. రంగనాథం శిరస్సు పై కెగిరి ఒక్కొక్కర్ని బలంగా ఢీకొంటూంది. బలమైన ఆ దెబ్బ సమ్మెటపోటులా తగలడంతో ఇద్దరు రిజర్వుపోలీసులు స్పృహతప్పారు.

నెంబర్ 1, 2 రావడం చూశాడు చక్రవర్తి. పరిస్థితి విషమిస్తున్నట్లు తెలుసుకొన్నాడు.

భాస్కర్ ఇంతవరకూ ఏంచేస్తున్నాడో? శత్రువుకి చిక్కిపోయాడా! వ్యవధి లేదు. ఏదో చెయ్యాలి. ఏమాత్రం జాగుచేసినా యిందరి ప్రాణాలు పోవడం ఖాయం. వెంటనే పాకెట్లో నున్న పెన్ పైకి తీశాడు.

పెన్ వెనుక వైపున్న స్క్రూ విప్పాడు. అందులో నాలుగు అగ్గిపుల్లలు కలిపి సన్నని దారం కట్టినట్టున్న మినీ గేస్ బాంబ్స్ పైకి తీశాడు.

వాటికున్న వైర్ లాగేసి నెంబర్ 1, 2 మమ్మిలవైపు విసిరేశాడు. మరుక్షణంలో—

పెద్ద శబ్దంతో నేలి మన్ను మిన్నూ ఏకమయ్యేలా పొగ వ్యాపించింది.

"అంతా వెనక్కి పరుగెత్తండి. క్రిందపడి ఉన్న ఆ యిద్దర్నీ కూడా పట్టుకోండి" అరిచాడు చక్రవర్తి.

అదే సమయంలో కొద్ది దూరంలోనే ఢన్‌మని పెద్ద శబ్దం అయింది. వెంటనే ఢన్....ఢన్....మని మరో రెండు సార్లు ప్రేలుడు వినబడింది.

"ఆగండి యిక భయం లేదు" అరిచాడు చక్రవర్తి మళ్ళీ.

పరుగెడుతున్నవారంతా ఆగి చక్రవర్తిని సమీపించారు. దూరంగా ఆగివున్న కారులోంచి చిన్న శబ్దమై "భాస్కర్ దిస్ సైడ్ భవనంలోకి రావచ్చు" అన్న మాటలు వినబడ్డాయి. ఐ. జి. అరుణ్‌కుమార్ కారు స్టార్ట్‌చేసి చక్రవర్తి బృందం సమీపంలో ఆపారు.

కానిస్టేబుల్స్‌ని అక్కడే ఉండమని, ముగ్గురు కారులో భవనం దగ్గిరి కెళ్లారు. భాస్కర్ అక్కడ ఎదురు చూస్తున్నాడు.

"డాక్టర్ డేవిడ్‌ని సజీవంగా పట్టుకోలేకపోయాను బాస్. యంత్రాన్ని చెడగొట్టడంతో మమ్మీల బ్రెయిన్ ప్రేలిపోయాయి. ఆ శబ్దానికి యియర్ ఫోన్స్ తగిలించుకొన్న డాక్టర్ డేవిడ్ కళ్ళు పేలిపోయి ఘోరమరణానికి గురయ్యాడు. భవనంలో మరెవరూ లేరు" అన్నాడు భాస్కర్.

అంతా భవనంలో కెళ్ళి, హెడ్‌క్వార్టర్సుకి రింగ్‌చేసి ఏంబులెన్సు, డాక్టర్, ఫోటోగ్రాఫర్‌ని పంపమని తిరిగి బయలుదేరారు.

దారిలో స్పృహ కోల్పోయిన ఇద్దరు పి. సి. లను కారులో ఎక్కించుకొని, మరో ఇద్దర్ని భవనంవద్ద ఉండమని, కారు పోనిచ్చాడు చక్రవర్తి.

"ఇక్కడ ఆపండి బాస్. మనకారు ఆ పై రోడ్‌లో

నున్న ఇంటివెనుక ఆపాను. తీసుకొని వచ్చేస్తాను" అన్నాడు భాస్కర్.

భాస్కర్ దిగిపోగానే, చక్రవర్తి నడుపుతున్న కారు శ్రీనిలయంపైపు పరుగెత్తింది.

10

ఐ. జి. ఆఫ్ పోలీస్ అరుణ్‌కుమార్, కమీషనర్ బ్రహ్మాజీగారు, శ్రీనిలయంలోని సభ్యులు అంతా ఆశీనులై ఉన్నారు, శ్రీనిలయంలోని డిటెక్టివ్ చక్రవర్తి ఎ. సి. రూమ్‌లో.

రాఘవ అందరికీ కూల్‌డ్రింక్స్ సర్వుచేశాడు.

చక్రవర్తి కేసు వివరాలు చెప్పసాగాడు:

"డాక్టర్ డేవిడ్ అమెరికాలో బ్రెయిన్ సర్జరీలో ఉత్తమ శిక్షణ పొందిన వ్యక్తి. కొన్నాళ్ళు మెద్రాసులో స్వయంగా డస్పెన్సరీ కూడా నడిపాడు. ఆ తర్వాత ఇక్కడకు వచ్చి రహస్యంగా లేబరేటరీ నిర్మించుకొన్నాడు. అతడు చేసిన అయిదేళ్ళ పరిశోధనల ఫలితమే ఈ మమ్మీల ఆర్టిఫిషల్ బ్రెయిన్.

అయితే ఈ వయస్సులో కూడా ఆయన బుద్ధి వక్రించింది. డబ్బు గడించాలనే వెర్రి ఆలోచన కలిగింది. డబ్బు కోసం మమ్మీలను దేశంమీదికి వదిలాడు.

ఎస్. ఐ. రంగనాథం శవంవచ్చి వెళ్ళగానే భాస్కర్‌ని డేవిడ్ బంగళాలో జాగ్రత్తగా ప్రవేశించమని పంపాను.

మమ్మల్ని బయలుదేరమని తను ఒక్కడు భవనంలో ప్రవేశించాడు. తరవాత జరిగింది మీ కందరికీ తెలిసిందే" అంటూ ముగించాడు చక్రవర్తి.

★

పాఠకుల
పరిశోధన
పోటీ

—అప్పరాజు
విక్రమసేనరావు

70. నీటిలో శవం?

(బహుమతి రూ. 50/-లు నగదు)

ఇన్‌స్పెక్టర్ శరత్ నీళ్ళమీద వున్న శవాన్ని ఒకసారి చూసి సిగరెట్ తీసి వెలిగించి, ఎదురుగా వున్న వ్యక్తి కేసి చూస్తూ,

"వంశీనాథ్‌గారికి ఈదడం రాదా?" ప్రశ్నించాడు.

"నాపేరు ఉపేందర్‌నాథ్, అన్నగారికి చిన్నప్పటినుంచీ నీళ్ళలో ఈదడం అంటే ఇష్టం. విధి విచిత్రం అన్నగారిలా పోవడం నాకు ఎంతో బాధగా వుంది" పరిచయం చేసుకొంటూ చెప్పాడు ఉపేందర్‌నాథ్.

"ఈ ఇంట్లో ఎంతమంది వున్నారు?" అడిగాడు శరత్.

"నేనూ, వంటపనిమనిషి ఇద్దరం తప్ప ఎవరూ లేరు. అన్నగారు రెండుసార్లు పెళ్ళిచేసుకొన్నాడు. కానీ దురదృష్టం, ఆ ఇరువురూ చనిపోయారు. సంతానం లేక కుమిలిపోతున్న అన్నగారిని ఓదార్చేందుకు నేను అన్నగారి దగ్గరే వుండిపోయాను. నాకింకా వివాహం కాలేదు" విపులంగా చెప్పాడు ఉపేందర్‌నాథ్.

"అయ్యగారు స్నానం చేయడానికి వెళ్ళేప్పుడు యీ ఇంట్లో ఎవరున్నారు?" మరొకతనిని ప్రశ్నించాడు శరత్ కాలిన సిగరెట్‌ను విసిరేస్తూ.

"నేనే సార్, నా పేరు రామన్న. అయ్యగారు ప్రతి రోజూ ఇంటిలోపల గల స్విమ్మింగ్‌పూల్‌లో స్నానం చేస్తుంటారు. ఈరోజు అయ్యగారు స్నానానికి వెళ్ళగానే, ఉపేందర్‌గారు బయటికి పనిమీద వెళ్ళారు. నేను వంట ఇంట్లో వున్నాను. అయ్యగారు చాలాసేపటి వరకూ రాక పోయేసరికి నేనే వెళ్ళి చూశాను. అయ్యగారు చలనం లేకుండా పడివుండడం చూసి, భయంతో మీ దగ్గరికి పరు గెత్తుకొచ్చాను" అన్నాడు రామన్న.

ఇన్‌స్పెక్టర్ శరత్ ఆలోచనలో పడ్డాడు.

వంశీనాధ్ గొప్ప పేరుబడ్డ జమీందారు. అతనికి ఇంట్లోని స్విమ్మింగ్‌పూల్‌లో స్నానం చేయడమంటే మహా సరదా. దానికి బయటినుంచి ద్వారాలు ఏమీ లేవు. వంశీనాధ్ మెడలో బంగారు పులిగోళ్ళ హారం, చేతికి వుంగరాలు ఎప్పుడూ వుంటాయి.

"వంశీనాధ్‌గారికి శత్రువులెవరైనా వున్నారా?" అడి గాడు శరత్ ఆలోచనలో నుండి తేరుకొని.

"ఎవరూ లేరు, ఆయన ప్రేమస్వరూపుడు" అన్నాడు ఉపేందర్‌నాధ్.

ఇన్‌స్పెక్టర్ శరత్ శవంవేపు తదేకంగా చూశాడు.

వంశీనాధ్ శవం వెల్లికిలా వుంది. కళ్ళల్లో భీతి కన్పి స్తోంది. ఒంటిమీద డ్రాయర్ తప్ప ఏమీ లేవు.

ఉపేందర్ వెక్కి వెక్కి ఏడ్వడం వినిపించి శరత్ శవం మీదినుంచి చూపు మరల్చాడు. రామన్న కళ్ళలో సైతం నీళ్ళు కారుతున్నాయి.

"ఇది చిత్రంగానే వుంది. వంశీనాధ్‌గారిని ఎవరో హత్యచేశారు. ఆయన కావాలని చావలేదు. ఈదడం వచ్చిన ఆయన నీళ్ళలో మునిగిపోలేదు. హంతకుడు కూడా దొరికి

పోయాడు" అంటూ ఇన్‌స్పెక్టర్ జేబులోంచి బేడీలు తీశాడు.

మరి, ఆ బేడీలు ఎవరికి పడ్డాయి?

* * *

[ఇదీ కథ. దీనిలో వంశీనాథ్‌గారిని చంపిన హంతకు డెవరో కనిపెట్టండి. తగిన ఆధారాలతో మీ జవాబును ఒక పోస్టుకార్డు సైజు తెల్లకాగితంపై వ్రాసి యీనెల 20వ తేదీ లోగా మాకు చేరేటట్లు పంపండి. హోం. డె. సభ్యులు తమ చిరునామాతోపాటు, సభ్యత్వము నెంబరు వ్రాస్తే చాలు. ఇతరులు తమ సభ్యత్వముతోపాటు 30 పైసలు పోస్టలు స్టాంపులు పంపాలి. కేసుని అత్యుత్తమంగా పరిశోధించిన ఐదుగురు పాఠకులకు ఒక్కొక్కరికి రు. 10/-లు చొప్పున నగదు బహుమతి పంపగలము. ఫలితాలు మార్చి '76 నెల సంచికలో చూడండి. —ఎడిటర్.]

పోటీ నెం. 68 [ఫలితాలు]

హంతకుడు—సుబ్బారావు.

1. సుబ్బారావు వెనకనుంచి వెంకట్రావుని 'కాష్'తో కొట్టి చంపాడు. వెంకట్రావు చనిపోయిన తర్వాత ఆయన ఆస్తి సుబ్బారావుకి వచ్చేమాట వాస్తవమైనా, ఈ హత్య వలన ఆ పని త్వరగా జరుగుతుంది.

2. సుబ్బారావు భార్య వుండగా పరాయి స్త్రీని మరిగాడు. వెంకట్రావుని చంపి, ఆ హత్య భార్య తాయారమ్మపై నెట్టితే ఆమె పీడ కూడ విరగడవుతుందని ఆశించాడు. అందుకే శవం పిడికిట్లో వెంట్రుకలుపెట్టి పిడికిలి మూశాడు.

3. అయితే ఆ పొరపాటే సుబ్బారావుని పట్టిచ్చింది. వెనుకనుంచి కొట్టి చంపినపుడు, వెంకట్రావు లాంటి వృద్ధుడు తల తిప్పే స్థితికూడా లేకుండా మరణిస్తాడు. హంతకుని జుట్టు పట్టుకోవడం, ఆ వ్యక్తి తాలూకు వెంట్రుకలు చిక్కడం అసాధ్యం. తాయారమ్మే చంపివుంటే తన వెంట్రుకలను తానే శవం పిడికిలిలో సాక్ష్యంకోసం వుంచదు కదా!

*　　　*　　　*

మాకు వచ్చిన జవాబులలో ఈ కేసుని అత్యుత్తమంగా పరిశోధించిన ఈ క్రింది ఐదుగురు పాఠకులకు ఒక్కొక్కరికి రు. 10/- లు చొప్పున నగదు బహుమతి ఈ నెలాఖరు లోగా పంపగలము.

(1) శ్రీమతి వి. హైమవతి, బి. ఎస్. సి., కేరాఫ్—డాక్టర్ వి. వి. రంగారెడ్డి, సతీష్ క్లినిక్, 9/243, డి.ఎమ్. గేట్ రోడ్, గుంతకల్-2.

(2) శ్రీమతి ఐ. హేమప్రభ, ఎం.ఏ., 'సూర్యకమలం' బేగంపేట, హైద్రాబాదు-16.

(3) శ్రీ బొల్లాప్రగడ సుబ్రహ్మణ్యం, బి. కాం., కేరాఫ్—మాచిరాజు క్రిష్ణారావు, 22-71-12, చవలవారి వీధి, విశాఖపట్టణం-530001.

(4) శ్రీ జి. భీమ్‌రెడ్డి, 15-1-664, గోషామహల్, హైద్రాబాదు-500012.

(5) శ్రీ వి. గోపాలశర్మ, ఎం. కాం., 8-11-84, పిన్నవారిస్ట్రీట్, వరంగల్-506002. ★

RANK
72
12
BANK

స్టేషన్ రోడ్‌లో చివరనున్న చవుక బారు లాడ్జి అది.

నాల్గవ నెంబరు రూములో అసహనంగా అటూ ఇటూ తిరుగుతున్నాడు డేవిడ్.

టైము చూసుకొన్నాడు. గం॥ 5.30 ని అయినది. సిగిరెట్ ఆఖరిసారిగా రెండుసార్లు పీల్చి మూలకు విసిరేసి వచ్చి మంచంమీద కూర్చున్నాడు.

గం॥ 5.00 లకు వస్తానన్న రాజు ఇంకా రాలేదేమి? ఒకవేళ పోలీసులు పట్టుకొన్నారా? ఆమాట ఆలోచించేసరికి అతని ఒళ్ళు ఒకసారి జలదరించింది. అట్లా జరగకూడదను కొన్నాడు మనస్సులో.

నాలుగేండ్ల నుంచి రాజు, డేవిడ్ కలసి జేబుదొంగతనాలు చేస్తున్నారు. ఇప్పటివరకు ఒక్కసారి కూడ పోలీసుల చేతిలో పడలేదు.

డేవిడ్‌కంటె రాజు గుండెధైర్యము కలవాడు. ఎటువంటి జేబుదొంగతనాన్ని అయినా జంకులేకుండా ఎవరికీ తెలియ కుండా ప్రక్కవారిజేబులు ఖాళీ చేస్తుంటాడు.

అసహనంగా నిట్టూర్చాడు డేవిడ్. ఇంతవరకు జాగ్రత్తగా వస్తున్న రాజు ఈ రోజు పట్టుపడతాడా? లేదు అంత తేలికగా పట్టుబడడు. ఒకవేళ జేబులు కొడ్తున్నట్టు ప్రక్క వారికి తెలిసినా ఎంతో మెళకువగా తప్పించుకు వస్తాడు. పరుగెత్తి పోతుంటే సామాన్యంగా ఎదురు వచ్చి ఎవరూ ఆపలేరు. బారల్ విడిచిన బుల్లెట్‌లా ముందుకు దూసుకు పోతాడు. అటువంటిది ఈ రోజు ఎందుకు పట్టుబడతాడు?

అరగంట ఆలస్యమయినందుకు ఈ విధంగా ఆలో చించటం మంచిది కాదనుకొని లేచి కిటికిదగ్గరకు వచ్చి నిలబడి బయటకు చూడసాగాడు. ఒక్కసారిగా వదనం

ప్రకాశవంతమయినది. దూరంగా రాజు వస్తున్నాడు.

వెనక్కి తిరిగి వచ్చి మంచంమీద కూర్చొని సిగరెట్ వెలిగించాడు, డేవిడ్.

ఇటువంటి చిన్న దొంగతనాలు మానేసి నాలుగయిదు పెద్ద ఖాతాలు పట్టి, ఆ డబ్బుతో ఎటన్నా పారిపోయి హాయిగా బతకాలి. ఆ ఆలోచనలో పడ్డాడు డేవిడ్.

రాజు లోపలికి వచ్చి డేవిడ్ ప్రక్కనే కూర్చొన్నాడు నీరసంగా.

"ఆలస్యమయింది గురూ!" అన్నాడు రాజు జేబులో చేయి పెడుతూ.

"ఇవి మనకు మామూలేగాని, ఇవాళ సంపాదన ఎంత?" రాజు జేబు వంక చూస్తూ అడిగాడు డేవిడ్.

"రెండు చిన్న ఖాతాలే గురూ! ఒకడి పర్సులో 15 రూపాయలు, ఇంకోడి పర్సులో 25 రూపాయలు. ప్చ్! లాభం లేదు గురూ! ఇంత కష్టపడితే ఇవాళ సంపాదన మొత్తం నలభై రూపాయలు" అన్నాదు రాజు నిరుత్సాహంగా.

"ఇక నుంచి అటువంటి బాధలేమీ ఉండవు. రేపట్నుంచి మనము రూట్ మారుద్దాము. ఎన్నాళ్ళిలా బతుకుతాము, రోజుకి 40, 50 రూపాయలతో. రేపట్నుంచి ఒక పదిరోజులు కష్టపడి పని చేసామంటే జీవితమంతా హాయిగా బ్రతకవచ్చు" అన్నాడు డేవిడ్ ఏదో ఆలోచిస్తూ.

"ఏంటి గురూ! ఏదన్నా పెద్ద ప్లానులు వేస్తున్నావేంటి?" అడిగాడు రాజు సిగరెట్ వెలిగించుకొంటూ.

"అవును! చెప్తాగాని, ముందు ఏమన్నా కడుపులోకి ఎక్కించి ఆ తర్వాత ఆలోచిద్దాం పద" అని లేచి చెప్పులు

వేసుకొన్నాడు డేవిడ్.

రూమ్ లాక్ చేసి ఇద్దరూ బయటకి నడిచారు.

2

ఉదయం గం॥ 10-30 సమయం.

సిటీబ్యాంకిలో అప్పుడే రద్దీ మొదలవుతున్నది. రాజు గోడ వారగా ఉన్న కుర్చీలో కూర్చొని వచ్చేపోయేవారిని గమనించసాగాడు.

అతని చేతిలో ఖాళీ జిప్‌బ్యాగ్ ఉన్నది. ఎవరన్నా చూసినాగాని బ్యాంకిలో పనుండి వచ్చాడనుకొనేవిధంగా ఉన్నాడు.

అంతలో ఒకతను లోపలకు వచ్చాడు లాల్చీ, పైజామా వేసుకొని. అతను సరాసరి కరెంట్ ఎక్కౌంటు కౌంటరు ముందు ఆగాడు.

రాజు నెమ్మదిగా లేచి వెళ్ళి, అతని ప్రక్కన నుంచున్నాడు.

అతను లాల్చీ జేబులోంచి చెక్‌ను బయటకు తీసి, చెక్‌ను వెనక్కి తిప్పి సంతకంచేసి కౌంటరులో ఉన్న వ్యక్తికి ఇచ్చాడు. కౌంటరులో ఉన్నతను, లాల్చీ వ్యక్తిని విష్‌చేసి, చెక్ అందుకొని వెనక్కి త్రిప్పిచూసి, వాళ్ళ తాలూకా లెడ్జరు తెరిచి అందులో ఉన్న బాలన్సు చూడసాగాడు.

రాజు ప్రక్కన నుంచొని గమనించసాగాడు. చెక్ పెద్దమొత్తమే ఇరవై వేలది.

కౌంటరులో అతను లాల్చీ అతనికి టోకన్ అందించి, వేరే పనిలో నిమగ్నుడై పోయాడు.

లాల్చీ అతను టోకెన్ నంబర్ చూసుకొని. లాల్చీకి ఉన్న ప్రక్క జేబులో వేసుకొని, క్యాష్ కౌంటరుకు ఎదు

రుగా ఉన్న కుర్చీలవంక చూసాడు. ఒక్కటిగూడ ఖాళీ లేదు. వెనక్కి తిరిగి చూసాడు. సోఫా ఒకటి ఖాళీగా ఉన్నది. వెళ్ళి దానిలో కూర్చొన్నాడు.

రాజు గుమ్మంవైపు దృష్టిసారించాడు. అప్పుడే లోపలకి వస్తున్న డేవిడ్ కనిపించాడు. రాజు కళ్ళతోనే సైగచేసి లాల్చీ అతన్ని చూపించాడు డేవిడ్‌కి.

డేవిడ్ డి. డి, కౌంటరుముందు ఆగి, అయిదు డి. డి. అప్లికేషన్ ఫారమ్‌లు అడిగి తీసుకొని, సరాసరి వచ్చి లాల్చీ అతనిప్రక్కన కూర్చున్నాడు. అప్పటికే రాజు అతని ఎడమప్రక్కన కూర్చున్నాడు.

"ఏమండి, కొద్దిగా ఈ ఫారాలు పూర్తి చేసి పెడతారా?" అడిగాడు డేవిడ్, లాల్చీ అతన్ని.

అతను డేవిడ్‌వంక చూసి "నేను చెప్తాను. మీరు వ్రాసుకోండి" అన్నాడు.

"నాకు ఇంగ్లీషు వ్రాయటం రాదు. దయచేసి వ్రాసి పెట్టండి."

అతను డేవిడ్ చేతిలోనుంచి డి.డి. ఫారాలు తీసుకొని, ఎదురుగా ఉన్న బల్లమీద పెట్టుకొని, 'ఏ వూరికి. ఎవరిపేర, ఎంత మొత్తానికి' అని వివరాలు అడిగి వ్రాయసాగాడు.

ఈ లోపల జేబుదొంగతనాల్లో ఆరితేరిన రాజు, లాల్చీ అతని జేబులోంచి టోకెన్ కాజేసాడు. టోకన్ రాజు చేతిలోకి రాగానే అప్పటిదాకా నార్మల్‌గా ఉన్న అతని హృదయ స్పందనం వేగాన్ని అందుకొంది.

మెల్లిగా సోఫాలోంచి లేచి క్యాష్ కౌంటరువైపు అడుగులు వేసాడు.

టోకన్ నంబరు చూసాడు. ఇరవై ఒకటి. కౌంటరు ముందు ఒకతను నిలబడి డబ్బులు లెఖ్ఖ చూసుకొని,

బ్యాగ్‌లో వేసుకొంటున్నాడు. రాజు వెళ్ళి అతనిప్రక్కన నుంచొని క్యాషియర్‌వైపు చూడసాగాడు.

క్యాషియర్ ప్రక్కనే సీరియల్‌లో ఉన్న చెక్స్‌ని ఒక్కొక్కటి బయటకుతీసి నెంబరు చదవపోయాడు. రాజు అది తనదగ్గర ఉన్న టోకెన్ తాలూకా చెక్ అని గ్రహించి, టోకెన్‌తీసి చేతిలో పెట్టాడు.

"పదులు కావాలా! వందలు కావాలా?" అడిగాడు క్యాషియర్.

"పదులే ఇవ్వండి."

పదిరూపాయల నోట్లకట్టలు ఇరవై రాజు కందించాడు క్యాషియర్. రాజు గుండె టకటకా కొట్టుకొంటున్నది. కాళ్ళుకూడ కొద్దిగా వణకనారంభించాయి. వెనక్కితిరిగి డేవిడ్‌వైపు చూసాడు.

అప్పుడే లాల్చీ అతను ఫారాలు పూర్తిచేసి డేవిడ్‌కి ఇచ్చి, లేచి నుంచున్నాడు. ఒక్కసారి గుండె ఆగినంత పనయింది రాజుకి.

గబగబా నోట్లకట్టలని బ్యాగ్‌లో వేసుకొని జిప్ మూయకుండా వేగంగా కదిలాడు అక్కడనుంచి.

అప్పటికే డేవిడ్ క్రిందికి వెళ్ళిపోయాడు బ్యాంకిలో నుంచి. రాజు గేటు దగ్గరకు రాగానే బ్యాంకిహాలులో నుంచి కల్లోలం వినిపించసాగింది. వెనక్కి చూడకుండా గబగబా రోడ్డు మీదకు వచ్చాడు.

అప్పటికే డేవిడ్ ఆటోరిక్షాలో కూర్చొని రాజుకేసి చేయి వూపాడు. ఒక్క అంగలో వచ్చి ఆటోలో దూకాడు రాజు.

క్షణంలో మలుపు తిరిగి వెళ్ళిపోయింది ఆటో.

3

"నాకు ఇంతవరకు గుండె దడ తగ్గలేదు" అన్నాడు రాజు చేతిలోని బ్యాగ్ టేబుల్ మీద పెడుతూ.

అది తెనాలిలో మీడియం క్లాస్ లాడ్జి. ఆ రోజు ఉదయం సిటీ బ్యాంకిలో ఇరవై వేలు తీసుకొని ఆటో ఎక్కి బస్ స్టాండ్‌కి వచ్చారు. అప్పుడే తెనాలిపోయే బస్ బయలుదేరబోతున్నది. డేవిడ్, రాజు దానిలో తెనాలి వచ్చేసారు.

"మరీ అంత పిరికిగా వుంటే లాభం లేదు అయినా కొత్త అనుభవం కదా! అట్లాగే వుంటుంది" అన్నాడు డేవిడ్.

"ఆఁహ, నువ్వే గనక ప్రొద్దున నా పొజిషన్‌లోవుంటే తెలిసి వచ్చేది ఆ బాధ నీకు కూడ. పాపం. ఆ లాల్చీవాడు ఏమి చేసాడో ఏమో తరువాత" అన్నాడు,

"ఇక ఆ విషయం వదిలెయ్యి. మన ప్రోగ్రామేమిటి?"

"అదీ కూడా నువ్వే చెప్పు."

"ఒక పని చేద్దాం. ఇక్కడ టౌను బ్యాంకి కొత్తగా ఓపెన్ చేసారు. దాంట్లో నేను ఈ రోజు ఎకౌంట్ ఓపెన్ చేస్తాను. మిగతా విషయం తరువాత చెప్తాను" అన్నాడు డేవిడ్.

"ఎట్టా మనకీ వూరు కొత్తగదా! తెలిసినవాళ్ళు ఎవరూ లేకుండా ఎకౌంట్లు ఇస్తారా? అది గాకుండా మనకి పర్మినెంటు అడ్రసు అంటూ ఏమీ లేదాయె." తన అభిప్రాయాన్ని వెల్లడించాడు రాజు.

"కొత్త బ్యాంకిలో రికమండేషన్ ఏమి అవసరం లేదు. ఇక పోతే అడ్రసు అంటావా? ఈ వీధి చివర 'ఇల్లు అద్దెకు ఇవ్వబడును' అనే బోర్డు చూసాను. మనం ఆ

ఇంట్లో చేరితే సరి అదే మనకు అడ్రసు అవుతుంది" చెప్పాడు డేవిడ్.

తల వూపాడు రాజు. "అయితే పద ముందు వెళ్ళి ఇల్లు మాట్లాడుకొందాం."

"ఇద్దరూ స్నానంచేసి, బ్రేక్‌ఫాస్టు ముగించి, తొమ్మిది గంటలకల్లా బయటకు వచ్చారు.

'టులెట్' అని బోర్డు వున్న ఇంటి ముందు ఆగి, తలుపు తట్టాడు రాజు. లోపల్నించి నడి వయస్కుడు ఒకాయన వచ్చాడు.

రాజు వచ్చిన పని చెప్పాడు ఆ నడివయస్కుడికి. అది ఒక్కటే రూము. అద్దె నలభై రూపాయలు. వివరాలు చెప్ప సాగాడు ఇంటాయన.

డేవిడ్ జేబులోంచి నాలుగు పదులు తీసి ఆయన చేతిలో పెట్టి, "ఒక గంటలో వస్తాము. ఈలోపల గది తుడిపించండి" అన్నాడు.

ఇద్దరూ అక్కడనుంచి కదలి వెళ్ళిపోయారు.

డేవిడ్‌కి పదిసంవత్సరాల వయస్సులో తల్లీ, తండ్రీ ఇద్దరు చచ్చిపోయారు బస్సు ఏక్సిడెంటులో. అప్పట్నించి ఒంటరివాడై పోయాడు. చదువు మానివేసి కొన్నాళ్ళు తన తండ్రికి తెలిసిన ఒక బ్లాక్‌మేకర్ దగ్గర పనిచేశాడు. అతని దగ్గర ఆ పని బాగా నేర్చుకొంటున్న సమయంలో రాజుతో పరిచయం అయింది. 16 వ ఏటన బ్లాక్‌మేకింగ్ పని మానివేసి దొంగతనంలోకి దిగాడు రాజుతో సహా. అప్పట్నించి ఇద్దరు కలసి దొంగతనాలుచేస్తూ హాయిగా కాలంగడుపుతూ వచ్చారు.

పదకొండు గంటలకల్లా టౌన్ బ్యాంకిలో రెండువందల రూపాయలతో సేవింగ్సు ఎక్కౌంటు ఓపెన్‌చేసి, పాస్

బుక్‌తో సహా బయటపడ్డారు. ఆ తర్వాత తమ కొద్దిపాటి సామానుతో రూముకు వెళ్ళిపోయారు.

4

వారం రోజులు జరిగిపోయినాయి. డేవిడ్ బ్యాంకిలో ఎకౌంటు ఓపెన్ చేసినతరువాత.

రాజు ఒక్కడే రూములో కూర్చొని ఏదో ఆలోచిస్తున్నాడు. అంతలో డేవిడ్ వచ్చాడు. జేబులోంచి మడత పెట్టిన తెల్లకాగితం ఒకటి తీసి రాజు కిచ్చాడు డేవిడ్.

రాజు ఆ కాగితం విప్పిచూసి "మైగాడ్! టోకెన్ల ప్రింట్సా యివి" అడిగాడు ఆశ్చర్యంగా.

"అవును, మొత్తం పది టోకెన్ల ప్రింట్సు అవి. ఈ వారం రోజులనుంచి రోజు నేను చేస్తున్న పనే అది."

"మరి నాకు మాటమాత్రమయినా చెప్పలేదే?"

"అసలు విషయం చెబుతాను విను. ఈ ప్రింట్సుతో మనం డూప్లికేటు టోకెన్లు తయారుచేయాలి."

"అర్థమయింది నీ ఆలోచన" అన్నాడు రాజు.

"అర్థమవగానే సరిపోలేదు. మనం చేయపోయే పని చాలా ప్రమాదంతో కూడుకొన్న పని. ఏమాత్రం తప్ప టడుగు వేసామో బయటప్రపంచాన్ని చూడలేం.కటకటాల్లో మ్రగ్గాల్సిందే. నాకన్న గుండె ధైర్యం, కండబలం గల నీవే మొన్న బ్యాంకిలో 20 వేలు తీసుకువచ్చేటప్పటికే చాలా బేజారు అయిపోయావు. ఈసారి దానికన్నా ఇంకొక మెట్టు పైకి వెళ్ళబోతున్నాము. మన ప్లాను సక్రమంగా నెరవేరుతే ఇదే మన ఆఖరు దొంగతనం."

"అసలు విషయం చెప్పు. అనవసరంగా కంగారు పెట్టక" అన్నాడు రాజు చిరాకుగా.

"ముందు మనం ఈ ప్రింట్స్ ఆధారం చేసుకొని

టోకెన్లు తయారుచేయాలి?"

"మనమా! ఎట్లా చేయగలం వీటిని?" ఆశ్చర్యంగా అడిగాడు.

"రాజూ? నువు మరచిపోతున్నావు. నేను ఒకప్పుడు బ్లాకులు తయారుచేసేవాడినని," అన్నాడు డేవిడ్ రాజు వైపు చూస్తూ.

"నాలుగేండ్ల క్రితం వదిలేసిన పని ఇంకా గుర్తుందా?" ప్రశ్నించాడు రాజు.

"నువు శ్రీరాముడి బంటు ఆంజనేయులువంటి వాడివి. చెప్పిన పని చేసుకొస్తావుగాని, స్వంత ఆలోచనగాని, స్వంతగా పనిచేయటం తెలియదు, ఒక జేబులుకొట్టటం తప్ప. నీ బుర్ర ఎప్పుడు ఖాళీగానే ఉంటుంది" అన్నాడు డేవిడ్ నవ్వుతూ.

"సరే. బాగానే ఉంది. నువు బ్లాకులు తయారుచేయ గలవుగాని, టోకెన్లు ఎలా తయారుచేస్తావు?"

"అందుకే నీది మట్టిబుర్ర అన్నాను. ఇదిగో ఈ పుస్తకం చూడు" అని ఒక పుస్తకం రాజు కందించాడు.

రాజు దాని పేజీలు త్రిప్పి చూడసాగాడు, "ఇది మోల్డింగ్ ఎట్లా చేయాలో, లోహాన్ని కరగించి ఎట్లా అచ్చులలో పోయాలో వ్రాసి ఉంది. మధ్యమధ్యలో కొన్ని రకాల బొమ్మలుకూడ ఉన్నాయి.

"అంటే ఈ పుస్తకాన్ని ఆధారంగా చేసుకొని నువు టోకెన్లు తయారుచేస్తావన్నమాట" అన్నాడు రాజు.

"హమ్మయ్య ఇప్పటికయినా అర్థమయినందుకు సంతోషం" అన్నాడు డేవిడ్ హుషారుగా.

"అయితే ఎప్పటికి తయారు చేయగలవు వీటిని?" ప్రశ్నించాడు రాజు.

"ఇవాళనుంచే పని మొదలుపెడతాను. ముందు మనకు కొంత సామాను కావాలి. ఇది తయారుచేయటానికి సాయంత్రం పోయి మనకు కావల్సినవి కొందాము," అని చెప్పి నిద్రకు ఉపక్రమించాడు డేవిడ్.

5

ఇంకో వారంరోజులు గడచిపోయాయి.

డేవిడ్, రాజు ఇద్దరూ రూములో కూర్చుని చర్చించు కొంటున్నారు.

"అయితే, నాకు ఒక అనుమానం" అన్నాడు రాజు, డేవిడ్ తయారుచేసిన టోకెన్లవంక చూస్తూ.

"ఏమిటి?"

"బ్యాంకిలో వున్నవి స్టీల్ టోకెన్లుగదా! మరి ఇవి ఇత్తడివిగదా!" తన అనుమానాన్ని వెల్లడించాడు రాజు.

"అప్పుడే టోకెన్లు తయారయినట్లుకాదు. వీటి మీద క్రోమియం ప్లేటింగ్ చేయాలి" అన్నాడు డేవిడ్ ఏదో ఆలోచిస్తూ.

"అది ఎట్లా చేయగలవు?" అడిగాడు రాజు.

"అదే ఆలోచిస్తున్నాను. టి. బి. రోడ్డులో క్రోమియం ప్లేటింగ్ నికెల్ కోటింగ్ చేసే షాపు ఒకటి ఉన్నది. మధ్యాహ్నం 12 గం॥ దాటితే దాని ప్రొప్రయిటర్ భోజ నానికి వెళతాడు, ఆ సమయంలో అక్కడ వర్కరు మాత్రమే ఉంటాడు. అతనికి ఇవి ఇచ్చి వీటి మీద కోటింగ్ చేయించాలి."

"ఏం, ఆ ప్రొప్రయిటర్ వున్నప్పుడు అయితే టోకెన్ల సంగతి తెలిసిపోతుందనా?" అడిగాడు రాజు.

అవునని తల వూపాడు డేవిడ్. "ఆ వర్కర్‌కి పని తెల్సుగాని, చదువు రాదు. మామూలు రేటుకంటే ఒక

పది రూపాయలు ఎక్కువిస్తే మన పని శుభ్రంగా చేసి పెడతాడు" అన్నాడు డేవిడ్ టోకెన్లని గిరగిరా త్రిప్పుతూ.

టైము చూసాడు రాజు. గం॥ 11-45 అయినది.

"ఇంకో పావు గంటలో ఆ ప్రొప్రయిటర్ భోజనానికి వెళ్తాడన్న మాట" రాజు సాలోచనగా అన్నాడు.

"అవును" అని లేచి బట్టలు వేసుకొన్నాడు డేవిడ్.

"నువ్వు రూములోనే ఉండు. ఎక్కడికీ వెళ్ళక" అని చెప్పి, టోకెన్లు తీసుకొని జేబులో వేసుకొని, బయలుదేరాడు డేవిడ్.

రాజు డేవిడ్ వెళ్ళిన వైపే చూస్తూ ఏదో ఆలోచిస్తూ ఉండిపోయాడు.

6

ఉదయం గం॥ 11-30 అయినది.

టౌన్ బ్యాంకి వచ్చేపోయేవారితో సందడిగా వున్నది. ఒకళ్ళని ఒకళ్ళు పట్టించుకోనంత హడావిడిగా వున్నది.

రాజు ఎంట్రన్సు ప్రక్కన ఉన్న సోఫాలో కూర్చొన్నాడు. డేవిడ్ సేవింగ్సు ఎక్కౌంటు కౌంటరు ముందు నుంచొని, కౌంటర్లో ఉన్నతనితో ఏదో మాట్లాడుతున్నాడు. అప్పుడప్పుడు ప్రక్కన వున్న కౌంటర్ల వేపు చూస్తున్నాడు.

ఇంతలో లావుగా వున్న ఒక వ్యక్తి, చేతిలో లెదర్ బ్యాగ్ పట్టుకొని, హుందాగా నడుస్తూ వచ్చి కరెంటు ఎక్కౌంటు కౌంటరు ముందు ఆగాడు. అతను, తెల్లటి గ్లాస్కో చొక్కా వేసుకొని, తెల్లటి పంచె కట్టుకొన్నాడు. మీసాలు బాగా వత్తుగా పెంచాడు. అతను నవ్వినప్పుడు ఆ మీసాలు గూడ కదలసాగాయి.

ఆయన అటు ఇటూ చూసి, జేబులోంచి చెక్ తీసి కౌంటరులో ఉన్నతనికి ఇచ్చాడు. కౌంటరులో ఉన్నతను

చెక్‌ను వెనక్కి త్రిప్పిచూసి, మళ్ళీ ఆ లావుపాటి వ్యక్తి కిచ్చాడు.

"చెక్ వెనకాల సంతకం చేసి ఇవ్వండి," అన్నాడు కరెంటు ఎకౌంటు అతను.

అతను పెన్ను తీసుకొని సంతకంచేసి ఇచ్చాడు.

"మీ గుమస్తాలు ఎవరూ లేరా సార్? మీరు వచ్చారు" అడిగాడు కౌంటర్లో అతను.

"మా కొట్లో నమ్మకమయినవాడు, సుబ్బారావు ఒక్కడే గదా! వాడు బయటకి వెళ్ళాడు పనిమీద. అందుకని నేనే రావాల్సి వచ్చింది" అన్నాడు ఆ లావుపాటి వ్యక్తి.

లెడ్జర్లో బాలన్సు చూసి, లెడ్జర్లో యేదో వ్రాసి, టోకెన్ అందించాడు కౌంటర్లో అతను, లావుపాటి వ్యక్తికి.

టోకెన్‌మీద నంబరు చూసుకొన్నాడు. "తొమ్మిదవ నెంబరు" అని స్వగతంగా అనుకొన్నాడు ఆ లావుపాటి వ్యక్తి.

డేవిడ్ ప్రక్కనే గోడకు ఉన్న కాలండర్‌లో 9 అంకె చుట్టూ పెన్నుగీసి, ప్రక్కన 50 అని అంకెవేసి కామా పెట్టాడు. అక్కడనుంచి కదలి ఆ లావుపాటి వ్యక్తివైపు వెళ్ళాడు.

"సార్!" పిల్చాడు డేవిడ్.

వెనక్కితిరిగి చూసాడు లావుపాటి వ్యక్తి "నన్నేనా" అన్నట్లు.

తలవూపాడు డేవిడ్. "మీతో కొద్దిగ మాట్లాడాలి. ఒక్కసారి అలా వరండాలోకి వస్తారా?" అడిగాడు డేవిడ్ వినయంగా.

ఆ వ్యక్తి డేవిడ్‌వంకా, డేవిడ్ వేసుకొన్న టెర్లిన్ డ్రస్‌వంకా ఒకసారి చూసి, తల పంకించి, డేవిడ్‌తో కలిసి

వరండాలోకి వచ్చాడు.

"చెప్పండి" అన్నాడా వ్యక్తి.

"ఇప్పుడు మీరు చెప్పారే. మీ గుమస్తా సుబ్బారావ్ గురించి, నమ్మకమయిన వాడని, అతను నాకేమౌతాడో తెలుసా?" అడిగాడు డేవిడ్.

"మీరు చెప్పేదేదో సరిగా చెప్పండి. సుబ్బారావు మీకు ఏమవుతాడో నాకేం తెలుసు?"

"సుబ్బారావుకి నేను బాబాయ్‌ని అవుతాను. నా ఆస్థికి వారసుడు సుబ్బారావే. నాకు పిల్లలు పుట్టే యోగంలేదు" అన్నాడు విచారంగా.

"ఏం, ఎందుకని?" అడిగాడు అతను.

"నా కసలు పిల్లల్ని పుట్టించుకోడానికి శక్తి లేదు. అందు కని ఒక నిశ్చయానికి వచ్చాను, ఆ ఆస్థినంతా సుబ్బారావుకి వ్రాసేద్దామని, దత్తు చేసుకొందామని, ఇవాళ ఉదయమే ఇక్కడకు వచ్చాను. కాని ప్రొద్దున సుబ్బారావు నాకు కలవ లేదు. ఇంటిదగ్గర మీ అడ్రసు తీసుకొని కొట్టుదగ్గరకు వచ్చాను.కాని కొట్టుదగ్గర కూడ కలవలేదు. మీరు బ్యాంకికి వచ్చారని తెలిసి, మీతో మాట్లాడుదామని సరాసరి ఇక్కడకు వచ్చేశాను" ఇంకా ఏదో చెపుతున్నాడు డేవిడ్ ఆ లావు పాటి వ్యక్తితో.

7

డేవిడ్, లావుపాటి వ్యక్తి వెళ్ళగానే, రాజు లేచి క్యాలండర్ వైపు కదిలాడు. ఒక్క క్షణం క్యాలంర్‌లో డేవిడ్ వ్రాసిన అంకెలను మనసులో చదువుకొని, జేబులో చెయ్యిపెట్టి ఒక టోకెన్ బయటకు తీసాడు, అది నాల్గవ నంబరు, దానిని మళ్ళీ జేబులో వేసుకొని చేతి చూపుడు వేలితో జేబులో ఉన్న అంకెలను తడిమి చూసి, ఒక

టోకెన్‌ని బయటకు తీసాడు. అది తొమ్మిదో నంబరు.

మళ్ళీ ఒకసారి దానివంక పరీక్షగా చూసాడు. సందేహం లేదు. తొమ్మిదవ నంబరే. డేవిడ్ తయారు చేసిన టోకెన్ అవి. బ్యాంకి టోకెన్లకి వీటికి ఏమాత్రం తేడా లేకుండా చేసాడు. కాకపోతే ఇవి ఇత్తడిమీద స్టీల్ కోటింగ్ చేసినవి. ఎక్కువగా తడిసి దేనికైనా రాచుకొంటే అంతవరకు కొద్ది కోటింగ్ చెదరి ఇత్తడి బయటకు కనిపిస్తుంది.

ఆ మాట జ్ఞాపకమొచ్చి టోకెన్‌ని వెనక, ముందూ చూసాడు. ఎక్కడా కోటింగ్ చెదరలేదు.

"టోకెన్ నంబర్ ఎయిట్" పలికింది క్యాషియర్ కంఠం. వెంటనే అటెన్షన్‌లోకి వచ్చాడు రాజు.

చేతిలో బ్యాగ్ సరిచేసుకొని క్యాషియర్ వైపు నడవ సాగాడు. టోకెన్‌ని చేతిలో పట్టుకొన్నాడు. అరచేతిలో చెమట పడుతున్నది.

ఎనిమిదవ నంబరు టోకెన్ అతను డబ్బు లెక్కపెట్టు కొంటూ అక్కడ నుంచి కదిలాడు.

"టోకెన్ నంబర్ నైన్" విన్పించింది క్యాషియర్ కంఠం. ఎంట్రన్సువేపు ఒకసారి చూసి గుండె చిక్కపట్టుకొని కౌంటరు ముందు నిలచి, టోకెన్‌ని కౌంటరుకు ఉన్న చెక్క మీద పెట్టాడు.

క్యాషియర్ టోకెన్‌ని తీసుకొని, వెనక, ముందు చూసి ప్రక్కన పడేసి, "వందలు కావాలా? పదులు కావాలా?" మర్యాదగా అడిగాడు.

"ఏవైనా పర్వాలేదు" అన్నాడు రాజు. అతని గుండె నిమిషానికి 144 సార్లు కొట్టుకొంటున్నది.

"ఒక్క నిమిషం వెయిట్ చేయండి క్యాష్ తెప్పిస్తాను" అని చెప్పి లోపలకు నడిచాడు.

"నమస్తే, సార్" అన్నాడు క్యాషియర్, మేనేజర్ గదిలోకి అడుగుపెడుతూ.

ప్రతి నమస్కారంచేసి "ఏమి"టని అడిగాడు మేనేజరు.

"మనకు కావాల్సిన టోకెన్, మనిషి వచ్చారు" చెప్పాడు.

"వ్వాట్! నిజంగా" అన్నాడు మేనేజర్ కుర్చీలో సర్దుకొని కూర్చొంటూ "ఏంచేసావ్ అతన్ని?"

"క్యాష్ తీసుకొస్తానుండమని చెప్పి, అక్కడే నుంచోబెట్టి వచ్చాను." మళ్ళీ చెప్పసాగాడు క్యాషియర్. "అతను తొమ్మిదో నంబరు టోకెన్ తీసుకువచ్చాడు. అది అచ్చం మన బ్యాంకి టోకెన్లలాగున్నాయి. కాకపోతే ఒకటి తేడా! మనవి స్టీల్ టోకెన్‌లు, వాళ్ళవి ఇత్తడిమీద స్టీల్ పెయింట్ చేసినవి" చెప్పాడు.

"నీ కెట్లా తెలుసు, అవి ఇత్తడివని?"

"అతను టోకెన్ కౌంటరు చెక్కమీద పెట్టాడు. ఆ చెక్కకు కొట్టిన మేకుల్లో ఒకటి కొద్దిగా బయటకు వచ్చింది. నేను టోకెన్ తీసుకొంటూ ఉండగా, అది మేకుకి గీచుకొని పెయింట్ కొద్దిగా చెదరింది" చెప్పాడు క్యాషియర్.

ఆలోచనల్లో పడ్డాడు మేనేజర్.

వారం క్రితం తమ పాత క్యాషియర్ రిపోర్ట్ చేశాడు. 'టోకెన్‌లమీద అక్కడక్కడా రబ్బరు స్టాంపు పాడు ఇంకు లాటిది ఉందని. అట్లాగ పది టోకెన్లకి అక్కడక్కడా ఇంక్ కన్పించిందని.'

ఆ రోజునే ఆ టోకెన్‌లు ఎవరెవరికి ఇచ్చారో వాళ్ళిచ్చిన చెక్‌లను తనిఖీ చేసినతరువాత తేలింది. దానిలో అయిదు టోకెన్‌లు, బ్లాక్ మేకర్ దేవిడ్‌కి ఇచ్చినట్లు. ఆ

రోజునుంచి తమ టోకెన్‌లు అన్నింటికి సీక్రెట్ సింబల్ ఒకటి పెట్టుకొన్నారు. ఆ సింబల్ లేనిది దొంగ టోకెన్.

ఆ దొంగ టోకెన్ ఇవాళ బ్యాంకిలోకి వచ్చింది.

"ఇంతకీ అసలైన 9 నంబర్ ఎవరికిచ్చారు?"

"సురేష్ అండ్ కంపెనీవారికి" సమాధానమిచ్చాడు క్యాషియర్.

"అంటే, పరమేశ్వరంగారికే గదా!" అని కిటికీ లోంచి బయటకు చూశాడు. అక్కడ పరమేశ్వరంగారు ఎవరితోనో మాట్లాడుతున్నారు.

ఒక్క క్షణం ఆలోచించాడు మేనేజరు. "మీరెళ్ళి టోకెన్ ఇచ్చినతన్ని పిలుచుకురండి" అన్నాడు.

క్యాషియర్ రెండు నిముషాల్లో రాజుతో సహా వచ్చాడు మేనేజర్ గదిలోకి.

"కూర్చోండి, మీరు సురేష్ అండ్ కంపెనీ తాలూకానా?" అడిగాడు మానేజర్.

మానేజర్ ఆ ప్రశ్న వేసేటప్పటికి రాజు గుండెలో రైళ్ళు పరుగెత్త నారంభించాయి.

"అవును" సమాధాన మిచ్చాడు రాజు ధైర్యం తెచ్చుకొంటూ.

"వీరు మా క్యాషియర్. కొత్తగా వచ్చారు. పరిచయం చేద్దామని పిలిపించాను. ఇతని పేరు రామారావు."

రాజు "నమస్తే" అన్నాడు క్యాషియర్‌ని చూసి.

క్యాషియర్ కూడ ప్రతి నమస్కారం చేసాడు.

"నాకు అవతల చాలా పనులున్నాయి త్వరగా క్యాష్ ఇప్పిస్తే వెళతాను" అన్నాడు రాజు. అతనికి ప్రాణసంకటముగా ఉన్నది.

"కాఫీ వస్తుంది. త్రాగి వెళ్ళుదురుగాని" అన్నాడు మేనేజర్.

అంతలో ఒకవ్యక్తి స్ప్రింగు డోర్సు తెరుచుకొని లోపలికి వచ్చాడు. అతను దృఢంగా, ఎత్తుగా ఉన్నాడు. మానేజర్ని చూసి విష్‌చేసి "ఏమిటి సంగతి. అర్జంటుగా రమ్మన్నారు" అన్నాడు అతను.

మానేజర్ చెప్పసాగాడు:

"అప్పుడప్పుడు బ్యాంకులలో దొంగతనాలు జరుగుతున్నాయి. మీలాంటి సమర్థవంతులైన ఇన్‌స్పెక్టర్లు, పోలీసులు వార్ని పట్టుకొంటున్నారు. ఒక్కొక్క విధంగా ఒక్కొక్క దొంగతనం జరుగుతున్నది. రోజులు మారుతున్న కొద్ది, దొంగతనాలలో కూడా మార్పురాసాగింది. దొంగలు తెలివిమీరిపోతున్నారు. కాని ఒక్కోచోట తప్పు చేసి చిక్కిపోతున్నారు.

కొంతకాలం క్రితం, దొంగ డ్రాఫ్టులను బ్యాంకిలో మార్చాలని చూసి ఇద్దరు ముగ్గురు పట్టుబడ్డారు. కాని ఈ రోజున వాటికి మించిన వింత దొంగతనం. కాదు ఘరాన దొంగతనం ఇది. బ్యాంకి టోకెన్లకి నకిలీ తయారుచేసారు. మేము ముందుగానే జాగ్రత్తపడ్డాం కాబట్టి సరిపోయింది. లేకపోతే ఈపాటికి, ఈ రోజున యాభై వేలు గల్లంతు అయిపోయేవి.

"కాని మేము తీసుకొన్న జాగ్రత్తవల్ల దొంగను పట్టు కొన్నాము," మేనేజర్ చెవుతూవున్నాడు.

ఈలోపల రాజుకి సంగతంతా అర్థమయింది. ఆ వచ్చినది మఫ్టీపోలీస్ ఇన్‌స్పెక్టర్ అనీ, తమ దొంగతనం బయట పడిందనీ, ఒక్కసారిపై ప్రాణాలు పైనేపోయాయి.

మెల్లిగా కుర్చీలోంచి లేచాడు.

అది గమనించాడు మానేజర్.

"ఇన్‌స్పెక్టర్! కాచ్ హిమ్" అరిచాడు మానేజర్.

కుర్చీలోంచి ఒక్కసారి లేచి తన బలమైన హస్తాలతో బంధించాడు ఇన్‌స్పెక్టర్ చలపతి. ప్రక్కనే మఫ్టీలో ఉన్న ఇద్దరు పోలీసులు జేబులో ఉన్న బేడీలుతీసి రాజు చేతికి తగిలించారు.

మానేజర్ అన్నాడు: "ఇన్‌స్పెక్టర్! వీడొక్కడే కాదు. బయట ఇంకొకడు నుంచున్నా"డని చెప్పి బయట నుంచున్న డేవిడ్‌ని చూపించాడు మానేజర్.

వెంటనే డేవిడ్‌ని కూడ అరెస్టుచేసి తీసుకు వచ్చారు. ఈ తతంగం చూసి పరమేశంగారు ఒక్కసారి నోరు తెరిచారు.

ఈ లోపల సైరన్ వూదుకుంటూ పోలీస్ వాన్ వచ్చి ఆగింది.

మానేజర్ వద్ద సెలవు తీసుకొని, డేవిడ్‌ని, రాజుని తోసుకొంటూ బయటకు నడిచాడు ఇన్‌స్పెక్టర్ చలపతి ★

పెండ్లి చూపులకొచ్చిన పెండ్లి కొడుకు, పెండ్లికుమార్తెను పాటపాడమన్నాడు.

ఆమె యిలా పాడింది:

నీవుండేదా కుర్చీలో, నేనుండేదీ నేలపై, ఎలాగున నీ దరి చేరెదనో నాస్వామి...

—కుమారి కె. ప్రసన్న, బొంబాయి-17.



మీ ప్రశ్నలకు, ప్రముఖ న్యాయవాది శ్రీ పోతుకూచి సాంబశివరావుగారి జవాబులు

జి. ప్రభాకర్, భీవండీ.

ప్ర: పోలీసు డిపార్టుమెంటువారు డ్యూటీలో వుండగా నేరము చేసినచో వారికి శిక్ష మనకంటే ఎక్కువా? తక్కువా?

జ: డ్యూటీలో వుండగా పోలీసు ఎటువంటి నేరం చేశాడన్నది పరిశీలించాలి. డ్యూటీ విధులు నిర్వర్తించడంలో ఏదైనా నేరం జరిగితే, ఆ నేరం తప్పనిసరి అయితే, పోలీసుకు దండన వుండదు. కాని చెయ్యకూడని నేరాలు డ్యూటీకి సంబంధం లేకుండా చేస్తే, ఉదాహరణకు లంచం తీసుకోవడం, అనవసరంగా పౌరుణ్ని బాధించడం మున్నగునవి ప్రభుత్వ విచారణకి గురి అవుతాయి. ఆ నేరం స్థాయిననుసరించి శిక్షలు విధించబడతాయి.

శివజిరావు, డిచిపల్లి.

ప్ర: కోర్టుమార్షల్ అంటే ఏమిటి!

జ: సైనికుల నేరాలు విచారించి శిక్షించుటకు ఏర్పడిన కోర్టును అలా పిలుస్తారు. సైనిక నియమాలు ఉల్లంఘించిన పౌరులను కూడా ఒక్కొక్కసారి కోర్టుమార్షల్ న్యాయశాస్త్రం ద్వారా శిక్షించడం కద్దు. ముఖ్యంగా యుద్ధం, అత్యవసర పరిస్థితుల్లో.

ప్ర: మన దేశంలో దొంగతనం రూపుమాపాలంటే ఏం చేయాలి? అది ఎలా సాధ్యమవుతుంది?

జ: దొంగతనం రూపు మాపడం ఏ దేశంలోనూ సాధ్యం కాదు నేడు. నాగరికత పెరిగిన అన్నిదేశాలలో ఏదో రూపంలో యీ దొంగతనం వుండనే వుంది. అది రూపు మాపాలంటే పౌరులలో నీతి, నిజాయితీ, క్రమ శిక్షణ సంపూర్ణంగా వుండాలి.

శ్రీ రోజాచలం, బెల్లంపల్లి.

ప్ర: ప్రేమలేఖ వ్రాయడం తప్పుకాదని మీరు వ్రాశారు. కాని అంతా యెదురుతిరిగింది - వాళ్ళన్నయ్య నన్ను చితక గొట్టాడు. అందుకని నేను కోర్టులో కేసుపెట్టదల్చుకున్నాను. కేసు గెలుస్తుందా?

జ: ప్రేమించిన అమ్మాయికి ప్రేమలేఖ వ్రాస్తే అది కవిత్వం, లేక సాహిత్యంగా రాణిస్తుంది. ప్రేమించని అమ్మాయికి ప్రేమలేఖ వ్రాస్తే ఇటువంటి బహుమతులు లభిస్తాయి నిజమే. ఆ అమ్మాయి మిమ్మల్ని ప్రేమించినట్లు కోర్టులో చెబితే మీ దెబ్బలకు నష్టపరిహారం పొంది, క్రిమినల్ చర్య అన్నగారిమీద తీసుకోవచ్చు. ఆ పిల్ల మైనరయి, అన్నయ్య అండలో వుంటే, మీకు లాభంలేదు. ఆ అమ్మాయి ప్రేమించకుండా వున్నపుడు, మీరు యిలా ప్రేమలేఖలు వ్రాస్తే, అది క్రిమినల్ చర్యగా బాధించవచ్చు. ఏమైనా కొట్టే హక్కు అన్నయ్యకు లేదు.

కాళంగి మురళి, గుంటూరు.

ప్ర: హత్య చేసినవాడికి ఎక్కువ శిక్ష వుంటుందా? చేయించిన వాడికి ఎక్కువ శిక్ష వుంటుందా?

జ: చేసినవాడికి ఎక్కువ శిక్ష - చేయించినవాడికి పరిస్థితుల బట్టి, శిక్ష స్థాయి మారగలదు. చేయించినవాడు కూడా

చేసినవాడితో సమానమే న్యాయశాస్త్ర దృష్ట్యా.

యన్. సత్యానంద్, బెల్లంపల్లి.

ప్ర: ఖైదీ బాబాయ్ చిత్రంలో డ్రైవరకు వేసిన శిక్ష నిజజీవితంలో జరగవచ్చా?

జ: 'ఖైదీ బాబాయ్' చిత్రం చూడడానికి ఒక కాంప్లిమెంటరీ పాసు పంపించు బ్రదర్ - ఆ తర్వాతనే నీకు జవాబు.

సి. హెచ్. గంగరాజు, బొంబాయి.

ప్ర: ఆకలేస్తుంది కాబట్టి అన్నం తింటాం. దాహమేస్తుంది కాబట్టి నీళ్ళు త్రాగుతాం. మరి డబ్బుకావాలి కాబట్టి దొంగిలిస్తున్నాం. గాన అది నేరమెలా?

జ: తినే అన్నం, త్రాగే నీరు మీరు ఎలా సంపాదిస్తున్నారు? ధనం ద్వారా! ధనం సంపాదించడానికి శ్రమ మార్గాలున్నాయి. న్యాయశాస్త్రం ఒప్పుకొన్న రీతిలో దొంగతనం శ్రమ మార్గంకాదు- సమాజ శ్రేయస్సుకు వ్యతిరేకంగా, విచ్ఛిన్నకరంగా ఎంచబడిన న్యాయశాస్త్రం ఒప్పుకోని మనిషి లక్షణం- దొంగతనం అందువల్ల డబ్బు దొంగతనం శిక్షించబడుతుంది, శిక్షలేని దొంగతనం ఒకటి వుంది. అది హృదయం దొంగిలించడం. ఆ హృదయం కలవారికి తెలియకుండా కూడా దొంగిలించవచ్చు—

వి. భూమేశ్వర్రావు, ఖుదావంద్పూర్.

ప్ర: పురాణకాలంలో బందిపోటు దొంగలకు- హంతకులకు ఉరిశిక్ష విధించేవారు— మరి యిప్పుడు?

జ: పూర్వం న్యాయశాస్త్రం ఆ నేరాలు నిశితంగా పరిశీలించేది- అటువంటిది చాలా తక్కువ కనుక - కాని నేడు పెరిగిన జనాభా, నాగరికత దృష్ట్యా ఆ నేరాలు చాలా

వున్నాయి. అయినా ఉరిశిక్ష ఎప్పుడో కాని జరగదు. వీలైనంతవరకు యావజ్జీవ కారాగార శిక్ష. నేరస్థులనుంచి పరివర్తన తెప్పించాలన్నది శ్రేయోరాజ్యం లక్ష్యం నేడు.

జె. కృష్ణారావు, గుంటూరు.

ప్ర: ఒక ప్రదేశంలో ఓ విలువైన వస్తువుకు వేలంపాట జరుగుతోంది. హెచ్చుపాట పాడిన ఆమెకు ఆ వస్తువును స్వాధీనపర్చటం జరిగింది. ఓ దొంగ నైపుణ్యంతో అందరి సమక్షంలోనే ఆ వస్తువు దొంగలించాడు. వస్తువు విలువ ఇంకా చెల్లించలేదు. పోలీసుల అసమర్థతవలన తగిన కట్టుదిట్టాలు, వేలంవారు చేయనందున ఆ దొంగ తప్పించుకున్నాడు. అటువంటప్పుడు ఆమె వస్తువు ధర చెల్లించాలా? అవసరం లేదో?

జ: ఇది ఒక సినీమా కథలా వుంది. అందరి సమక్షంలో దొంగతనం జరిగినపుడు అందరూ పూరుకుంటారా? అందులో ఒక ఆడదాన్నుంచి దొంగిలిస్తూంటే పురుష పుంగవులు పూరుకోరుకదా! పోలీసులు అక్కడ వుంటే అంత అసమర్థతగా ఎలా ఉంటారు? అయినా అడిగారు కనుక చెప్పాలి. వేలంవారు వేలం వేసిన వానికి పూర్తి సొమ్ము చెల్లిస్తేకాని వస్తువు స్వాధీనం చెయ్యరు! న్యాయ శాస్త్రం ప్రకారం స్వాధీనపర్చడమైనాక, వస్తువు ఆమె దగ్గరినుంచి పోయినందుకు, ఆమే బాధ్యురాలు కాని వేలం వారు కాదు-అందువల్ల డబ్బు చెల్లించాలి. అయితే ఆ సొమ్ము వేలం వేసిన వారి స్థలంలోనే పోతే కొంత బాధ్యత వేలంవారి మీద కూడా వుంటుంది. అందువల్ల ఫలితం ఇద్దరూ పంచుకోవలసి వుంటుంది.

జె. రామారావు, బరంపురం.

ప్ర: వీలునామా రిజిష్టరు కాకపోతే, సక్సెషన్ సర్టి

ఫికేటు దొరకదా? వీలునామా ఎట్లా రిజిష్టరు చేయించుకోవాలి?

జ: వీలునామా లేనప్పుడే, సక్సెషన్ సర్టిఫికేటు కోసం దరఖాస్తు పెట్టుకొని వారసులు ఆస్తి పొందుతారు. వీలునామా రిజిష్టరు చేసుకోవచ్చు స్థానిక రిజిష్ట్రారు ఆఫీసులో.

మిస్. ప్రేమ్‌వీణా వినయకుమారి, రుద్రంపూర్.

ప్ర: ఒక వ్యక్తి మరొక వ్యక్తి మీద పరువునష్టం దావా వేశాడనుకోండి! ఏ బేసిస్‌మీద అతని పరువు నిర్ణయిస్తారు?

జ: పరువునష్టం ఏ పరిస్థితుల్లో వేసినదీ పరిశీలించాలి. ఆ పరువు పోవడంవల్ల ఆ వ్యక్తికి ఆర్థికంగా ఎంత నష్టం వచ్చిందో పరిశీలించాలి. నిజంగా పరువు పోయిందా, అన్నది కూడా ముఖ్య ప్రశ్న. ఈ దృష్ట్యా పరువు పోయినవాడు కోరుకొన్న నష్టపరిహారం దృష్టిలో పెట్టుకొని కోర్టువారు సముచిత నిర్ణయం చేస్తారు.

ప్ర: ఒక వ్యక్తిని రేపింగ్ కేసులో సాక్ష్యాధారాలు లేకుండా అరెస్టుచేసి, జైల్లో విపరీతంగా కొట్టారు. చివరకు అతను నిర్దోషి అని రుజువైతే?

జ: నేరస్థుడని పోలీసులు అనుమానించి కటకటాల్లో పెట్టి దండప్రయోగం చేస్తే, అది వారి విధుల్లోకి వస్తుంది. అయితే కోర్టులో చివరకు అతను నిర్దోషిగా తేలితే అతను రేపింగ్ చేసినట్లు ఎవరు ఫిర్యాదుచేశారో వారిపై పరువు నష్టం దావా వేయవచ్చును. పోలీసులు అన్యాయంగా అసందర్భంగా కొడితే, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకొని, అటువంటి పోలీసులపై విచారణ జరపమని కోరవచ్చు. ★



సీరియల్

(గతసంచిక తరువాయి)

ఈ విచిత్ర పరిణామానికి అంతా ఒక్కసారి విభ్రాంత పోయారు. ఐ జి. ఆశ్చర్యంగా ఫోన్ వదలి దగ్గరకు వచ్చాడు. ధర్మేంద్ర చకచక అతని దగ్గరకు వెళ్ళి పరిశీలించాడు. వెంటనే ధర్మేంద్ర దృష్టి కుడిచేతిమీదకు వెళ్ళింది. బొటనవ్రేలు మధ్యవ్రేలుకున్న ఉంగరముపై గట్టిగా నొక్కుకొని వుంది.

చేతులకు గ్లవ్స్ తొడుక్కొని మెల్లగా మధ్యవ్రేలు నుండి బొటనవ్రేలును వేరుచేశాడు. ఆ ఉంగరంలో రాయి వుండవలసిన స్థానంలో విషపు తిత్తి వుంది. ఆటోమేటిక్ నీడిల్ ఒకటి దానికి అటాచ్ చేయబడి వుంది. బొటన వ్రేలిపై నీడిల్ బెజ్జం పడినచోట మరింత నల్లగా కంది పోయి వికృతంగా కన్పిస్తోంది.

అతని జేబులు పరిశీలించారు. నాలుగు వందరూపాయల నోట్లు, ఒక పదిరూపాయల నోటు, కొంత చిల్లర, ఒక కాయిన్ కనపడినవి. వెండితో తయారుకాబడిన ఆ కాయిన్‌పై 20 అన్న నంబర్ వేసి వుంది.

అంతలో టకటక బూట్లచప్పుడు వినిపించి అంతా వెనక్కు తిరిగి చూశారు.

6

"సార్, మిమ్మల్ని వెంటనే ఇన్‌స్పెక్టర్‌సార్ ఇంటికి రమ్మన్నాడు" సబిన్‌స్పెక్టర్ రాఘవకు శాల్యూట్ కొట్టి చెప్పాడు హెడ్‌కానిస్టేబుల్ సప్తగిరి.

"అలాగా" అంటూ అటునుంచి అటే మోటార్ బైక్‌ను రంజన్ ఇంటివైపు పోనిచ్చాడు రాఘవ.

రంజన్ ఇంటికి తాళంవేసి వుంది. బయట ఒకతను నిలబడి వున్నాడు.

రాఘవను చూడగానే అటెంక్షన్‌లో నిలబడి శాల్యూట్ చేశాడు.

"ఏమన్నావ్? ఇన్‌స్పెక్టర్‌గారు ఎక్కడకు వెళ్ళారు?"

"ఇన్‌స్పెక్టర్‌గారి భార్యకు సీరియస్‌గా వుంటే హాస్పిటల్‌కు తీసుకువెళ్ళారు. మీరొస్తారని, మీకొక కబురు చెప్పమని నన్ను ఇక్కడే వుంచారు" చెప్పాడతను వినయంగా.

"ఏం చెప్పమన్నారు?" ఆదుర్దాగా అడిగాడు రాఘవ.

"మొగల్రాజపురం కొండ గుహలలో దొంగనోట్లు ముద్రించే ముఠా స్థావరం వున్నట్లు విశ్వసనీయసమాచారం అందినదట. తమరిని వెంటనే బలగంతో వెళ్ళి ఆ స్థావరాన్ని ముట్టడించమన్నారు" చెప్పాడు.

"థాంక్స్" చెబుతూ ఒక్క జెర్కుతో ముందుకు మోటార్‌బైక్‌ను పురికించాడు రాఘవ.

మరో అయిదు నిమిషాలలో ఒక కంట్రోల్ కార్, రెండు జీపులు, ఒక పోలీస్ వాన్ మొగల్రాజపురం కొండ గుహలను ముట్టడించాయి.

అడుగు కూడా వదలకుండా గుహలు మొత్తం గాలించాడు రాఘవ తన బృందంతో. ఎక్కడా దొంగనోట్ల ముఠా ఆచూకీ గూడా దొరకలేదు. వెతికి వెతికి విసిగి వేసారిపోయాడు. దాదాపు పది గంటలు మంచినీళ్ళు త్రాగటము కూడా మానేసి అన్వేషించారు.

అన్వేషణ తిరిగి మరుసటి రోజుకు వాయిదా వేసి రంజన్‌ను కలుసుకోవటానికి హాస్పిటల్‌కు బయలుదేరాడు రాఘవ.

హాస్పిటల్ సూపర్నెంట్ చెప్పిన మాటలు వినగానే నిర్ఘాంతపోయాడు సబ్ఇన్‌స్పెక్టర్ రాఘవ.

ఇన్‌స్పెక్టర్ రంజన్ భార్యకు స్పృహ తప్పిందని ఫోన్ రాలేదు. హాస్పిటల్ కారులో హాస్పిటల్ డాక్టర్లెవరూ రంజన్ ఇంటికి వెళ్ళలేదు. రంజన్ తన భార్యను హాస్పిటల్‌లో జాయిన్ చేయలేదు! రంజన్ హాస్పిటల్‌లో లేడు!

రాఘవ బుర్ర రెండు నిమిషాలసేపు పని చేయడం మాని వేసింది- ఆ తరువాత ఆలోచనలో పడ్డాడు.

రంజన్ ఏమయ్యాడు? రంజన్ భార్యకేమైంది? ఇంటికి తాళమేసి ఇద్దరూ చెప్పకుండా ఎక్కడకు వెళతారు? అసలు తనను యిలా ఎందుకు మోసం చేయవలసి వచ్చింది. సప్తగిరి అబద్ధం చెప్పడు. రంజన్ తనను రమ్మన్నమాట నిజమే అయివుంటుంది.

తనను వెంటనే రమ్మన్న వ్యక్తి చెప్పకుండా ఎక్కడకు వెళతాడు? ఆఁ తనను తప్పుదారి పట్టించిన వాడు రంజన్ ఇంటి ముందు వున్నవాడే! ముందు వాడి పని చూడాలి. రాస్కెల్, యింత కుట్ర ఎందుకు చేశాడో తెలుసుకోవాలి.

మరుక్షణం రాఘవ మోటార్‌బైక్ ఇన్‌స్పెక్టర్ రంజన్ ఇంటివైపు పరుగు తీసింది.

మోటార్‌బైక్ ఆగగానే తనకు యింతకు ముందు 'రాంగ్ ఇన్‌ఫర్మేషన్' ఇచ్చిన వ్యక్తి కొరకు చూశాడు. అతనెక్కడా కన్పించలేదు.

అంతలో లోపలనుండి ఏదో మూలుగు వినవచ్చింది, రాఘవ గుండెలు గుబగుబలాడాయి. ఎవరో లోపల మూలుగుతున్నారు. బయట తాళం వేసి వుంది.

ఇక ఆలోచించదలచుకోలేదు. రివాల్వర్ గురిపెట్టి తాళాన్ని ప్రేల్చివేశాడు.

తలుపులు తెరచుకొని లోపలకు ప్రవేశించిన రాఘవ అక్కడి దృశ్యాన్ని చూసి అదిరిపోయాడు.

ఇన్‌స్పెక్టర్ రంజన్, అతని భార్య శాంత నేలమీద పడివున్నారు. కాళ్ళూ, చేతులూ వైర్లతో కట్టివేయబడి వున్నాయి. ఇరువురి నోటికి ప్లాస్టర్లు అంటించబడివున్నాయి.

"సార్!" అటెంక్షన్‌లో నిలబడి సెల్యూట్ చేశాడు రాఘవ.

"వూ....వూ...." అంటూ కోపంగా మూలిగాడు రంజన్.

చాకు తీసుకొని చక చక వైర్లు కోసేశాడు రాఘవ. ఇన్‌స్పెక్టర్ రంజన్ ఒక్క ఉదుటున లేచి నిలబడి ఒళ్ళు దులుపుకున్నాడు. భార్య కట్లు గూడా తీసివేశాడు.

రాఘవ జరిగినదంతా వివరించి చెప్పాడు.

"మిస్టర్ రాఘవ! మన ఇద్దరం గూడా చాలా ఘోరంగా మోసగించబడ్డాం. ఇదంతా శత్రువులు ముందు ప్లాన్ ప్రకారం చేసిన పని. అక్కడెంత ఘోరం జరుగుతోందో?

"ఘోరం ఏమిటి సార్?" ఆదుర్దాగా అడిగాడు.

ఐ. జి. గార్కి ఫోన్ చేసినప్పుడు ఆయన ఓ ముఖ్య విషయం చెప్పారు. ముఖ్యమంత్రి, హోంమంత్రి ఐ. జి. డిటెక్టివ్ ధర్మేంద్రల రహస్య సమావేశం ట్రావెలర్స్ బంగళాలో జరగబోతోంది, దానికి మనల్ని రక్షణ కల్పించ

మన్నారు. అయితే ఆ రక్షణ కల్పించకుండా మనకు దుండగులు అడ్డుపడ్డారు. మనల్ని యింత తేలికగా మోస గించిన దుండగులు శక్తి యుక్తులు కలవారవడంలో సందేహం లేదు. మనరి వెంటనే తగిన బలగంతో టి. బి. కి వెళ్ళాలి" గబగబ చెప్పాడు.

"ఎస్సార్!" అంటూ ముందుకు నడిచాడు సబ్ ఇన్ స్పెక్టర్ రాఘవ, రంజన్‌తో.

7

ఇనస్పెక్టర్ రంజన్ తన బలగంతో హుటాహుటి లోపలకు వచ్చాడు.

ఐ. జి. ని చూడగానే "గుడ్.... గుడ్‌మార్నింగ్ సార్" అంటూ విష్‌చేశాడు.

కిషోర్ తీక్షణంగా రంజన్‌వైపు చూశాడు. "మిష్టర్ రంజన్, నీకు కూడా కళ్ళు నెత్తిమీద కొచ్చాయన్నమాట! నేను ఫోన్‌లో చెప్పినదేమిటి? నువ్వు చేసిన దేమిటి?" గర్జించాడు.

"ఎక్స్‌క్యూజ్‌మి సార్!" అంటూ జరిగినదంతా వివరించి చెప్పాడు.

అంతావిన్న ఐ. జి. నిప్పుమీద ఉప్పులా మండిపడ్డాడు.

"ఛీ ఛీ! నీలాంటి ఇనస్పెక్టర్లు వుండబట్టే దేశంలో అరాచకాలు యీ రకంగా ప్రబలిపోతున్నాయి. డామ్ షేమ్? ఇప్పుడు చూడు, తగిన సెక్యూరిటీ లేకపోతే యిక్కడ ఎంతటి అనర్థం జరిగిందో! దీనికి నీ సంజాయిషీ కావాలి" ఉడుం పట్టుపట్టాడు ఐ. జి.

అక్కడ వారందరి మొఖాల్లో ఆందోళన, నేలమీద శవం, ఐ. జి. అరుపులు వీటిమధ్య పరిస్థితిని అర్థంచేసుకోలేక తల్లాడిపోతున్నాడు ఇనస్పెక్టర్ రంజన్.

ధర్మేంద్ర పరిస్థితిని అర్థంచేసుకొని అట్టు మాడిపోక ముందే తిరగవేయాలనుకున్నాడు.

"మిష్టర్ కిషోర్, ఇప్పటికే మన కార్యక్రమం ఆలశ్య మైంది. ఆల్ రైట్, రంజన్, మీరు యీ శవాన్ని మార్చురీకి తరలించండి. పోస్టుమార్టం రిపోర్ట్ అతిత్వరలో వచ్చేటట్లు చూడండి" చెప్పాడు ధర్మేంద్ర.

'బ్రతుకు జీవుడా' అనుకుంటూ ఐ. జి. పర్మిషన్ తీసుకొని కానిస్టేబుల్స్‌తో శవాన్ని జీప్‌లో వేయించుకొని వెళ్ళిపోయాడు రంజన్.

ముఖ్యమంత్రి, హోంమంత్రి యింకా ఆ షాక్ నుండి తెరుకోలేదు. వారి మనసంతా విచారంతో నిండిపోయింది. ఇంతవరకు కేసు వివరాలు డిటెక్టివ్‌లకు చెప్పనేలేదు. ఇటువంటి వూహించని పరిణామాలు తమ కళ్ళెదుటనే జరిగేసరికి నాయకుల మస్తిష్కాలు వేడెక్కిపోయాయి.

ధర్మేంద్ర గదిలోంచి బయటకు వచ్చి హాలంతా పరిశీలనగా చూడసాగాడు.

అంతలో ముఖ్యమంత్రిగారు "మా శెక్రటరీ ఎక్కడకు వెళ్ళాడు. ఇంత గొడవజరిగినా యిక్కడకు రాలేదు" అంటూ బయటకు వచ్చారు.

"అదే చూస్తున్నానండీ, నాకు ఆశ్చర్యంగానే వుంది" అంటూ మరో అడుగు ముందుకువేశాడు ధర్మేంద్ర.

ఎక్కడనుండో చిన్నగా మూలుకు వినవచ్చింది. ఆ మూలుగు తమ కెదురుగా వున్న గదిలోంచే వస్తున్నదని గ్రహించి అటువైపు నడిచారంతా.

గది తలుపులు తెరచి లోపలకు నడిచాడు ధర్మేంద్ర. ఒక మూలగా శెక్రటరీ పడివున్నాడు. అతని కాళ్ళు, చేతులు